



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 07-10-2025 పేజీలు: 21

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


## 9న మాజీ సీఎం జగన్ నర్సీపట్నం రాక



**- పర్యటనను విజయవంతం చేయండి**

**- పిలుపు నిచ్చిన వైసీపీ జిల్లా అధ్యక్షులు కే కే రాజు**

**విశాఖపట్నం, అక్టోబర్ 6, మేజర్న్యూస్:** విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.కె రాజు అధ్యక్షతన సోమవారం విశాఖలోని పార్టీ జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి వర్యులు గుడివాడ అమర్నాద్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మరి ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి తలమానికం అయినటువంటి

(తరువాయి 2వ పేజీలో)

## స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డును దక్కించుకున్న జివిఎంసి



**విశాఖపట్నం, అక్టోబర్ 6, మేజర్న్యూస్:** 2025 స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డు ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విజయవాడలో అందుకోవడం జరిగిందని సోమవారం పత్రికా ప్రకటన ద్వారా వారు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ నగర మేయర్,

తరువాయి 2లో

## ప్రజల సంపూర్ణ సహకారంతోనే అద్భుత విశాఖ





- స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవంలో స్థానిక ఎంపీ శ్రీభరత్
- ఆపరేషన్ లంగ్స్ సరికొత్త మార్పునకు శ్రీకారమని ఉద్ఘాటన
- స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందుగా స్వచ్ఛాంధ్ర సాధించాలి : జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, అక్టోబర్ 6, మేజర్న్యూస్:** ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో కీర్తిప్రతిష్ఠలు గడించిన విశాఖ మహా నగరాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని విశాఖపట్టణం ఎంపీ ఎం. శ్రీభరత్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విశాఖ నగర అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా బాధ్యత పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. పరిశుభ్రత అనే విషయంలో ప్రజల్లో మార్పు రావాలని, విశాఖ విశిష్ఠతను పెంచేందుకు కొన్ని

తరువాయి 2లో

## కంచరపాలెంలో దొంగల బీభత్సం



3వ పేజీలో

◆ అర్ధరాత్రి ఒక ఇంట్లోకి చొరబాటు ◆ బామ్మ మనవడిని తాళ్లతో కట్టేసిన నిందితులు ◆ 13 తులాల బంగారు నగలు,మూడు లక్షల నగదు దోపిడీ ◆ కేసు నమోదు చేసిన పోలీసులు ◆ నిందితుల కోసం గాలింపు చర్యలు

## విశాఖ పోర్టు లో రూ. 130 కోట్ల విలువైన గ్రీన్ ప్రాజెక్ట్




6వ పేజీలో

➡ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన కేంద్ర పోర్టులు నౌక, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్

## అతిక్రమిస్తే అందండలు తప్పవు..!

◆సీపీ శంఖబ్రత బాగ్చీ

◆దీపావళి మందుగుండు తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు ◆హడలెక్కిస్తున్న టాస్క్ ఫోర్స్




2వ పేజీలో

## కురుపాం బాలికల అశ్వస్థత పై వైద్యులు కమిటీ

- విద్యార్థునులను పరామర్శించిన హెూమ్ మంత్రి
- మెరుగైన సేవలు అందించాలని ఆదేశాలు

**విశాఖ సిటీ, అక్టోబర్ 6, మేజర్న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం ఏకలవ్య బాలికల గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురై కేజీహెచ్లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను (తరువాయి 2వ పేజీలో)



# అతిక్రమిస్తే అరదండలు తప్పవు..!

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ అదేశాలతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దీపావళి మందుగుండు తయారీ కేంద్రాలపై నగర వ్యాప్తంగా ఏకకాలంలో మెరుపు దాడులు సాగించారు. ఎటువంటి అనుమతులు లేకుండా ముడిసరుకు కలిగి ఉన్న వారిని అలాగే మందు తయారు చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మూడు పదార్థాలను, బాణాసంచాను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం నగరవ్యాప్తంగా పలు ప్రాంతాలలో టాస్ఫోర్స్ ఈ దాడులు చేపట్టింది. భీమిలి పోలీసు స్టేషన్ పరిధిలో గల ఎగువపేట గ్రామానికి చెందిన బడిదబోయిన గంగాధర్, ఆనందపురం పోలీసు స్టేషన్ పరిధిలోని బొడ్డపాలెం గ్రామానికి చెందిన లక్ష్మీ, ఆనందపురం పోలీసు స్టేషన్ పరిధిలోని నెల్తేరు గ్రామానికి చెందిన దాసరి దేముడు,పద్మనాభం పోలీసు స్టేషన్ పరిధిలో గల అచ్చుకున్నపాలెం గ్రామానికి చెందిన గేదెల రమణలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీపావళి పండుగ సందర్భముగా బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరిస్తున్నారు. నగరంలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. నగరవాసులు వారివారి పరిసరప్రాంతాలలో అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నారనే అనుమానం ఉంటే నేరుగా డయల్ -100/112 కు గాని, సీపీ ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని అలా సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచి ,అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఈరోజు నిర్వహించిన మెరుపు దాడులలో ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా బాణసంచా నిల్వలు కలిగి ఉన్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోనికి తీసుకొని, వారి వద్ద నుంచి బాణసంచా సామాగ్రి, ముడి సరుకుని స్వాధీనపర్చుకొని, సదరు పోలీస్ స్టేషన్ లకు అప్పగించి, బాణసంచా సామాగ్రి అమ్ముతున్న వ్యక్తులపై ఆయా పోలీసు స్టేషన్ లలో కేసులు నమోదు చేయడమైనదని తెలిపారు.

# కురుపాం బాలికల అశ్వస్థత పై వైద్యులు కమిటీ

హెూంమంత్రి అనిత పరామర్శించారు. బాధితులతో ఆమె మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో హెూం మంత్రి అనిత మాట్లాడారు. బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారని, వైద్య నిపుణులతో ఓ కమిటీ వేశామని తెలిపారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు.పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులు డిప్యూటీ సీఎంలు అయ్యారని, కనీసం ఒక్కసారైనా ఆశ్రమ పాఠశాలలను సందర్శించారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో మంత్రులమంతా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిశీలిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలను తీశారని అన్నారు. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ మోహన్ రెడ్డికి లేదని మంత్రి అనిత ధ్వజమెత్తారు.

# ప్రజల సంపూర్ణ సహకారంతోనే అద్భుత విశాఖ సాధన

(మొదటి పేజీ తరువాయి)

కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ లంగ్స్' ఒక సానుకూల మార్పుకు నాంది అన్నారు. ఈ చర్యపై నిర్వహించిన సర్వేలో 80 శాతం మంది ప్రజలు మంచి నిర్ణయంగా అభిప్రాయపడ్డారని చెప్పారు. ఫుట్‌పాత్‌లు ప్రజలు నడవడానికి మాత్రమేనని, అవి వ్యాపార ఆక్రమణలకు వేదిక కాకూడదని స్పష్టం చేశారు. "ఇలాంటి సమస్య ఒక్క విశాఖలోనే కాదు, ఇతర రాష్ట్రాలు, దేశాల్లో కూడా ఉందని గుర్తు చేశారు. జూ పార్క్, కైలాసగిరి ప్రాంతాల్లో చేపట్టబోయే వినూత్న ప్రాజెక్టులపై అధ్యయనం కోసం సింగపూర్ పర్యటన చేసినట్లు ఎంపీ చెప్పారు. "సింగపూర్‌లోని సెంటోసా పార్కుల్లో పరిస్థితులను పరిశీలించామని, అక్కడ 'గార్డెన్ ఇన్ ది సిటీ' అనే నినాదం ఇప్పుడు 'బయో ఫ్లెక్స్ సిటీ'గా రూపాంతరం చెందిందని వివరించారు. జంతువులతో పాటే మనుషులు జీవన విధానాన్ని ఇది ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. సింగపూర్‌లో మనుషులకే కాదు, జంతువులకూ ప్రత్యేక నడక దారులు, వంతెనలు ఉన్నాయని వివరించారు. పరిశు భ్రత పట్ల అక్కడి ప్రజల్లో ఉన్న బాధ్యత మనకు కూడా అలవాటు కావాల్సి ఉందని అన్నారు. ఏఇటీవలి దుకాణాల తొలగింపు వెనుక మంచి ఉద్దేశం ఉందని, సింగపూర్ మాదిరిగా వెండింగ్ సముదాయాలు ఏర్పాటు చేయాలన్న ప్రణాళిక ఉందని ఎంపీ స్పష్టం చేశారు. వాటిలో ప్రజలు అన్ని రకాల వస్తువులను ఒకేచోట కొనుగోలు చేయగలరని అభిప్రాయప్డారు. "క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణకు నడక, వ్యాయామం అవసరమని పేర్కొన్నారు. నగర డ్రైన్ల నిర్వహణకు వందల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలు తమ ప్రచార కార్యక్రమాల్లో ప్లాస్టిక్ జెండాలు, ఫ్లెక్సీలకు బదులుగా డిజిటల్ బోర్డులను వినియోగించుకోవాలని ఎంపీ భరత్ సూచించారు.

## స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందుగా స్వచ్ఛాంధ్ర సాధించాలి

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందుగా స్వచ్ఛాంధ్ర సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. జిల్లాలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి మూడో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 79 పంచాయతీల్లో మార్పు తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని, అందరి కృషిని గుర్తించి అవార్డులు అందజేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఒక యూనిట్ ఏర్పాటు చేసి విజన్ ప్రణాళికను రూపొందించామని వివరించారు. 15 శాతం వృద్ధి సాధించే దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ద్వారా కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడవచ్చున్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని హితవు పలికారు. టెర్రాస్ గార్డెనింగ్‌ను ఒక ఉద్యమంలా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇంటి వద్దే తడి, పొడి చెత్త వేరు చేయడం ద్వారా మన ప్రవర్తనలో మార్పు రావాలని, స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రజలే ప్రధాన భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. 45 జిల్లా స్థాయి అవార్డులు, 7 రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించి విశాఖపట్నం జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. డ్రైన్స్ ఇంకా సముద్రంలో కలుస్తున్నాయని, ఈ పరిస్థితి మారాలని అభిప్రాయపడ్డారు. 79 పంచాయతీలను మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దుతాం అని కలెక్టర్ పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులకు ధన్యవాదాలు తెలుపుతూ, "స్వచ్ఛ అవార్డుల స్ఫూర్తితో మరింత కష్టపడాలి, జాతీయ స్థాయి అవార్డులు సాధించాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు నాగలక్ష్మి, రాము, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజు మాట్లాడారు. సుందర నగరాన్ని తీర్చిద్దేందుకు అధికారులు, ప్రజలు సమష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అవార్డు గ్రహీతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డును దక్కించుకున్న జివిఎంసి

(మొదటి పేజీ తరువాయి)

జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 2025 స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో భాగంగా స్పెషల్ కేటగిరి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు గా స్వచ్ఛ మున్సిపాలిటీల కేటగిరీలో విశాఖ నగరపాలక సంస్థకు రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డు దక్కిందని విజయవాడ నుండి వారు తెలిపారు. ఈ అవార్డు విశాఖ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో... విశాఖ నగర ప్రజలు , నివాసిత సంక్షేమ సంఘాలు, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికుల అవిశ్రాంత విధుల నిర్వహణ వలనే ఈ రాష్ట్ర స్థాయి అవార్డు జీవీఎంసీకి దక్కిందని, ఈ అవార్డు విశాఖ నగర ప్రజలకు చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధన దిశగా ప్రారంభమైన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రూపకల్పన దిశగా మరింత ముందుకు తీసుకువెళ్లి విశాఖ నగరాన్ని ఉత్తమ పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను రూపొందిస్తామని వారు తెలిపారు.

# ఏసీఏ- వీడీసీఏ చారిత్రాత్మక నిర్ణయం..

## స్టేడియంలోని స్టాండ్ కు, గేట్ కు మహిళా క్రికెటర్ల పేర్లు

## మిథాలీ, కల్పనలకు ఘన సత్కారం

## ఏసీఏ అసోసియేషన్ లో ఊహించని మార్పులు..!

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)







ఏసీఏ- వీడీసీఏ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 12న విశాఖపట్నంలోని వీడీసీఏ స్టేడియంలో జరగబోయే భారత్-ఆస్ట్రేలియా మహిళల ప్రపంచకప్ మ్యాచ్ జరగనుంది. ఈ సందర్భంగా ఏసీఏ-వీడీసీఏ చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టనుంది. ఇండియా-ఆస్ట్రేలియా మ్యాచ్‌లో మహిళా క్రికెటర్లు దిగ్గజాలు మిథాలీ రాజ్, రావి కల్పనలకు అరుదైన గౌరవం లభించనుంది.ఈ సందర్భంగా మహిళా క్రికెట్ దిగ్గజాలు మిథాలీ రాజ్, రావి కల్పన ఘన సత్కారం అందుకోబోతున్నారు. స్టేడియంలోని ఒక స్టాండ్‌కు మిథాలీ రాజ్ పేరు, ఒక గేటుకు రావి కల్పన పేరు ఇవ్వనున్నట్లు ఏసీఏ ప్రకటించింది. మహిళల క్రికెట్ అభివృద్ధికి వారి చేసిన కృషి, సాధించిన విజయాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. మిథాలీ రాజ్ భారత మాజీ కెప్టెన్, మహిళా క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌లలో ఒకరు. ఆమె అద్భుతమైన కెరీర్ తరతరాలకు స్ఫూర్తిగా నిలిచింది. రావి కల్పన ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన వికెట్‌కీపర్-బ్యాటర్. రాష్ట్ర సర్క్యూట్ నుండి భారత జట్టుకు ఎదిగిన ఆమె ప్రయాణం అనేక యువ క్రికెటర్లకు ప్రేరణనిచ్చింది. ఏసీఏ తీసుకున్న ఈ నిర్ణయం, భారత మహిళా క్రికెట్‌కు మిథాలీ రాజ్, రావి కల్పన అందించిన సేవలను మాత్రమే కాకుండా, రాబోయే తరాల యువ క్రీడాకారిణులకు పెద్ద కలలు కనాలని ప్రేరేపించే ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోనుంది. ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ చొరవను అభినందిస్తూ, మహిళా క్రికెటర్లకు లభిస్తున్న ఈ గుర్తింపు రాష్ట్రం క్రీడల్లో సమ్మిళితత్వం, ప్రతిభకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. క్రీడా రంగంలో సదుపాయాలు, శిక్షణ మార్గాలు, గుర్తింపు అవకాశాలను పెంపొందించడంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ కూడా ఈ దిశగా శక్తివంతమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని సంస్థ పేర్కొంది. ఆయన ఆధ్వర్యంలో మహిళా క్రికెట్ మౌలిక సదుపాయాలు, దేశీయ పోటీలు, ప్రతిభ అభివృద్ధి కార్యక్రమాలు మరింత బలోపేతం కావడం విశేషం.

# 9న మాజీ సీఎం జగన్ నర్సీపట్నం రాక

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయడానికి ముందడుగు వేయడంతో పాటు, విద్యా రంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి ఆంధ్ర యూనివర్సిటీలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని ఎన్నో ఏళ్లుగా విశాఖపట్నం మహానగరంలో చిన్న చిన్న షాపులు పెట్టుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి ఎంతోమంది పేదవారి పొట్టను కొట్టి వాళ్ల బ్రతుకు జీవన ఆధారం అయినటువంటి బడ్డీలను ,షాపులను తొలగించి వారికి భవిష్యత్తు లేకుండా చేశారని ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి వైద్యం ,విద్య అందుబాటులో ఉండాలని సంకల్పించి నాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను ఈ రాష్ట్రానికి తీసుకొచ్చి నిర్మాణాలు చేస్తుంటే ఈకూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని పీపీపీ ద్వారా ప్రైవేటుపరం చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఈ నెల 9న ఉదయం 9 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ విమానాశ్రయానికి చేరుకొని అక్కడ నుండి రోడ్డు మార్గం ద్వారా నర్సీపట్నం చేరుకొని అక్కడ మెడికల్ కాలేజీ నిర్మాణాలను పరిశీలించనున్నందున మాజీ సీఎం వై.యస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, సమన్వయకర్తలు మళ్ళ విజయ ప్రసాద్ ,వాసుపల్లి గణేష్ కుమార్,మొల్లి అప్పారావు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్ ,చింతలపూడి వెంకట రామయ్య ,అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు చింతకాయల సన్యసిపాత్రుడు , మాజీ డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, సి.ఇ.సి సభ్యులు కోలా గురువులు, ఎస్. ఇ.సి సభ్యులు ఉరుకుటి అప్పారావు , బాణాల శ్రీనివాస రావు, డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్, పిన్నమరాజు సతీష్ వర్మ,ఐ.హెచ్.ఫరూకి, పోతిన హనుమత రావు, సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు,రాష్ట్, జిల్లా కమిటీ,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంచరపాలెంలో దొంగల బీభత్సం

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)



నేరస్తులు రెచ్చిపోతున్నారు. పోలీసులంటే భయం లేకుండా అరాచకాలకు పాల్పడుతున్నారు. దౌర్జన్యాలకు తెగబడుతున్నారు. వరుస నేరాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసిరుతున్నారు. తాజాగా విశాఖలోని కంచరపాలెం ప్రాంతంలోని ఇందిరా నగర్ లో ముగ్గురు దుండగులు ఒక ఇంటిలోకి చొరబడి దౌర్జన్యం చేశారు. ఆ ఇంటిలో ఉన్న వృద్ధురాలని అలాగే అతను మనబడి కాళ్లు చేతులను కట్టేసి, నోటికి ప్లాస్టర్ అంటించి ఆ ఇంట్లో సుమారు 13 తులాల బంగార ఆభరణాలను అలాగే బీరువాలో వల్ల గల మూడు లక్షల నగదును దూసుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఘటన జరిగిన తీరుని పరిశీలించారు. కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ముఖానికి మాస్కులు, చేతికి సర్జికల్ గ్లవుజులు, బ్యాగ్ లో టూల్ కిట్లతో ముగ్గురు దుండగులు ఆదివారం అర్ధరాత్రి విశాఖలో ని కంచపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గలా ఇందిరా నగర్ 5 లో ఒక ఇంటిలోకి ప్రవేశించారు. ఆ ఇంట్లో దొంగతనానికి వచ్చిన ముగ్గురు దుంగడుగులు భీభత్సం సృష్టించారు.ఇంట్లో ఉన్న 73 ఏళ్ళ ఎల్లయ్యమ్మ అనే వృద్ధురాలితో పాటు ఆమె మనవడు కృష్ణ కాంత్ రెడ్డి నిద్రిస్తుండగా అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఇంటి వెనుక డోర్ నుండి చొరబడ్డ ముగ్గురు దుండగులు సినీ పక్కిలో చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో మెయిన్ హాల్ లో నిద్రిస్తున్న ఎల్లయ్యమ్మ ముఖానికి ప్లాస్టర్ చుట్టి,టవల్ తో మెడను చుట్టేసి,రెండు కాళ్ళు చేతులు వైర్లతో కట్టేసి,ఆమె ఒంటి పై ఉన్న 13 తులాల బంగారు నగలను బలవంతంగా దోచుకున్నారు. మరో గదిలో నిద్రిస్తున్న ఆమె మనవడి కృష్ణ కాంత్ రెడ్డి వాళ్ళ నాన్న కు ఫోన్ చేసి ప్రయత్నం చేస్తుండగా ఆ ఫోన్ లాక్కుని విసిరేసి,అరవకుండా టేపు తో నోరు చుట్టేసి కాళ్లు, చేతులు బంధించి హింసించి దొంగతనానికి తెగబడ్డారు. శనివారం బంధువుల ఫంక్షన్ కి వెళ్లొచ్చిన ఎల్లయ్యమ్మ రెండు చేతులకు 6 తులాల బంగారు గాజులు , మెడలో రెండున్నర తులాల చైను, చెవి కమ్మలు, మనవడి చేతికున్న డైమాండ్ రింగ్ తో పాటు బీరువాలో ఉన్న మూడు లక్షల నగదును కూడా ఎత్తుకెళ్లిపోయారని బాధితులు తెలియజేస్తున్నారు. నగలు, డబ్బు తీసుకుని ఇంట్లో ఉన్న కారు తాళాలు తీసుకుని ముగ్గురు దుండగులు కారు లోనే వెళ్లిపోయారని పోలీస్ లకు ఎల్లయ్యమ్మ చెప్పుకొచ్చింది. అయితే ముసుగులో వచ్చిన వారి ముగ్గురు వయసు సుమారు 25 ఏళ్ళు ఉంటాయని, అందులో ఒక వ్యక్తి పేరు చోటు అని, వాళ్ళు ముగ్గురు హిందీ లోనే మాట్లాడుకుంటూ తనను కూడా హిందీ లోనే బెదిరించారని వివరించింది. కాళ్ళు చేతులు కట్టేసి బంధించడం తో తాము ఏమి చెయ్యలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయామన్నారు.అందులో ఒకడు వెళ్తూ తల నొప్పి పుట్టిందా,సోజో అని నన్ను పడుకోబెట్టి బెడ్ షీట్ కప్పి వెళ్లిపోయాడని చెప్పారు. కిచెన్లోకి పాక్కుంటు వెళ్లిన నా మనవడు చాక్ తేవడంతో తాము కట్లు తెంపుకుని 112 కి కాల్ చేశామని పోలీస్ లకు ఫోన్ చేసిన 15 నిమిషాల్లోనే 18 మంది టీమ్ రావడంతో మాకు ధైర్యం వచ్చిందని వివరించింది. వాళ్ళ అరాచకం చూసి నేను, నా మనవడు ప్రాణాలతో బయట పడతాం అనుకోలేదన్నారు. డబ్బు బంగారం పోయినా నా మనవడు నాకు దక్కాడు అంటూ బోరున విలపించింది ఎల్లయ్యమ్మ. రంగంలోకి దిగిన క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించే పనిలో పడింది. దొంగిలించిన కార్ నెంబర్ ఆధారంగా ఆ ముగ్గురు ముఠా ను పట్టుకునే పనిలో పడ్డారు విశాఖ పోలీసులు.

# జీవీఎంసి పీజీఆర్ఎస్ లో 81 వినతులు

### - జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి



**విశాఖపట్నం, అక్టోబర్ 6, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 81 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన అదనపు కమిషనరు ఎస్.ఎస్.వర్మ తో కలసి జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 81 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 09, 3వ జోన్ కు 14, 4వ జోన్ కు 10, 5వ జోన్ కు 13, 6వ జోనుకు 12, 7వ జోనుకు 01, 8వ జోన్ కు 09, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్.. అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 06, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 46, ఇంజినీరింగు విభాగమునకు 12, మొక్కల విభాగమునకు 02, యుసిడి విభాగమునకు 06 కలిపి మొత్తంగా 81 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను అదనపు కమిషనర్ ఆదేశించారు. ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఎ.ప్రభాకర రావు, డి సి ఆర్ శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.శ్రీనివాసరావు సంపత్ కుమార్ ,గోవిందరావు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, డీసీపీలు-హరిదాసు, కె. వెంకటేశ్వరరావు రామ్మోహన్, మధుసూదనరావు, యుసిడి - పి ఒ పి.ప్రసన్నవాణి,డిపిఓ శాంతి కుమారి, ఏసీపీ లు, ఆర్ ఎఫ్ ఒ సిహెచ్ .కృపానంద్, సివిఒ డా.ఎల్.రవికుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, టి.పి.ఆర్.ఒ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

### ఏయూ సౌత్ ఇండియా యూనివర్సిటి పురుషుల

# కబడ్డీ జట్టు ప్రీ క్వాటర్ ఫైనల్స్ కు చేరిక ఏ యూ కబడ్డీ జట్టు



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 6, మేజర్న్యూస్:** కర్ణాటక,రాణిచిన్నమ్మా యూనివర్శిటిలో పురుషుల కబడ్డీ పోటీలు జరుగుతున్నాయి. ఈపోటీలలో ఆంధ్రవిశ్వవిద్యాలయం సౌత్ ఇండియా యూనివర్శిటీ పోటీల్లో ఏ యూ పురుషుల కబడ్డీ జట్టు పోటీల్లో 4 యూనివర్శి టీలపై విజయం సాదించి ప్రీ క్వాటర్ ఫైనల్స్ ఆంధ్రాయూనివర్శిటి చేరింది. మొదటి మ్యాచ్ కర్ణాటక లా యూని వర్శిటీకి ఆంధ్రాయూనివర్శిటికి జరిగిన మ్యాచ్లో 41 పాయింట్లు తో ఆంధ్రాయూనివర్శిటికి విజయం సాధిచింది. లా య నివర్శిటి కర్ణాటక కు21 పాయింట్లు వచ్చాయి. ఈ మ్యాచ్లో ఏయూ విజయం సాదించింది. మరో మ్యాచ్ ఏయూకి హవేరి యూనివర్శిట్ కి జరిగింది. ఈ మ్యాచ్లో 31 పాయింట్లు ఏ యూ కి వచ్చాయి. హవిరి 21 పాయింట్లువచ్చాయి. ఈ మ్యాచ్ ఏ యూ విజయం సాధించింది మరోమ్యాచ్ తమిళనాడు భారతీయ దాసన్ యూనివర్శిటి కి ఆంధ్రా యూనివర్శిటికి మ్యాచ్ జరిగింది ఈ మ్యాచ్లో ఆంధ్రాయూనివర్శిట్ కి 33 పాయింట్లు. భారతిదాసన్ యూనివర్శిటికి 28 పాయింట్లు వచ్చాయి. ఈ మ్యాచ్లో ఆంధ్రాయూనివర్శిట్ కి విజయం సాదించింది. నాల్గవ మ్యాచ్ బెంగుళూరు యూనివర్శిటికి ఆంధ్రాయూనివర్శిట్ కి జరిగింది. ఈ మ్యాచ్ బెంగుళూరు యూనివర్శిటికి 25 పాయింట్లు ఆంధ్రాయూనివర్శిటికి 40 పాయింట్లు వచ్చాం. ఈ మ్యాచ్ లో ఆంధ్రాయూనివర్శిటీ విజయం సాదించి ప్రీ క్వాటర్ ఫైనల్స్ కు చేరిందని ఏ యూ డైరెక్టర్ ఆఫ్ ఏజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎస్. విజయమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వరస విజయాలతో ఆంధ్రాయూనివర్శిటీ నాల్గు యూనివర్శిల పై పురుషులకబడ్డీ జట్టు విజయం సాదించడం పట్ల వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి కబడ్డీ పురుషుల జట్టు ను అభినందించారు.

# తోపుడుబండ్లకు హామీ ఇచ్చి ఎలా తొలగిస్తారు

### - సిఐటియు డిమాండ్

### - పీజీఆర్ఎస్ లో జోన్ 2 కమీషనర్ కు వినతిపత్రం అందచేసిన సీఐటీయూ నేతలు



**మధురవాడ, అక్టోబర్ 6, మేజర్న్యూస్:** తోపుడు బండ్లు కార్మికులపై మున్సిపల్ కార్పొరేషన్ దాడులు, వేధింపులు ఆపాలని సిఐటియు అనుబంధ తోపుడు బండ్లు చిల్లర వర్తికులు సంఘం కోరింది. సోమవారం మధురవాడ జోనల్ కార్యాలయంలో పీజిఆర్ఎస్ లో జోనల్ కమిషనర్ కె కనకమహాలక్ష్మి కి వినతి పత్రం సిఐటియు నాయకులు సమర్పించారు. ఫుట్ పాత్ ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలో తోపుడు బండ్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్న చిరువర్తకులను జీవీఎంసీ జోన్ టు అధికారులు సచివాలయం కార్యదర్శులు వచ్చి తోపుడు బండ్లు తొలగిస్తామని హెచ్చరించడం అన్యాయమని చిరు వర్తకులకు హాకర్ జోన్లు కేటాయిస్తామన్నారని, ఆజోన్లు కేటాయించే వరకు ప్రస్తుతం చేస్తూన్న విధంగా వర్తకం చేసుకుంటూ ఉపాధి పొందుతారని తెలియ జేశారు. జీవనాధారమైన తోపుడు బండ్లు కు కేటాయిస్తాన్న జోన్లు ఏర్పాటు చేయాలని కోరారు. అంతవరకు ఉపాధి కోల్పోకుండా మున్సిపల్ అధికారులు చూడాలని, వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిఐటియు నాయకులు పి రాజ్ కుమార్, ఎన్ ఆదినారాయణ,పీ వరలక్ష్మి, ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టు ఆఫీసుల్లో ఆధార్ క్యాంపులు

**విశాఖ సిటీ, అక్టోబర్ 6, మేజర్న్యూస్:** అక్టోబర్ 6 నుండి 10వరకు జరిగే జాతీయ తపాలా వారోత్సవాలు 2025లో భాగంగా ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు విశాఖపట్నం డివిజన్ సీనియర్ పోస్ట్ ఆఫీస్ సూపరింటెండెంట్ గజేంద్ర కుమార్ మీనా తెలిపారు. విశాఖపట్నం డివిజన్ తపాలా శాఖ ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ నమోదు మరియు అప్ డేట్ సేవలను అందించడానికి గాను అక్టోబర్ 8 నుండి 14 వరకు డివిజన్ అంతటా ఆధార్ క్యాంపులను నిర్వహించనుందన్నారు. ఈ క్యాంపులను వివిధ తపాలా కార్యాలయాలలో, నిర్దేశించిన పాఠశాలలు, నివాస కాలనీలు గేటెడ్ కమ్యూనిటీలతో సహా ఎంపిక చేసిన ప్రజా ప్రదేశాలలోఏర్పాటు చేస్తారు. దీనివల్ల పౌరులు తమ నివాసాలకు సమీపంలోనే ఆధార్ సేవలను సులభంగా పొందగలుగుతారని మినా ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు డివిజన్ లో వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పౌరులందరికీ ఆధార్ నమోదు, జనాభా సంబంధిత బయోమెట్రిక్ అప్ డేట్ సేవలు అందుబాటులో ఉంటాయి. ఆధార్ నమోదు సేవలు ఉచితంగా అందించబడతాయి. 5 నుండి 7 సంవత్సరాలు,15 నుండి 17 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్ డేట్ లు ఉచితంగా అందిస్తున్నట్లుచెప్పారు. తపాలా శాఖ ఆర్థిక చేరికను ప్రోత్సహించేందుకు పది సంవత్సరాల లోపు ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజనా ఖాతాలు, మగ పిల్లల కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను తెరుచుకొనే వెసులుబాటు కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పోస్ట్ ఆఫీస్ పొదుపు బ్యాంకు ఖాతాలు తెరవాలని కోరారు.

# 29 మందికి కారుణ్య నియామక పత్రాలు

**విశాఖ సిటీ, అక్టోబర్ 6, మేజర్న్యూస్:** వివిధ శాఖల పరిధిలో పని చేసేందుకు 29 మందికి కారుణ్య నియామక పత్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. 16 మందికి జూనియర్ అసిస్టెంట్లు గాను, టైపిస్ట్ లుగా 8 మందికి, 5 మందికి ఆఫీసు సబ్ ఆర్డినేట్లుగా నియమితులైనవారికి కలెక్టర్,జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ ,జిల్లా రెవెన్యూ అధికారి బి హెచ్ భవానీ శంకర్ లు కలిసి సంబంధిత పత్రాలను అభ్యర్థులకు అందజేశారు. బాధ్యతగా వ్యవహరించాలని, క్రమశిక్షణతో ఉండి విధుల పట్ల అంకితభావం ప్రదర్శించాలని కలెక్టర్ వారికి హితబోధ చేశారు.








## ఘనంగా పైడితల్లి అమ్మవారి తొలేళ్లోత్సవం



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 6: మేజర్ న్యూస్ :** విజయనగరం వాసుల కొంగుబంగారం పైడితల్లి అమ్మవారి జాతరలో భాగంగా తొలేళ్లోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. తరతరాలుగా సంప్రదాయంగా వస్తున్న ఆచారం ప్రకారం పూసపాటి రాజవంశీయులు కోట నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మ వారి ఆలయానికి చేరుకుని పట్టు వస్త్రాలను సమర్పించారు. అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# నేడు పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న దేవాదాయ శాఖ మంత్రి



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 6 : మేజర్ న్యూస్ :** విజయనగరం గ్రామదేవత, పూసపాటి రాజవంశీయుల ఆడబిడ్డ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం మంగళవారం జరుగనుంది. ఈమేరకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సిరిమానోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం తరఫున పైడితల్లి అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

## పెరుమాలి ఎస్.సి.హాస్టల్‌కు స్వచ్ఛ పురస్కారం

### జిల్లా ఇంచార్జీ మంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకున్న వార్డెన్ కృష్ణ మూర్తి



**తెర్లాం అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ పురస్కారాలలో భాగంగా జిల్లా లో స్వచ్ఛ పురస్కారం పెరుమాలి ఎస్. సి.హాస్టల్‌కు దక్కింది. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇంచార్జీ మంత్రి వంగలపూడి వనిత చేతుల మీదుగా వార్డెన్ కృష్ణ మూర్తి అందుకున్నారు. జిల్లాలో పెరుమాలి ఎస్‌సి. వసతి గృహానికి స్వచ్ఛ పురస్కారం రావడం పట్ల స్థానికులు స్థానికేతరులు వార్డెన్ కృష్ణ మూర్తి నీ అభినందించి శుభా కాంక్షలు తెలియ జేశారు. అలాగే అతనితో పాటు పనిచేసిన సహోద్యోగులు కూడా అతనిని అభినందించారు.

# పైడిమాంబను దర్శించుకున్న గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 6 : మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గజపతుల ఆడపడుచు శ్రీపైడితల్లి అమ్మవారిని, మాన్సాస్ ఛైర్మన్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు సోమవారం దర్శించుకున్నారు. సంప్రదాయానుసారం అశోక్ గజపతిరాజు కుటుంబ సమేతంగా కోట నుంచి బయలుదేరి, మేళ తాళాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయాన్ని చేరుకొని పట్టు వస్త్రాలను సమర్పించారు. పైడిమాంబకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు అధికార లాంచనాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అశోక్ గజపతిరాజు దంపతులకు ఆలయ పూజారులు ఆశీర్వచనం పలికి, అమ్మవారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో అశోక్ గజపతిరాజు గారి కుమార్తె, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఇతర ప్రముఖులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**ఏడాదిలోగా ఆలయ అభివృద్ధి పనులు :** ఏడాదిలోగా పైడితల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని అశోక్ గజపతిరాజు అన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటికే అభివృద్ధి పనులను మొదలు పెట్టామని, వచ్చే ఏడాది అమ్మవారి పండగ లోపల అవన్నీ పూర్తవుతాయని చెప్పారు. పైడితల్లి అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని ఆయన ఆకాంక్షించారు.

## పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజానీకంపై ఉండాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆకాంక్ష



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర కల్పవల్లి, విజయనగరం పైడితల్లి అమ్మవారిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం దర్శించుకున్నారు. పూర్ణకుంభం, ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం దేవాదాయశాఖ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఈవో శిరీష అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షాంచారు.

# రాష్ట్రంలో యూరియా కొరత లేదు

## – వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు



**రామభద్రపురంలో మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో యూరియా కొరత లేదని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు అన్నారు. రామభద్రపురం ఆయన విల ేకరులతో మాట్లాడారు. వర్షాలకు పాడిన పంటలను పరిశీలించాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో రామభద్రపురం కూరగాయల మార్కెట్ అతి పెద్ద మార్కెట్ అని, దీని అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ ఈశ్వర్ రావు, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ మంతిని కోరారు. మంత్రిని తెదేపా రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి చింతల రామకృష్ణ ప్రధాన కార్యదర్శి చింతల చిన్నమ్మ తల్లి తెదేపా నాయకులు సన్మానించారు బొబ్బిలి వ్యవసాయ శాఖ ఏడి మధుసూదన్ రావు ఏవో అమరా శివ మంతి కలిసి పంటల పరిస్థితులు వివరించారు.

## నగరపంచాయతీ పారిశుధ్య కార్మికునికి స్వచ్ఛ వారియర్స్ అవార్డు




**నెల్లిమర్ల, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులలో భాగంగా స్వచ్ఛ వారియర్స్ విభాగంలో నెల్లిమర్ల నగరపంచాయతీ పారిశుధ్య కార్మికుడు పోతుబారికి పైడిరాజుకి అవార్డు లభించింది. విజయనగరంలో సోమవారం మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఏపీ మార్కెఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగారు రాజు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. చైర్‌పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ జయరాం పాల్గొన్నారు.

### పచ్చదనం పరిశుభ్రత క్రింద

## బొబ్బిలి సబ్ ట్రెజరీ కార్యాలయం ఎంపిక




**బొబ్బిలి, అక్టోబర్ 06: మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా బొబ్బిలి సబ్ ట్రెజరీ కార్యాలయం ఎంపిక అయ్యింది. కార్యాలయం ఆవరణలో పచ్చదనం పరిశుభ్రత క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ కార్యాలయం గా ఎంపిక చేసినట్లు సబ్ ట్రెజరీ అధికారి పద్మనాభం తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ర్రాష్ట మంత్రులు కొండపల్లి శ్రీనివాసరావు, వంగలపూడి అనిత సబ్ ట్రెజరీ అధికారి పద్మనాభం కు ఉత్తమ కార్యాలయం అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రామసుందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కె. గ్రీష్మా తదితరులు పాల్గొన్నారు.


శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం



శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవములలో ముఖ్యమైన తేదిలు

| | |
|---|---|
| తే. 06-10-2025 దీ | తొలేళ్ళ ఉత్సవము |
| తే. 07-10-2025 దీ | సిరిమాను ఉత్సవము |
| తే. 14-10-2025 దీ | తెప్పోత్సవము |
| తే. 21-10-2025 దీ | ఉయ్యాలకంబాల ఉత్సవము |
| తే. 22-10-2025 దీ | చండీహోమం, పూర్ణాహుతి, దీక్ష విరమణ (వనంగుడి వద్ద) |

శ్రీ పైడితల్లి అమ్మవారి నిత్య అన్నదాన పథకం

| | |
|---|---|
| 1. రూ. 5,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 10 మందికి అన్నదానం |
| 2. రూ. 2,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 4 మందికి అన్నదానం |
| 3. రూ. 1,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 2 మందికి అన్నదానం |
| 4. రూ. 200/- లు చెల్లించి వారములో ఒక రోజున | 4 మందికి అన్నదానం |
| 5. రూ. 100/- లు చెల్లించి వారములో ఒక రోజున | 2 మందికి అన్నదానం |

[illegible] 35812200022986, IFSC Code - CNRB 0013581, [illegible]

[illegible] aptemples.ap.gov.in [illegible] HDFC A/c No.50100431529656, IFSC Code: HDFC0000744 [illegible]

[illegible] aptemples.ap.gov.in [illegible] Union Bank A/cNo. 060910100027235 IFSC Code: UBIN 0806099 [illegible]

[illegible] aptemples.ap.gov.in [illegible] HDFC A/c No.50100431529656, IFSC Code: HDFC0000744 [illegible]




## జగన్ పర్యటన విజయవంతం చేయండి

### : ధర్మాన కృష్ణ దాస్



**నరసన్నపేట, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మార్కాపురంలో 9వ తేదీన జరిగే మెడికల్ కళాశాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల ఆవేదన వ్యక్తమవుతుండగా, ప్రజా వైద్య సేవలను కాపాడాలనే నినాదంతో ఈ నెల 9న మార్కాపురం మండలంలోని భీమబోయినపాలెంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సందర్శన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. వైద్య రంగాన్ని ప్రజా సేవా దృక్పథంతో కొనసాగించాలన్న డిమాండ్‌తో జరగబోయే ఈ కార్యక్రమానికి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరుకానుండగా, జిల్లా, నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై పర్యటనను ఘనవిజయం చేయాలని ధర్మాన కోరారు.

## జిల్లా అధికారులకు అభినందన

### : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం,అక్టోబరు,6 మేజర్ న్యూస్ : జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు అధికారులంతా అప్రమత్తంగా ఉండటంతో ఎలాంటి నష్టం జరగలేదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన జిల్లా జాయింట్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని చెబుతూ అధికారులను ఆయన అభినందించారు. ప్లాస్టిక్ సింగిల్ యూజ్ ఫ్రీ అని ప్రకటించారు. అధికారులు అందరూ ఒక స్టీల్ వాటర్ బాటిల్ తీసుకొని రావాలన్నారు. తుఫానుల గూర్చి ముందుగానే సమాచారం ఉంటుందని మూడు రోజులు ముందూగానే సమాచారం తెలియజేస్తే అందరూ జాగ్రత్త పడేందుకు అవకాశం ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారిని ఆదేశించారు.

### సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై

జీఎస్టీ 2.0 పై ఆయన మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న జీఎస్టీ ఎగ్జిబిషన్ లో అధికారులతో పాటు వ్యాపారస్తులు హాజరు కావాలన్నారు. వ్యవసాయ పని ముట్లు, మెడికల్ ఇన్సూరెన్సు, నోట్ బుక్స్, తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఆయా శాఖల అధికారులు షెడ్యూల్ ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ, సచివాలయాల సిబ్బంది ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గింపు పై ప్రజలకు అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. 104 అర్జీలు స్వీకరించగా ఇందులో రెవెన్యూ 28, మున్సిపల్ కార్పొరేషన్ - 16, పంచాయతీ రాజ్ 15, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ-8, ఎపిఈపీడిసియల్-7, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్-4, హౌసింగ్ - 3, వాటర్ రిసోర్సెస్-3, పౌర సరఫరాల శాఖ - 2, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్-2, వ్యవసాయ శాఖ 2, ప్రజా రవాణా శాఖ - 2, విభిన్న ప్రతిభా వంతులు, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు, సాంఘిక సంక్షేమ శాఖ, రూరల్ డెవలప్ మెంట్, నైపుణ్యాభివృద్ధి, ఎస్సీ కార్పొరేషన్, ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పోలీసు, మెడికల్ ఎడ్యుకేషన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, గిరిజన సంక్షేమ శాఖలకు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి ఉన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో 8న జాబ్ మేళా



**శ్రీకాకుళం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లాలో జాబ్ మేళానుజిల్లాలో జాబ్ మేళాను ఈనెల 8వ తేదీన నిర్వహించడం జరుగుతుందని మెప్మా పీడీ ఎస్.వెంకట్రావు సోమవారం తెలిపారు. ఎస్ హెచ్ జి సభ్యులకు కుటుంబాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు వేతన ఉపాధిని కల్పించాలని లక్ష్యంతో మెప్మా సంస్థ ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాను బుధవారం శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ లో బాపూజీ కళామందిర్ ప్రాంగణంలో వహిస్తున్నట్లు తెలియజేశారు. జాబ్ మేళాలో పాల్గొన నిరుద్యోగ యువతీ యువకులు వారి వివరాలను మెప్మా వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల పూర్తి వివరాలను నింపి వారి అర్హతకు తగిన కంపెనీలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించే జాబ్ మేళాకు జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపాలిటీల నుండి సుమారు 1000 మంది యువతీ యువకులు హాజరు కాగలరని తెలిపారు. ఇందులో మొత్తం 20 కంపెనీలు ప్రత్యక్షంగా జాబ్ మేళాలో పాల్గొని అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శిశు గృహ, బాల సదనంలో  ఆకస్మిక తనిఖీ



**శ్రీకాకుళం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** అరసవల్లి ప్రాంతంలోని శిశు గృహం, బాల సదనాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు సోమవారం అకస్మిక తనిఖీ చేపట్టారు. అక్కడి మౌలిక సదుపాయాలను పరిశీలించి, పిల్లల వసతి, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై సవివరంగా ఆరా తీశారు. పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితులు, విద్యా అవకాశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆడ పిల్లల పట్ల మరింత శ్రద్ధ చూపాలని, సమయానుసారంగా పోషకాహారం అందించడంతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అంతేకాక, సిబ్బందికి అవసరమైన న్యాయపరమైన సలహాలు, మార్గదర్శకాలను కూడా అందజేశారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు తరచూ నిర్వహించి, పిల్లల సంక్షేమం పట్ల ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తామని కార్యదర్శి హరిబాబు తెలిపారు.

## మద్యం అధిక ధరల విక్రయాలను అరికట్టాలి

### :సంఘ సేవకుడు మన్యాల శ్రీనివాస్ యాదవ్



**పలాస, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల మద్యం వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి మద్యం ఎం.ఆర్.పి ధరలు కంటే అధిక ధరల తో విక్రయాలను జరుపుతున్నారని వాటిని అరికట్టాలని కాశీబుగ్గకు చెందిన సంఘ సేవకుడు మన్యాల శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఈ మేరకు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ తోపాటు కాశీబుగ్గ ఎక్సైజ్ సిఐ లకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక ధరలకు విక్రయిస్తున్న మద్యం వ్యాపారస్తులపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని ఎం ఆర్ పి ధరలకే మద్యం అమ్మకాలు జరిగే విధంగా చూడాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే విధంగా వారిపై ఎక్సైజ్ అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేవలం పలాస లోనే ఎం ఆర్ పి పై అధికంగా రేట్లు పెంచి అమ్మకాలు చేస్తున్నారని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తే వైన్ షాప్ సిబ్బంది వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని శ్రీనివాస్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక వివిధ గ్రామాలలో అనేక బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అక్కడ కూడా మద్యం సిండికేట్ వ్యాపారులు ఎంఆర్పి కంటే అత్యధిక ధరలతో విక్రయాలు జరుపుతూ ప్రజలకు అవస్థలు పెడుతున్నారని అన్నారు. పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు కూత వేటు దూరంలో ఉన్న ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఎక్సైజ్ అధికారులు స్పందిస్తూ నేటి నుంచి పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఎంఆర్పి ధరలకే మద్యం విక్రయాలు జరిపే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ హామీ ఇచ్చారని తెలిపారు. మద్యం దుకాణదారులు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మకాలు జరిపితే ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ సీఐ కోరినట్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాలకు మేలు

### :  మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి



**సారవకోట, అక్టోబరు 6, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపులో రైతులకు పెద్దపీట వేసిందని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. ఆవలింగి ఎస్సీ,కూరాకుల, మెయిన్ వీధిలలో ఆదివారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం'లో డోర్ టూ డోర్ కార్యక్రమం స్వయంగా నిర్వహించడమే కాకుండా సామోహిక సమావేశాలలో  పాల్గొని ప్రజలతో మాట్లాడుతూ  వ్యసాయపరికరాలు, యంత్రాలు, పురుగు మందులపై జీఎస్టీ తగ్గించి కూటమి ప్రభుత్వం రైతుకు చేయూత నిచ్చిందన్నారు. ట్రాక్టర్లపై గతంలో ఉన్న 12 శాతాన్ని 5 శాతానికి, టైర్లు, విడిభాగాలపై 18 శాతం నుంచి 5 శాతానికి డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లపై 12 నుంచి 5 శాతానికి తగ్గించడం వల్ల రైతు లకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. రైతు సంక్షేమం,అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిత్యావసర ధరలు,మెడిసిన్ ధరలు, ఎలక్ట్రానిక్స్,జీన్స్,వాహనాలు ధరులు చాలు తగ్గవని సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజల్లో మంచి స్పందన కన్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోర ధనుంజయా నాయుడు, ముద్దాడ లక్షణరావు సోనేనా శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పిల్లలకు స్వచ్ఛమైన మంచినీళ్ళు ఇవ్వాలి

### - హెూమ్ మినిష్టర్ అనిత కు వినతి



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న విషాదకర ఘటన గిరిజన విద్యార్థుల జీవితాల పట్ల నిర్లక్ష్యాన్ని మరోసారి బహిర్గతం చేసిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా కె జి హెచ్ వద్ద హెూమ్ మినిస్టర్ అనిత కు పి డి ఎస్ ఒ ప్రతినిధులు వినతి చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె పల్లెకు మద్యం పంపే ప్రభుత్వం గిరిజన పిల్లలకు మంచినీళ్ళు ఎందుకివ్వదని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న విషాదకర ఘటన గిరిజన విద్యార్థుల జీవితాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని మరోసారి బహిర్గతం చేసిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సురేష్ తెలిపారు. ఈ పాఠశాలలో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 611 మంది బాలికల్లో ఇద్దరు విద్యార్థినులు తోయిక కల్పన 9వ తరగతి, పువ్వల అంజలి 10వ తరగతి పచ్చకామెర్లతో మరణించగా, 120 మందికి పైగా విద్యార్థినులు అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆయన తెలిపారు. వారిలో 37 మందిని విశాఖ కేజీహెచ్‌లో, మిగిలినవారిని పార్వతీపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్సకు చేర్చినట్లు పేర్కొన్నారు. వైద్యుల ప్రకారం, కలుషిత నీటిని తాగడం వలన విద్యార్థినులు పచ్చకామెర్ల బారిన పడ్డారని నిర్ధారించారని సురేష్ తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా గిరిజన ఆశ్రమ, గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ కాలంలో 40 మందికి పైగా విద్యార్థులు అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయినా ప్రస్తుత ప్రభుత్వం వాటి నుంచి గుణపాఠాలు నేర్చుకోకుండా అదే తప్పిదాలను పునరావృతం చేస్తోందన్నారు. ఐటిడిఎ పరిధిలోని 90 శాతం ఆశ్రమ పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉందని, పాడైన వాటర్ ప్లాంట్లను మరమ్మతు చేయకపోవడం, పౌష్టికాహారం అందకపోవడం, రక్తహీనత, జ్వరాలు, పచ్చకామెర్లు వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని తక్షణమే చర్యలు తీసుకోవాలి కోరారు. మృతి చెందిన విద్యార్థినుల కుటుంబాలకు తక్షణ నష్టపరిహారం చెల్లించి, అన్ని గిరిజన పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు, నెలవారీ వైద్య శిబిరాలు నిర్వహించి పాడైన ఆర్ఓ ప్లాంట్లను పునరుద్ధరించాలని కోరారు. ప్రతి పాఠశాలలో రెగ్యులర్ వైద్య సిబ్బందిని నియమించి, పారిశుధ్య సిబ్బందికి పెండింగ్ జీతాలు చెల్లించాలని, ఆహార నాణ్యత, హాస్టల్ పరిస్థితులు, ఆరోగ్య భద్రతపై ప్రత్యేక విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా, రాష్ట్రంలోని అన్ని గిరిజన విద్యాసంస్థల స్థితిగతులపై ప్రభుత్వం తక్షణం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అథ్లెటిక్స్ లో శైలజకు స్వర్ణ, కాంస్య పతకాలు



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లాకు చెందిన బి. శైలజ కు అథ్లెటిక్స్ లో స్వర్ణ,కాంస్యం పతకాలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఇటీవల గుంటూరులో జరిగిన 36వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపి యన్ షిప్ 2025లో ఫోర్ ప్లస్ వంద మీటర్ల రిలేలో కాంస్యం పతకం సాధించింది. అలాగే సెప్టెంబర్ 27 నుంచి 29 వరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మైదానం గుంటూరు లో జరిగిన 38వ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ వంద మీటర్ల రిలే బంగారు పతకం, 200 మీటర్ బంగారు పతకం, నాలుగు వందల మీటర్ల రిలేలో బంగారు పతకం సాధించి విశాఖ జిల్లాకు శైలజ కీర్తిప్రతిష్ఠలు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో శైలజ కు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, ఆంధ్రవిశ్వవిద్యా లయం డైరెక్టర్ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయమోహన్ అభినందనలు తెలియజేశారు. అలాగే జాతీయ, అంతర్జాతీ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించాలన్నారు. ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ ఎస్. గిరీష్ వున్నారు.

## వరల్డ్ స్పేస్ వీక్ కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం జియో ఇంజనీరింగ్ విభాగంలో స్టూడెంట్ సొసైటీ ఉర్వికృతి ఆధ్వర్యంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. వీటికి సంబంధించిన పోస్టర్లను ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో విభాగాధిప తి ఆచార్య పి.జగదీశ్వర రావు, విద్యార్థులు జి. ఆశిష్, డి.ఎస్.ఎస్ చంద్రవర్ధన్, ఆర్. రిషి, ఏ. సుష్మిత త దితరులు వున్నారు. ప్రపంచ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంతో పాటు విద్యార్థుల్లో విస్తృత అవగాహన క ల్పించే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 10వ తేదీన విభాగ విద్యార్థులకు క్రీడా పోటీలు, 11న మోడల్ యునైటెడ్ నేషన్స్ ఎంయుఎన్ 12న ఐడియాథాన్ కార్యక్రమం నిర్వహిస్తారు. 13న పోస్టర్, పేపర్ ప్రజెంటేషన్, 14 స్పేషియల్ టెక్నాలజీస్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అంశంపై సదస్సు, విశిష్ట ప్రసంగాలు, వివిధ పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం జరుపుతారు.

## విశాఖ పోర్టు లో రూ. 130 కోట్ల విలువైన గ్రీన్ ప్రాజెక్ట్



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

కేంద్ర పోర్టులు నౌక మరియు జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం సాగర్మాలా కన్వెన్షన్స్, సాలీగ్రాంపురం వద్ద జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈస్ట్ క్వే -1ఏ టెర్మినల్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ప్రాజెక్ట్ ను గ్రీన్ ఎనర్జీ రిసోర్సెస్, విశాఖపట్నంకు రూ.130 కోట్ల వ్యయంతో అప్పగించారు. ఈ ప్రాజెక్ట్‌లో 120 టన్నుల సామర్థ్యం గల రెండు హార్బర్ మొబైల్ క్రేన్లు, అనుబంధ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సంవత్సరానికి 3 మిలియన్ మెట్రిక్ టన్నుల అదనపు సామర్థ్యం పెరుగుతుంది. దాదాపు 150 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, పోర్ట్ యొక్క లాజిస్టిక్స్ వ్యయాలు తగ్గి, విశాఖపట్నం తూర్పు తీరంలోని ప్రధాన కార్గో హబ్‌గా మరింత బలోపేతం కానుంది. స్మార్ట్ వీడియో సర్వైలెన్స్ ప్రాజెక్ట్, దీని వ్యయం రూ.37.53 కోట్లు. ఈ ప్రాజెక్ట్‌ను రైల్టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్ సంస్థ చేపట్టింది. ఇందులో ఏ ఐ/ఎం ఎల్ ఆధారిత వీడియో విశ్లేషణ, ఐ ఓటీ సాంకేతికతలు, అలాగే ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయబడతాయి. 12 నెలల్లో పూర్తికానున్న ఈ ప్రాజెక్ట్ పోర్ట్ భద్రత, ఆపరేషనల్ సామర్థ్యం, మరియు పర్యవేక్షణ సామర్థ్యాలను పెంచి, విశాఖపట్నం పోర్ట్‌ను భవిష్యత్‌దృష్టితో కూడిన స్మార్ట్ పోర్టా తీర్చిదిద్దుతుంది. డిజిటల్ హెల్త్ కార్డ్ సిస్టమ్ ప్రాజెక్ట్‌ను ట్రియున్‌ఫడర్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం రూ. కోటి వ్యయంతో అమలు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ 3 నెలల్లో పూర్తవుతుంది , ఉద్యోగులు, పెన్షనర్లు మరియు ఆధారితులకు క్యూ ఆర్ ఆధార్ లింక్డ్ డిజిటల్ హెల్త్ కార్డులు అందించబడతాయి. దీనివల్ల వైద్య రికార్డులు సులభంగా పొందగలుగుతారు మరియు వైద్య క్లెయిమ్ ప్రాసెసింగ్ మరింత వేగవంతం అవుతుంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం లోక్‌సభ సభ్యుడు శ్రీ భరత్ విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు, పోర్టు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్దేశించిన గడువులోగా వినతులు పరిష్కరించాలి

### - వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎంవి ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** వి ఎం ఆర్ డి ఎ ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులను నిశితంగా పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ సమావేశ మందిరంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా వినతులకు సంబంధిత అధికారులకు అందజేశారు. ప్రజా దర్బార్ కి మొత్తం 9 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్ గారు, కార్యదర్శి మురళీ కృష్ణ, ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

## వేములవలస పంచాయతీకి స్వచ్ఛంద అవార్డు

**అనందపురం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వేములవలస గ్రామపంచాయతీకి ఇట్టేవలె ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులో భాగంగా మూడో స్థానం లభించింది. అందులో భాగంగా విశాఖలో నిర్వహించిన అవార్డులో భాగంగా సర్పంచ్ లంక .కొండమ్మకు జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ చేతుల మీదగా అవార్డు ప్రధానం చేశారు. సర్పంచ్ తో పాటు పంచాయతీ పారిశు ధ్యంలో చొరచూపి పనిచేసిన కార్మికులకు అవార్డుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఎం భరత్, శాసనసభ్యులు వంశీకృష్ణ యాదవ్, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, స్వచ్ఛంద డైరెక్టర్ నాగలక్ష్మి, వేములవలసపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ పోర్టు లో రూ. 130 కోట్ల విలువైన గ్రీన్ ప్రాజెక్ట్


(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

కేంద్ర పోర్టులు నౌక మరియు జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం సాగర్మాలా కన్వెన్షన్స్, సాలీగ్రాంపురం వద్ద జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈస్ట్ క్వే -1ఏ టెర్మినల్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ప్రాజెక్ట్ ను గ్రీన్ ఎనర్జీ రిసోర్సెస్, విశాఖపట్నంకు రూ.130 కోట్ల వ్యయంతో అప్పగించారు. ఈ ప్రాజెక్ట్‌లో 120 టన్నుల సామర్థ్యం గల రెండు హార్బర్ మొబైల్ క్రేన్లు, అనుబంధ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సంవత్సరానికి 3 మిలియన్ మెట్రిక్ టన్నుల అదనపు సామర్థ్యం పెరుగుతుంది. దాదాపు 150 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, పోర్ట్ యొక్క లాజిస్టిక్స్ వ్యయాలు తగ్గి, విశాఖపట్నం తూర్పు తీరంలోని ప్రధాన కార్గో హబ్‌గా మరింత బలోపేతం కానుంది. స్మార్ట్ వీడియో సర్వైలెన్స్ ప్రాజెక్ట్, దీని వ్యయం రూ.37.53 కోట్లు. ఈ ప్రాజెక్ట్‌ను రైల్టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్ సంస్థ చేపట్టింది. ఇందులో ఏ ఐ/ఎం ఎల్ ఆధారిత వీడియో విశ్లేషణ, ఐ ఓటీ సాంకేతికతలు, అలాగే ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయబడతాయి. 12 నెలల్లో పూర్తికానున్న ఈ ప్రాజెక్ట్ పోర్ట్ భద్రత, ఆపరేషనల్ సామర్థ్యం, మరియు పర్యవేక్షణ సామర్థ్యాలను పెంచి, విశాఖపట్నం పోర్ట్‌ను భవిష్యత్‌దృష్టితో కూడిన స్మార్ట్ పోర్టా తీర్చిదిద్దుతుంది. డిజిటల్ హెల్త్ కార్డ్ సిస్టమ్ ప్రాజెక్ట్‌ను ట్రియున్‌ఫడర్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం రూ. కోటి వ్యయంతో అమలు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ 3 నెలల్లో పూర్తవుతుంది , ఉద్యోగులు, పెన్షనర్లు మరియు ఆధారితులకు క్యూ ఆర్ ఆధార్ లింక్డ్ డిజిటల్ హెల్త్ కార్డులు అందించబడతాయి. దీనివల్ల వైద్య రికార్డులు సులభంగా పొందగలుగుతారు మరియు వైద్య క్లెయిమ్ ప్రాసెసింగ్ మరింత వేగవంతం అవుతుంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం లోక్‌సభ సభ్యుడు శ్రీ భరత్ విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు, పోర్టు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కొనసాగుతున్న రైవాడ నీరు విడుదల

దేవరాపల్లి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: ఇటీవల కురుస్తున్న వర్షాలకు రైవాడ జలాశయంలోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం జలాశయంలోకి సుమారు 1000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో జలాశయం రెగ్యులేటింగ్ గేటు ద్వారా 1000 క్యూసెక్కుల నీటిని శారదానదిలోకి విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ట నీటిమట్టం 114 మీటర్లు కాగా ప్రస్తుతం 113.00 మీటర్లకు చేరుకుంది. నీటి నిల్వలతో జలాశయం నిండు కుండలా దర్శనమిస్తోంది. ఇన్ఫ్లో ఆధారంగా గేట్ల ద్వారా నీటి విడుదలను పెంచడం లేదా తగ్గించడం జరుగుతుందని, శారదానది పరీవాహక ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలాశయం డీఈఈ జి.సత్యం నాయుడు తెలిపారు.


- కొత్త నీటితో కళకళలాడుతున్న జలాశయం

## కించుమండకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

**- పి జి ఆర్ ఎస్ లో గిరిజనులు వినతి**



దేవరాపల్లి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: మండలంలోని గరిసింగి పంచాయతీ శివారు కించుమండకు రోడ్డు సౌకర్యం కల్పించాలని పి జి ఆర్ ఎస్ లో గిరిజనులు వినతి పత్రం సమర్పించారు. గిరిజనులకు మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి బి.టి దొర మాట్లాడారు. తర తరాలుగా గిరిజనులు కించుమండ గ్రామంలో జీవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ వీరిని గుర్తించి మంచి నీళ్ళు కరెంట్, ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. వీరికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అనేక సార్లు అందోళన చేసి అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన ప్రభుత్వ పెడచేవిన పెడుతుందని తెలిపారు. చిన్న పిల్లలు పాఠశాలకు వెళ్ళడానికి సౌకర్యం లేక బందువులు ఇంటి దగ్గర చదివించుకోవలసిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ముసలి వారు గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా పడటంతో అనా రోగ్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పది కుటుంబాలు ఉన్న ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటల్లో అర్థం లేదన్నారు. ఇప్పటికైనా గిరిజనులు కష్టాలను అర్థం చేసుకోని వెంటనే ప్రభుత్వ రోడ్డు సౌకర్యం కల్పించాలని వ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చెరుకు రాజు, కంచర గంగరాజు, కంచరి శ్రీను, గంగరాజు, కాగల దేముడు, రాంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 52 ఫిర్యాదుల స్వీకరణ

**- సత్వర పరిష్కారానికి ఆదేశాలు.**

**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.**



అనకాపల్లి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా మొత్తం 52 ఫిర్యాదులను స్వీకరించారు.వాటిలో భూ తగాదాలు 32, కుటుంబ కలహాలు 5, మోసాలకు సంబంధించినవి 3, ఇతర విభాగాలకు చెందినవి 12 గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి," అని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విని "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావుతో పాటు ఎస్సైలు మల్లేశ్వరరావు, వెంకన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర విజయవంతం అవుతుంది

**- స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**





అనకాపల్లి ప్రతినిధి ,అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: ప్రజల సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాకారం అవుతుందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. సోమవారం స్థానిక పెంటకోట కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025 జిల్లాస్థాయి అవార్డుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటం లో అహర్నిశలు శ్రమిస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు ప్రజలు సహకరించాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమంలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు ఎంతో గౌరవనీయులు అన్నారు. గ్రామం శుభ్రంగా ఉంచడంలో గ్రామస్తుల భాగస్వామ్యం ముఖ్యమని, చెత్తను రోడ్లమీద, కాలువలలో వేయకుండా పారిశుధ్య సిబ్బందికి తడి చెత్త, పొడి చెత్తగా విడదీసి అందజేసి వారికి సహకరించాలని తెలిపారు. ప్రజలు ఇంటితోపాటు వారు నివసిస్తున్న వీధి, గ్రామం పరిశుభ్రత బాధ్యత కూడా తీసుకోవాలని తెలిపారు. కోవిడ్ వ్యాధి మనకు ఒక హెచ్చరిక అని, భవిష్యత్తులో అటువంటి మహమ్మారులు విజృంభించకుండా పరిసరాల పరిశుభ్రత ద్వారా ఎదుర్కోవాలన్నారు. విరివిగా మొక్కలు నాటాలన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించేందుకు కృషి చేసిన సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమమే కాకుండా మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యంలో సంస్కరణలు మొదలుపెట్టారని, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ తాగునీరు సాగునీరు గ్రామీణ రంగాలకు అత్యధిక నిధులు మంజూరు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఓటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. పంచాయతీల ఆదాయం పెంచాలని, గ్రామాలలో చెరువులు ఆక్రమణలు గురికాకుండా గట్లపై కొబ్బరి తదితర చెట్లు పెంచి ఆదాయ మార్గాలు పెంచుకోవాలన్నారు. మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది అని దేశంలోనే తొలిసారిగా రాత్రిపూట చెత్తలు తొలగించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి దేశానికే మార్గదర్శకంగా నిలవడం జరిగిందన్నారు. మన పరిసరాల పరిశుభ్రత మన ఆరోగ్యమని అన్నారు. చెత్తను సంపదగా మార్చుకోవాలని, చెత్త నుండి సహకరించిన పదార్థాలతో వేసిన రోడ్డు సీసీ రోడ్డు కంటే మూడు లేక నాలుగు రెట్లు జీవితకాలం ఎక్కువగా మన్నుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు , పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ రావు, జిల్లా గ్రామపంచాయతీ అధికారి సందీప్ ,నర్సీపట్నం డివిల్పిఓ మూర్తి, పలువురు మండల పరిషత్ అధికారులు, డిప్యూటీ మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఐసిడిఎస్ , మున్సిపాలిటీ,అధికారులు సిబ్బంది, రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, ఇతర అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి నుండి తిరుపతికి ప్రత్యేక రైలు

అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీ సీ.ఎం. రమేష్ చొరవతో సోమవారం నుండి అనకాపల్లి-తిరుపతి ప్రత్యేక రైలు ప్రారంభం .ఫలించిన అనకాపల్లి ఎం.పీ రమేష్ కృషి.అనకాపల్లి జిల్లా ప్రజల దీర్ఘకాల కోరిక నెరవేరడంతో ఎంపీకి కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రయాణికులు.



# పప్పుశెట్టిపాలెంలో భూవివాదం వ్యక్తిపై దాడి

**- గాయాలతో ఆసుపత్రిలో చికిత్స**



నర్సీపట్నం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం గ్రామంలో భూవివాదం ఉద్రిక్తతలకు దారితీసింది. వైసీపీ నాయకుడు టిడిపి నాయకుడిపై దాడి చేసిన ఘటనతో గ్రామంలో కలకలం రేగింది. నాగన్నదొరపాలెం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 72లో 34 సెంట్ల భూమి రాయపురెడ్డి త్రిమూర్తుల పేరుతో రికార్డులో నమోదై ఉంది. అయితే స్థానిక వైసీపీ నాయకుడు కొంత భూమిని ఆక్రమించి, మరొకరికి సుమారు మూడు లక్షల రూపాయలకు విక్రయించి, అక్కడ షెడ్ నిర్మాణం చేపట్టినట్లు సమాచారం. ఈ విషయంపై భూ యజమాని కుటుంబ సభ్యులు రెవెన్యూ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం అధికారులు ఆక్రమణ జరిగిందని గుర్తించి భూమిని అసలు యజమానికి తిరిగి అందజేశారు. శనివారం ఉదయం యజమాని కుటుంబం సభ్యులు భూమిని చదును చేస్తున్న సమయంలో, వైసీపీ నాయకుడు సర్పంచ్ విజయలక్ష్మీ భర్త నాయుడు అనుచరులు అక్కడకు చేరుకొని టిడిపి మండల ఉపాధ్యక్షుడు రాయపురెడ్డి, నానిబాబు, త్రిమూర్తులపై బీరు బాటిల్‌తో దాడి చేసినట్లు సమాచారం. దాడిలో గాయపడిన నానిబాబును స్థానికులు వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో కొంతకాలంగా కొనసాగుతున్న భూవివాదం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకోవడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...




## గిరిజన బాలికలను పరామర్శించిన మంత్రులు, ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల వసతి గృహంలో పచ్చకామెర్లు బారిన పడి జిల్లా ఆసుపత్రిలో చేరిన బాలికలను మంత్రులు అచ్చెం నాయుడు, గుమ్మడి సంధ్యారాణి పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సోమవారం పరామర్శించారు. పార్వతీపురం ప్రభుత్వ జిల్లాఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అలాగే వైద్యులు అడిగి బాలికల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ గిరిజన బాలికలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందుతున్నాయని వెల్లడించారు. మెరుగైన వైద్యం అందుతుందని బాలికలకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**– శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్**



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నాగ వంశ వీధికి చెందిన కృష్ణ సాయి కుటుంబానికి అండగా ఉంటామని శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ తెలిపారు. కృష్ణ సాయి ఇటీవల సీతంపేట లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసినదే. ఈ మేరకు ఎమ్మెల్సీ ఆ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. మృతుని తల్లి రూప వాణి ని ఓదార్చి ధైర్యం కల్పించారు.... చేతికి అంది వచ్చిన కుమారుడు ఇలా రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమ న్నారు. ఆయనతోపాటు వైయస్సార్ సిపి నాయకులు వెలమల మన్మధరావు, దుప్పాడ పాపి నాయుడు, పల్లా భాను, తుమ్మగుంట శంకర్రావు, కడగల రమణ తదితరులు ఉన్నారు.

## పాలకొండ పాత రెవెన్యూ డివిజన్‌ను జిల్లాగా చేయాలి

**పాలకొండ, మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సందర్భంగా పాలకొండ జిల్లా సాధన సమితి ప్రతినిధి వర్గం కలెక్టర్‌కి పాలకొండ పాత రెవెన్యూ డివిజన్‌ను జిల్లాగా చేయాలనీ లేదా శ్రీకాకుళం జిల్లాలో పాలకొండ నియోజకవర్గం కలపాలని కోరుతూ విజ్ఞాపన పత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షులు కనపాక చౌదరి నాయుడు, అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు,ట్రెజరర్ సబ్బా. నానాజీ, జడ్డు బాలరాజు,బెజ్జిపురం చిన్నం నాయుడు, రాంబోతు గోవిందరావు తదితరులు గౌరవ కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్‌కి విజ్ఞాపన పత్రం అందించడం జరిగింది.



## విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు



**సీతానగరం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** మండలంలో పై అధికారుల ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి ఎం సూర్యదేవుడు ఆధ్వ ర్యంలో జోగంపేట డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల. కస్తూరి గాంధీ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు . ముందుగా ఆమె పిల్లల హాజరు, భోజన సదుపాయం, టోయిలెట్స్ పరిశీలించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడమే గాక, విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ జొన్నాడ సంధ్య, రాజారావు, ఈశ్వరరావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## రెవిన్యూ క్లినిక్‌ను ప్రారంభించిన మంత్రి



**పార్వతీపురం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** కలెక్టర్ కార్యాలయంలో కొత్తగా ఏర్పాటుచేసిన రెవిన్యూ క్లినిక్ ను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సోమవారం ప్రారంభించారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటుచేసిన వివిధ విభాగాలను ఆమె ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి తో కలిసి పరిశీలించారు. రెవిన్యూ క్లినిక్ విచ్చేసిన అర్జీదారులతో మంత్రి మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈరోజు సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో రెవిన్యూ క్లినిక్ ఏర్పాటుచేయడం అద్భుతమైన కార్యక్రమమని తెలిపారు. ఈ క్లినిక్ ద్వారా అన్ని రకాల రెవిన్యూ సమస్యలు, రెవిన్యూ సర్వీస్ మేటర్స్ త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టరును మంత్రి అభినందించారు. అంతకుముందు రెవిన్యూ క్లినిక్ ద్వారా పరిష్కారం చేయబోయే వివరాలను సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మంత్రికి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి, సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, ఇతర రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జట్టు స్వచ్ఛంద సంస్థకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు




**గరుగుబిల్లి, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత కార్యక్రమాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన తోటపల్లి జట్టు స్వచ్ఛంద సంస్థకు రాష్ట్ర గిరి జన సంక్షేమము మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి సోమవారం స్వచ్ఛ ఆంధ్ర అవార్డును ప్రధానం చేశారు. ఈసందర్భంగా జట్టు ట్రస్ట్ డెవలప్మెంట్ మేనేజర్ డొల్లు నవ జీవన్ రాష్ట్ర గిరిజన సంక్షేమము మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యా రాణి చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకున్నారు.వివిధ కేటగిరీలలో స్వచ్ఛత కార్యక్రమాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన మున్సి పాలిటీలకు కేంద్రం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల తరహాలో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అందజేయడం జరిగింది.జట్టు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలు మండలాల్లో ప్రకృతి వ్యవసాయం అమలుకు జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు తన వంతు కృషి చేశారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాల్లో జట్టు స్వచ్ఛంద సంస్థ చురుగ్గా పాల్గొ నడం జరుగుతోంది.ఈనేపథ్యంలో జట్టు స్వచ్ఛంద సంస్థకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు దక్కింది.జట్టు స్వచ్ఛంద సంస్థకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు రావడం పట్ల జట్టు ఎగ్జి క్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారి నాయుడుకు పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ ప్రహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూలు సందర్శించిన ఎంపీడీవో అర్జున రావు





**మక్కువ, అక్టోబర్ 6, (మేజర్ న్యూస్) :** మండలంలో ములక్కాయ వలస మోడల్ స్కూలును మక్కువ ఎంపీడీవో ఎన్ అర్జునరావు సోమవారం నాడు సందర్శించారు. జిల్లా కలక్టర్ వారి ఆదేశాల మోడల్ స్కూలు ను సందర్శించి పిల్లల హాజరు, భోజన సదుపాయం, టోయిలెట్స్ పరిశీలిం చారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడమే గాక, విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్ స్వర్ణలతకు సూచనలు సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.సూర్య నారాయణ, పంచాయితీ కార్యదర్శి వారు పాల్గొన్నారు.



# విద్యుత్ కాంతులతో నగరానికి కొత్త శోభ





**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ :** విజయనగరం పైడితల్లి అమ్మవారి పండుగకు విద్యుత్ కాంతులతో నగరం దేదీప్యమానంగా వెలుగొందుతోంది. ఒకవైపు విజయనగరం ఉత్సవాలు, మరోవైపు పైడితల్లి అమ్మవారి జాతర ఉత్సవాలను గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సారి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. నగర పాలక సంస్థ పాలకవర్గ సభ్యులు, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ రామ సుందర్ రెడ్డి సలహాలు, సూచనలతో కమిషనర్ పల్లి నల్లనయ్య స్వీయ పర్యవేక్షణలో నగరం కొత్తశోభ సంతరించుకుంది. నగర పాలక సంస్థ ఈఈ పిఎస్ వివి ప్రసాద్, డీఈ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రంగురంగుల విద్యుత్ దీపాలతో, దగదగ మెరిసే కాంతులతో నగరాన్ని శోభాయమానంగా అలంకరించారు. ప్రాశస్త్యం ఉన్న చారిత్రాత్మక కట్టడాలతోపాటు నగర పాలక సంస్థ కార్యాలయం, ప్రధాన కూడళ్లు, ఫౌంటెన్లు, డివైడర్లను , ప్రధానజంక్షన్లను విద్యుత్ కాంతులతో ఆకర్షణీయంగా తయారు చేశారు.

# గోల్డ్ స్టార్ట్ జంక్షన్లో షాప్‌ల అక్రమ కూల్చి వేతపై పోలీసుకు పిర్యాదు





**లక్క వరపు కోట, అక్టోబర్ 6 (మేజర్ న్యూస్) :** మండలంలోని జమ్మదేవి పేట పంచాయతీ పరిధి గోల్డ్ స్టార్ట్ జంక్షన్ వద్ద సోమవారం ఉదయం సినీ పక్కీలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీలతో వచ్చి జంక్షన్‌లోని కొన్ని షాప్ లను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా లోపల మనుషులు వున్నా వారిని పట్టించు కోకుండా మొత్తం షాప్ లను ద్వాంసం చేశారు విషయం తెలుసు కున్న షాప్ యజమాని ఆర్ జి పేట గ్రామ వాసి అయిన క్రిష్టమ్మ దొర అతని కుటుంబ సభ్యులు హుటా హుటిన షాప్ ల దగ్గరకు వచ్చి విషయాన్ని పోలీస్లకు తెలుపగా ఇంచార్జి ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది తో సంఘటన స్థలం కి చేరుకున్నారు దానితో ఎవరైతే షాప్ లను దగ్గర ఉండి జే సి బి తో కూల్చి వేసారో వారు అక్కడ నుంచి పరుగులు పెట్టారు పోలీసులు అలాగే అక్కడ వున్నా వారు పారి పోతున్న వారిలో కొందరిని పట్టుకొని పోలీస్లకు అప్పగించారు స్థల వివాదం కారణం గా ఇతర ప్రాంతాల నుంచి రెల్లి కులస్తులను తెప్పించి షాపులను ఎటువంటి సమాచారం లేకుండా దౌర్జన్యంగా కూల్చి వేయడం జరిగింది అని పోలీసులు వెంటనే వచ్చి ఉండక పోతే తమను కూడా కొట్టడమో చంపడమో చేసి వుండే వారుఅని షాప్ లు వున్నా భూమి యాజమాని క్రిష్టమ్మ దొర తెలిపారు ఈ స్థలం 1969 లో కొనుగోలు చేసామని కోర్ట్ ద్వారా అన్ని హక్కులు పొందాము అని అయినా తమ గ్రామం కి చెందిన అప్పన్న దొర రాము అనే వారు ఈ స్థలం మాది అంటూ అనవసరం గా తమతో గొడవలు పడుతూ ఇలాంటి దౌర్జన్యాలు చేస్తున్నారు అని కృష్ణమ్మ దొర విలేకర్ల వద్ద తమ భాదను తెలిపారు2015 లో ఇలాంటి దౌర్జన్యం చేయబోతే అప్పుడు పోలిసుల ద్వారా అడ్డుకున్నామని ఇప్పటికి వారి దగ్గర ఎటువంటి భూమి పత్రాలు లేక పోయిన మరల ఇప్పుడు ఇలా రౌడీలు గుండాల ద్వారా ఈ భూమి ని అన్యాయం గా లాక్కోవాలని చూస్తున్నారు అని పోలీస్లకు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు షాప్ యజమాని ఇచ్చిన పిర్యాదు మేరకు ధర్యప్తు చేస్తున్నామని కేసు నమోదు చేసిన ఆనంతరం నింది తులను అదుపులోకి తీసుకుంటామన ఏ ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు ఎటువంటి సమాచారం లేకుండా షాప్లు కూల్చి వేయడం తో షాప్ లో సామానులు విలువైన మెషిన్‌లు పాడయి పోవడం తో అద్దెకు వున్నా దుకాణధార్లు కన్నీళ్లు పెట్టుకోవడం చూపరులను కలచి వేసింది భూమి కోసం ఇద్దరు వ్యక్తులు మధ్యలో ఇలాంటి పేదలు నష్టపోయారు.

# విఆర్ఎల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతాం



## సీఐటీయు జిల్లా నాయకుడు శంకరరావు హెచ్చరిక

**రామభద్రపురం, అక్టోబరు 6 (మేజర్ న్యూస్) :** విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ల సమ్యలు పరిష్కరించకపోతే సమ్మె చేస్తామని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు పొట్నూరు శంకరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం విఆర్ఎలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి విఆర్ఎల సమస్యలు పరిష్కరించకుం డా ప్రభుత్వం అన్యాయం చేస్తుందని తెలిపారు. తెలంగాణా ప్రభుత్వ మాదిరిగా విఆర్ఎలకు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నామినల్గా పనిచేసిన వారందరిని రెగ్యులర్ చేయాలని, నైట్ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జీతంలో కలిపి డీఏను ఇవ్వాలని కోరారు. అలాగే విఆర్ఏ సమస్యలపై ఈ నెల 13,14,15 విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద భారీ ఎత్తున దర్నా చేస్తామని, అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే సమ్మె చేయడానికి వెనుకాడబోమని అన్నారు. ఈ దర్నా కార్యక్రమంలో విఆర్ఎలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల సంఘం గౌరవ అధ్యక్షులు బి. సూర్యనారాయణ, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బలసా శ్రీను, విఆర్ ఏలు పాల్గొన్నారు.

### అమ్మవారి సిరిమాను తిలకించేందుకు....

# డీసీసీబీలో ఏర్పాట్లు పరిశీలించిన చైర్మన్ నాగార్జున



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 6: మేజర్ న్యూస్ :** విజయనగరం పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా మంగళవారం జరిగే సిరిమాను ఉత్సవాన్ని విజయనగరం జిల్లా డీసీసీబీ కార్యాలయం వద్ద నుండి తిలకించేందుకు ఏర్పాట్లు డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పరిశీలించారు. పిఎ సిఎస్ అధ్యక్షులు చేసిన విజ్ఞప్తి మేరకు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవాన్ని డీసీసీబీ కార్యాలయం వద్ద నుండి డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున తోపాటు డీసీఎంస్ చైర్మన్ గొంప కృష్ణ, ఉమ్మడి విజయనగరం జిల్లాలో గల పిఎసిఎస్ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు తిలకించ నున్నారు. ఈ నేపధ్యంలో డీసీసీబీ కార్యాలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను చైర్మన్ కిమిడి నాగార్జున పరిశీలించారు.

### పిచ్చి మొక్కలు, చెట్టు కొమ్మలు తొలగించి

# సైన్ బోర్డులు ఏర్పాటు చేసిన ఎస్సై



**లక్కవరపుకోట, అక్టోబర్ 6 (మేజర్ న్యూస్) :** మండలంలోని గంగపుడి జంక్షన్ వద్ద విశాఖ అరకు ప్రధాన రహదారిపై వచ్చిపోయే వాహనాలకు తగులుతూ వాహనదాలకు ఇబ్బందిగా మారిన చెట్టు కొమ్మలను రోడ్డు సేఫ్టీ సైన్ బోర్డులను కనిపించకుండా అడ్డుపడుతున్న పిచ్చి మొక్కలను ఎల్ కోట ఎస్సైనవీన్ పడాల్ సిబ్బంది ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది అలాగే ప్రమాద హెచ్చరిక ట్రాఫిక్ రూల్స్ సూచించే సైన్ బోర్డు లను సోమవారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలు రాకపోకల సమయంలో రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు పేరుకుపోవడం వలన ఒక్కోసారి వాహనాలు తప్పించే సమయంలో గోతులు కనిపించక ప్రమాదాలు గురయ్యే ప్రమాదం ఉందని ముందస్తు చర్యల్లో భాగంగా ఈ జంగిల్ క్లియరెన్స్ చేయించడం జరిగిందని ఎస్ఏ తెలిపారు. వాహందారులు నియమిత వేగంలో మాత్రమే తమ వాహనాలు నడిపి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని మన ప్రయాణం మనకి సంతోషాన్ని ఇవ్వడంతో పాటు ఇతరుల సంతోషానికి భంగం కలగకుండా కూడా ఉండాలనేది అందరూ ఆలోచనగా మారాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని అతివేగం ప్రమాదకరమని తెలుసుకొని వాహనాలు నడపాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

# అందమైన బృందావనం నందిగాం

## – పంచాయతీని వరించిన స్వచ్ఛ పురస్కారం



**భోగాపురం, అక్టోబర్ 6: మేజర్ న్యూస్ :** పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలు వంటివి.. పల్లెలు అభివృద్ధి చెందిన నాడే గ్రామ స్వరాజ్యం వస్తుందని మహానుభావులు చెప్పిన మాటలివి. భోగాపురం మండలం నందిగాం పంచాయతీ ఈ దిశగానే వెళ్లి నేడు జిల్లాస్థాయిలో ఉత్తమ స్వచ్ఛ పంచాయతీ అవార్డును గెలుచుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన "స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో గుర్తించిన ఐదు పంచాయతీల్లో నందిగాం పంచాయతీని ఉత్తమ గ్రామంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం. ఇప్పటికే ఈ పంచాయతీ రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక బహుమతులను గెలుచుకొని అందరి మన్ననలను పొందడం అభినందనీయం. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మురళీమోహన్కు మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మార్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు.

# ఈ క్రాఫ్ ప్రతీ రైతు తప్పనిసరిగా చేసుకోవాలి

## – వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మధుసూదనరావు

**రామభద్రపురం, అక్టోబరు 6 (మేజర్ న్యూస్) :** రైతు సేవా కేంద్రాల్లో ఈ నెల 25లోగా వంట నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ ఏడీ ఎం.మధుసూదన రావు కోరారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో



సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఈ– క్రాఫ్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పంట అమ్ముకోవచ్చని, వడ్డీలేని రుణాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా వంట నష్టపోతే పరిహారం అందుతుందని తెలిపారు. పంటలు సాగుచేయని రైతులు కూడా ఈ– క్రాఫ్ నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే బొబ్బిలి, బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాల్లో ఈ ఏడాది 3వేల ఎకరాల పైబడి పత్తిపంట సాగుచేస్తున్నారని, ఈ పత్తిపంటలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయాధికారి అమరా శివ, వ్యవసాయ సిబ్బందిపాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0తో పేదవారికి ఊరట : ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు



**నెల్లిమర్ల, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** జీఎస్టీ 2.0తో పేద ప్రజలకు భారీ ఊరట లభించనుందని ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. సోమవారం నెల్లిమర్ల మండలపరిషత్ కార్యాలయం వద్ద వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నియోజక వర్గ స్థాయి జీఎస్టీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎఎంసి చైర్మన్ గేదెల గాయిత్రి , టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ ముఖ్యంగా జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ భారీగా తగ్గించారని తెలిపారు.

అలాగే జీఎస్టీ సవరణతో నెలకి ప్రతి కుటుంబానికి రూ.15వేలు వరకూ ఆదా అవుతుందని వెల్లడించారు. వినియోగదారుల వస్తువులపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతం తగ్గించారని వెల్లడించారు. టీవీలు, ఫ్రిజ్‌లు ఏసీలతో పాటు 375 రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, కరుమజ్జి గోవిందరావు, అవనాపు సత్యనారాయణ, చందక చిన్నంనాయుడు, జెడిఎ భారతి, ఎడిఎ ఎన్ కోటేశ్వరరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, నెల్లిమర్ల ఎంపీడీఓ రామకృష్ణ రాజు, నగరపంచాయతీ కమిషనర్ జయరాం, డిటి జగన్నాథం, ఎఓ సుదర్శన రావు, ఎఓలు పి.శ్రీలక్ష్మి, సంగీత, రైతులు పాల్గొన్నారు.

# కోట్లకు లక్కీ డ్రాలో కారు యోగం



**పూసపాటిరేగ, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** విశాఖ ఫిలింనగర్ క్లబ్ నిర్వహించిన లక్కీ డ్రా లో మండలంలోని జనసేన నేత, కొవ్వాడ సర్పంచ్ కు కారు వరించింది. ప్రతి ఆట దసరా ఉత్సవాల్లో విశాఖపట్నం ఫిలింనగర్ క్లబ్ తంబోలా గేమ్ (జల్దీ ఫైవ్) నిర్వహిస్తారు. విశాఖ ఫిలింనగర్ క్లబ్ సభ్యత్వం ఉన్న కోట్ల దంపతులైన రఘు, రేవతి లతో పాటు సభ్యత్వం ఉన్న వెయ్యి మంది ఈ తంబోలా గేమ్‌లో ఆదివారం రాత్రి పాల్గొన్నారు.

క్లబ్ నిర్వాహకులు నిర్వహించిన తీవ్ర ఉత్కంఠతో సాగిన ఈ గేమ్‌లో రఘు దంపతులకు రూ.10లక్షలు విలువైన ట్రైబెర్ కారును గెలుచుకున్నారు. ఈ గేమ్‌లో ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్న ఈ గేమ్‌లో రఘు, రేవతి దంపతులు గెలుచుకోవడం అభినందనీయం అంటూ అక్కడ ఉన్న క్లబ్ మెంబర్లు అంతా కోట్ల దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా తంబోలా గేమ్ నిర్వాహకులు కోట్ల రఘు దంపతులకు కారు తాళాలను అందజేసి కోట్ల దంపతులను సాల్వాలతో సత్కరించి విజయదశమి ప్రత్యేక పర్వ దిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా కోట్ల దంపతులు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సుల ఆశీస్సులు వలనే ఈ బహుమతి గెలుచుకోవడం గొప్ప ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కోట్ల దంపతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# చలో విజయవాడకు ఉపాధ్యాయులు పయనం

## - ఆర్థిక బకాయిలు చెల్లించకపోతే పోరుబాటను ఉధృతం చేస్తాం




**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్ లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో విజయవాడ ... పోరుబాట రాష్ట్ర స్థాయి ధర్నాకు రామభద్రపురం మండలం నుండి 10 మంది ఉపాధ్యాయులు ప్రయాణమయ్యారు. వీరికి ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు జె సిరాజు, మండల నాయకులు బొప్పే రవికుమార్, శర్మ ,కృష్ణంనాయుడు, రామభద్రపురం బస్ కాంప్లెక్స్ లో వారికి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ ఈ రోజు ఉపాధ్యాయులు రోడ్డుమీదకువచ్చి ధర్నాలు చేయటానికి ప్రభుత్వమే కారణ మన్నారు. ఉద్యోగ ,ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. కనుకనే ఉపాధ్యాయులు పోరుబాట పట్టేరన్నారు. ఆర్థిక బకాయిలు తీర్చకపోతే పోరుబాట తీవ్రతరం చేస్తామన్నారు.

# సంగీత కళాశాలలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబరు 6: మేజర్ న్యూస్ :** విజయనగర ఉత్సవాల్లో భాగంగా మహారాజ సంగీత కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. రెండో రోజైన సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమాలలో 36 బృందాలు వీటిలో నాదస్వరం, గాత్రం, వీణ, ఫ్లూట్, వయోలిన్, మృదంగం తో పాటు కూచిపూడి, భారత నాట్యం ప్రదర్శనలు ఉన్నాయి. సుమారు 300 మంది కళాకారులు వారి ప్రతిభను చాటారు. ప్రదర్శన అనంతరం వేదిక ఇంచార్జ్ లు శ్రీమతి కవిత, శ్రీమతి ఎస్.జానకమ్మ, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి మండపాక నాగలక్ష్మి, కళా కారులకు మేమేం టోలను, సర్టిఫికెట్ లను అందజేసి, దుశ్శాలువతో సభ్యులు సత్కరించారు.







# జిల్లేడు ద్రావణంతో అధిక పంట దిగుబడి



**బాడంగి, అక్టోబర్ 6 (మేజర్ న్యూస్) :** బాడంగి గ్రామంలోని రైతులు బి. నారాయణరావు, ఎం. సింహాచలం పంట పొలాల్లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం రైతులతో కలిసి సామూహికంగా 100 లీటర్ల జిల్లెడు ద్రావణం తయారు చేశారు ముందుగా 100 లీటర్ల నీటిలో 5 లీటర్ల పశువుల మూత్రం, 10 కిలోల జిల్లెడు ఆకులు కలిపి డ్రమ్ములో మురగబెట్టి, మూడు రోజులపాటు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు సార్లు కర్రతో న్యాయదిశలో కలియబెట్టాలి. ఈ ప్రక్రియ అనంతరం పూర్తిగా సిద్ధమైన జిల్లెడు ద్రావణం పంటలకు ఉపయోగించవచ్చును 100 లీటర్ల నీటికి 10 లీటర్ల జిల్లెడు ద్రావణం కలిపి వరిలో పిచికారీ చేయాలి. దీని వలన ఈ ద్రావణం వరిలో పొటాష్ లోపాన్ని నివారించడంలో, సూక్ష్మ పోషకాల సమతౌల్యాన్ని కల్పించడంలో, అలాగే రసం పీల్చే పురుగులను నియంత్రించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని యూనిట్ ఇన్‌చార్జ్ వై. సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వివిఏ లావణ్య ఐసిఆర్పి లు టి.రామలక్ష్మి, బిగౌరీ మరియు రైతులు పాల్గొన్నారు.

## తగ్గిన జిఎస్టీ సేవకులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఆసుపత్రి సూపరింటెండెంట్ శశి భూషణరావు**




**బొబ్బిలి, అక్టోబర్ 06, మేజర్ న్యూస్ :** ఇటీవల తగ్గిన జిఎస్టి సేవలను పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆసుపత్రి ఆవరణలో జిఎస్టీపై పేషెంట్లుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్త్ ఇన్సూరెన్స్ లతోపాటు రోగులు ప్రైవేట్ హాస్పిటల్లో అత్యవసర సర్వీసులను వినియోగించుకునే క్రమంలో జిఎస్టి రూపంలో భారీగా తగ్గనున్న హాస్పిటల్ బిల్లులు, పన్నులు సులభ తరం చేయడం ద్వారా ప్రజల ఆదాశక్తి పెరుగుతుందని చెప్పారు. రోగులందరూ సద్వినియోగం చేసుకోవాలంటూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యతరగతి కుటుంబాలకు ఎన్డీఏ ఆసరా



**భోగాపురం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** పేద మధ్యతరగతి కుటుంబాలకు ఒక ఆసరాగా ఉండేందుకు ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతైనా అభినందనీయమని సర్పంచ్ అప్పయమ్మ, మాజీ ఉపసర్పంచ్ కొమ్మూరు సుభోశనరావు అన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల ఆధ్వర్యం లో మేజర్ పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి తగ్గిన జీఎస్టీ పై అవగాహన కల్పించారు. వినియోగదారుల వస్తువులపై జీఎస్టీ 28% నుంచి 18%కి తగ్గించడంతో టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు, డిష్ వాషర్లు వంటి 375 వస్తువులు ఇప్పుడు తక్కువ ధరల్లో అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల ఉదయబాబు, ఆళ్ల విశ్వేశ్వర రావు, జనసేన నాయకులు బొల్లు త్రినాథ్, మాత నవీన్, పడాల శ్రీనివాస రావు, ఈఓ జయమ్మ, పలు శాఖల సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

## ఐడి కార్డ్స్ అందజేసిన విశ్రాంత హెచ్‌ఎం



**వరపు కోట, అక్టోబర్ 6 (మేజర్ న్యూస్) :** మండలం లోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పని చేసి పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు బాదిరెడ్డి సత్య సముద్రం జడ్పీ హైస్కూల్ పరిసర ప్రాంతం లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గుర్తింపు కార్డులు తయారు చేయించి సోమవారం కొట్యాడ సర్పంచ్ ఇతర నాయకులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అందజేశారు. సుమారు 400 గుర్తింపు కార్డులు జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ కొట్యాడ ప్రస్తుత హెచ్‌ఎం జామి అప్పలనాయుడు ఇతర ఉపాధ్యాయులు వైసీపీ నాయకులు కొట్యాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### కొవ్వాడ పంచాయతీని

## మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దే చర్యలు

### – గ్రామ సభలో సర్పంచ్ కోట్ల రఘు




**పూసపాటిరేగ, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** ప్రజల సహకారంతో పంచాయితీని జిల్లాలోని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ కోట్ల రఘు గ్రామ సభలో వివరించారు పంచాయితీ గ్రామ సభ కార్యక్రమం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రఘు మాట్లాడుతూ పంచాయతీలో అన్ని వీధులతో పాటు కొవ్వాడకు అనుసంధానమైన గ్రామాలకు రహదారులను అనుసంధానించిన విషయాన్ని గ్రామ సభలో వివరించారు. పంచాయతీలో అంతంత మాత్రమే నిధులు ఉన్నప్పటికీ పంచాయితీ అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో తన సొంత సొమ్మును రూ.2 కోట్ల వరకు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని వివరించారు. ముఖ్యంగా ప్రత్యేక స్మశాన వాటికలు, సిసి రహదారులు, ఇంటింటి కొళాయిలు ఆర్‌ఓ ప్లాంట్లు తో పాటు పారిశుద్ధ్యనికి సింహభాగం ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## భీమవరం గ్రామంలో తూటి కాడ కషాయం తయారీ



**బాడంగి, అక్టోబర్ 6 (మేజర్ న్యూస్) :** మండలంలోని ముగడ యూనిట్ పరిధిలోని భీమవరం గ్రామంలో డిపిఎం ఆనంద రావు ఆదేశాల మేరకు ఎల్‌వన్ వై.ఈశ్వరరావు ఆధ్వర్యంలో రైతులు తో కలిసి సామూహికంగా దోమపోటు నివారణ కోసం తూటి కాడ కషాయం భీమవరం గ్రామంలో తయారు చేసీ తూటి కాడ కషాయం తయారపై రైతులకు అవగాహన కల్పించారు ఒక ఎకరా పొలానికి 10 కిలోల తూటి కాడ ఆకులు, 15 లీటర్ల నీరు, అర కిలో పశువుల పేడ కలిపి, ఐదు పొంగులు వచ్చే వరకు మరగబెట్టి, ఆ ద్రావణాన్ని 24 గంటలు చల్లారిన తర్వాత వడకట్టి పిచికారి చేయాలి. ఈ కషాయం పిచికారి చేయడం ద్వారా పంటలపై దోమపోటు, పురుగులు తగ్గి అధిక పంట దిగుబడి వస్తుందని ఈశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు గ్రామ సర్పంచ్ చప్ప గౌరమ్మ, రైతులు, ఎల్–1 వై.ఈశ్వరరావు, ఐసిఆర్పీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తతో సంపద సృష్టి అంతా ఒత్తి ట్రాష్!

### – వెల వెల బోతున్న! యస్ డబ్ల్యూ పిసిలు.! – పారిశుద్ధ్య నిర్వహణ ఒట్టి ఫోటోలకే పరిమితం.!

### – సగం మంది గ్రీన్ గార్డులు విధులకు డుమ్మా.!



మెరకముడిదాం అక్టోబరు 6 మేజర్ న్యూస్. మండలం లో పారిశుద్ధ్య నిర్వహణ అనేది ఉత్తి ట్రాష్ గానే మారి పోయింది. పారిశుద్ధ్య నిర్వహణ అనేది గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యతగా, చెబుతున్న అధికారులు ఆ దిశగా చర్యలు అడుగులు వేయడం లేదన్న విమర్శలు గుప్పు మంటున్నాయి. అధికారులు పర్యవేక్షణ లేక ఈ కార్యక్రమాలు ఫోటోలకే పరిమితం అవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఏడాది మే 12 న " ఎక్కడి క్కడి చెత్త అక్కడే ఎత్తితే ఒట్టు" కథనం మేజర్ న్యూస్‌లో ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే.అయినా అధికారులు తీరు మారలేదు. అయితే ఇక్కడి పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా సంపదను సృష్టించడం గ్రామ పంచాయితీల చరిత్రలో నూతన అధ్యాయంగా చెప్పవచ్చు. అయితే అందుకు తగ్గట్టుగా ఆదాయవనరులు పంచాయితీ లకు అందడం లేదన్నది సర్పంచుల వాదన. చెత్తను, చెత్తగా చూడకుండా దాన్ని సద్వినియోగం చేసుకుంటే సంపద అంటున్నారు అధికారులు. ప్రభుత్వ అభిమతం కూడా అదే! దీని కోసం పెద్ద ఎత్తున 2015ు 2018 మధ్య కాలం లో ఘన పదార్థముల నుండి సంపదను సృష్టించి ఆ సంపద ద్వారా గ్రామ పంచాయతీ లు అభివృద్ధి చెందేందుకు అప్పటిలో తెలుగు దేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "సాలిడ్ వెల్డ్ ప్రోసెసింగ్ సెంటర్లు అనగా ఎస్ డబ్ల్యు పి సి" ల పేరుతో పి ఐ డి పి పథకం ద్వారా మంచి కార్యక్రమం చేపట్టింది. షెడ్లు , నేడప్ లు నిర్మాణాలు కొరకు కోట్ల రూపాయలు ను వెచ్చించి నిర్మాణాలు చేపట్టింది. వీటి నిర్మాణాలతో, ఇళ్లల్లో నుంచి తీసుకువెళ్లిన చెత్తను తడి చెత్త, పొడి చెత్త గా వేరు చేసి ఎస్ డబ్ల్యూ పిసిలకు తరలించేందుకు ప్రతీ పంచాయితీ కి "గ్రీన్ అంబాసిడర్లు " పేరుతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించారు. మెరకముడిదాం మండలానికి అప్పట్లో సుమారు 72 మంది గ్రీన్ గార్డుల నియామకం జరిగినట్లు సమాచారం. ప్రతీ రోజూ గ్రామాల లో చెత్త ను తరలించే భాద్యతలను వీరికి అప్పగించారు. దీని వలన పారిశుధ్య నిర్వహణ జరిగి ప్రజల ఆరోగ్య, ఆర్థిక అవసరాలు తీరుతాయని ప్రభుత్వ ఉద్దేశ్యం. అయితే ప్రభుత్వ లక్ష్యం కార్య రూపం దాల్చడం లేదు. మొదట్లో దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించిన మండల అధికారులు ఇప్పుడు ఆ ఊసే పట్టలేదన్న విమర్శలు వస్తున్నాయి. అధికారులు నిర్లక్ష్యం తో, మండలం లో సగానికి సగం మంది గ్రీన్ గార్డులు విధులకు డుమ్మా కొడుతున్నారు. జీతాలు సకాలంలో రాకనో ! లేదా ! అధికారులు పర్యవేక్షణ కొరవడిన కారణంగానో, ఏదైతేనేమి ఈ కార్యక్రమం అభాసు పాలైందన్న విమర్శలు వస్తున్నాయి.. ప్రతి రోజూ పారిశుధ్యం పై స్వచ్ఛత – హీ – సేవ, ఇతరత్రా కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్న అధికారులు ఎస్ డబ్ల్యూ పిసిలపై దృష్టినిసారించక పోవడం తో పలు విమర్శలకు దారి తీస్తోంది. ఇకనైనా గ్రామాల్లో పడకేసిన పారిశుధ్య నిర్వహణను మెరుగు పరచాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి సన్నాహాలు

### ఐసిడిఎస్ పిఓ విజయలక్ష్మి



**బొబ్బిలి, అక్టోబర్ 06: మేజర్ న్యూస్ :** పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాడానికి సన్నాహాలు జరుగుతున్నాయని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జాగాన విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సోమవారం పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా అలజంగి సచివాలయంలో కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ మరియు అభివృద్ధి గురించి తల్లులకు వివరించడమైనది. పిల్లలను వేళకు అంగన్వాడీ సెంటర్స్ కు పంపించే భాద్యత తల్లి తీసుకోవాలి. సిలబస్ ప్రకారం పిల్లలకు చెపుతున్నారా లేదా పిల్లలు ఎంత వరకు నేర్చుకుంటున్నారో తల్లులు పరిశీలించాలి అనే విషయాలు చెప్పటం జరిగినది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ పద్మవతి. మహిళా పోలీసులు ఇద్దరు. ఏఎన్‌ఎంలు, ఆశా అంగన్వాడీ టీచర్స్ నిర్మల, అరుణ, జయలక్ష్మి, శకుంతల, లక్ష్మి తల్లులు పాల్గొన్నారు.మెట్టవలస లో సెక్టార్ సూపర్ వైజర్ శుభలక్ష్మి, టిఆర్ కోలనీ లో సూపర్ వైజర్ ప్రభావతి పాల్గొన్నారు.

## సంగీత కళాశాలకు పూర్వ వైభవం తెస్తాం

### – విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబరు 6, మేజర్ న్యూస్ :** నగరంలో సంగీత కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. కళాశాల పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని, త్వరలో శుభ వార్త వింటారని అన్నారు. సోమవారం సంగీత కళాశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం కళాకారులను సత్కరించి అభినందించారు. కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారని వేదిక ఇన్‌ఛార్జ్‌లు కవిత, జానకమ్మ, నాగలక్ష్మిలను అభినందిస్తూ సత్కరించారు.

## పూసపాటిరేగ పిహెచ్‌సిని వరించిన స్వచ్ఛ ఆంధ్ర బెస్ట్ అవార్డు

**పూసపాటిరేగ, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మరోసారి స్వచ్ఛంద ఉత్తమ పురస్కారం మరోసారి వరించింది. గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఉత్తమ సేవలు అందించిన ప్రాథమిక వైద్య సిబ్బంది తీరును ప్రశంసిస్తూ అనేక పురస్కారాలను దక్కించుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాజాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాల పరిశుభ్రత , బయో మెడికల్ వ్యర్థాలను వర్గీకరించి క్రమంగా డిస్పోజల్ చేయడంలో ఆసుపత్రి అధికార సిబ్బంది చూపిన చొరవకు ఈ అవార్డును జిల్లాలోని పూసపాటిరేగ పిహెచ్సి బెస్ట్ అవార్డు కింద ఎంపికయింది. జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో హెూం శాఖ, ఎమ్మెస్ ఎంఇ మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాసులు చేతుల మీదగా పురస్కారాన్ని వైద్య అధికారులు ప్రమీల రాణి, కృష్ణ చైతన్యలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగార్రాజు కూడా పాల్గొన్నారు.

## గుబాళించిన సాహిత్య సౌరభం-గురుప్రసాద్‌కు ఘన సత్కారం




**విజయనగరం టౌన్ అక్టోబరు 6 (మేజర్ న్యూస్) :** సకల కళలకు సమాహారంగా నిలిచిన విజయనగరంలో సాహిత్య సౌరభం గుబాళించింది. విజయనగరం ఉత్సవాలలో భాగంగా జరిగిన కవి సమ్మేళనం ఆద్యంతం అలరించింది. సుమారు 120 మంది కవులు తమ కవితలను పఠించారు. కవిసమ్మేళనంలో జిల్లా కేంద్రానికి చెందిన రచయిత, తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ తనదైన శైలిలో దేవులపల్లి కృష్ణశాస్త్రిపై కవితా పఠనం గావించారు. ఈ కార్యక్రమంలో గురుప్రసాద్‌ను మహారాజా సంస్కృత కళాశాల ప్రాచార్యులు డాక్టర్ జి జనార్ధన్ నాయుడు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, జిల్లా సహకార సంస్థ అధికారి రమేష్‌కుమార్, స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, డాక్టర్ జక్కు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎగ్ కార్టును ప్రారంభించనున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

## మండలానికి మోడల్‌గా ఒక ఎగ్ కార్టు మంజూరు : ఏపీఎం అప్పల నాయుడు







**గరుగుబిల్లి, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** గుడ్డు...వెరీ గుడ్డు...నూరు శాతం కల్తీలేని...అదే విధంగా అధిక పోషకాలు కలిగిన కోడిగుడ్లు తినడం వల్ల ఆరోగ్యంగా జీవించ వచ్చంటూ నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) విస్తృత ప్రచారం చేపట్టింది. ఈనేపథ్యంలో కోడిగుడ్లు వినియోగం ను పెంచడం ద్వారా ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించడంతో పాటు డ్వాక్రా మహిళలకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ఫ్)తో నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగముగా దాదాపు 50 వేల రూపాయలు విలువ చేసిన ఎగ్ కార్ట్ లను డ్వాక్రా మహిళలకు ఉచి తంగా అందించే విధముగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టింది.

డ్వాక్రా మహిళలకు ఉపాధి అవకా శాలను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఎగ్ కార్ట్ ల వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది.కోడి గుడ్లు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదు డ్వాక్రా మహిళలకు ఆదాయం వస్తుందని చెబుతున్నారు.నిత్యం కోడిగుడ్లు వంటకాలతో పోషకాహార మును అందిస్తూ డ్వాక్రా మహిళలు రోజువారి ఆదాయం పొందేందుకు ఎగ్ కార్ట్ లు దోహదపడతాయి.ఇటీ వల కాలంలో పల్లె, పట్టణము అన్న భేదం లేకుండా ఎక్కడ చూసినా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లే. ఆయా సెంటర్లలో ఎగ్ ఫ్రైడ్ రైస్ ఎగ్ నూడిల్స్ ఎగ్ బజ్జీ ఆమ్లెట్లు వంటివి సర్వ సాధారణ మైపోయాయి.అదే విధంగా దోసెలపై కోడిగుడ్లను ఆమ్లెట్ తదితర వంట కాలు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి.ఒక యూనిట్ విలువ 50 వేల రూపాయలు కాగా ఇందులో 35 వేల రూపాయలు యూనిట్ కాగా, మరో 15 వేల రూపాయలు విలువైన వంట సామాగ్రిని అందించనున్నారు. ఈయూనిట్ ద్వారా వ్యాపారం చేసే డ్వాక్రా మహిళలు నెలకు 20 వేల రూపాయల వరకు ఆదాయం పొందే లా ప్రభుత్వం రూపకల్పన చేసింది.

ప్రతిరోజు విభిన్న రుతులతో గుడ్లు తినే అలవాటును ప్రోత్సహించడం తోపాటు అన్ని రకాల గుడ్డు వంట కాలను ఒకే చోట అందించడం ఎగ్ కార్ట్ ల లక్ష్యం. డ్వాక్రా మహిళలు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకు నేందుకు అవసరమైన రుణ సదుపా యమును కల్పించనున్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి వంటే పథకాల కింద డ్వాక్రా మహిళ లకు అవసరమైన రుణాలను అందిం చనున్నారు.ప్రస్తుతం మండలానికి మోడల్ గా ఒక ఎగ్ కార్ట్ ను మంజూ రు చేసిన నేపథ్యంలో ఈయూనిట్ ను కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంగళవారం ప్రారంభించడం జరుగుతుందని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తెలిపారు.

# మూడేళ్లగా విడో పింఛన్ కోసం ఎదురుచూపులు

## – భర్త చనిపోయి మూడేళ్లు కావస్తున్న అందని పింఛన్ – అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం.! – విడో లేదా వృద్ధాప్య పింఛన్ అయిన మంజూరు చేయాలంటూ వినతి



**మక్కువ, అక్టోబర్ 6, (మేజర్ న్యూస్) :** భర్త చనిపోయి మూడేళ్లు కావస్తున్న వీడో పింఛన్ మంజూరు కాకపోవడంతో ఓ వృద్ధ మహిళ బతుకు భారంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. పార్వతీపురం మంజూరు జిల్లా, మక్కువ మండలం, శంబర గ్రామానికి చెందిన జాడ నారాయణమ్మ వయస్సు 69 ఏళ్లు . ఈమె భర్త మూడేళ్ల కిందట మరణించారు. ఈమె భర్త మరణించి మూడేళ్లు కావస్తున్నా ఈమెకు విడో పింఛన్ ఇంకా మంజూరు కాలేదు. అంతేకాదు ఈమె వయసు ప్రస్తుతం 69 సంవత్సరాలు అయినప్పటికీ వృద్ధాప్య పింఛనైనా మంజూరు కాకపోవడంతో తమ బతుకు భారంగా మారిందని ఈ వృద్ధ మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంది. పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అనేకమార్లు జిల్లా కలెక్టర్ వారి ప్రజా ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని వృద్ధ మహిళ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పింఛన్ మంజూరు కొరకు మక్కువ ఎంపీడీవో కార్యాలయం చుట్టూ అనేకమార్లు తిరిగినప్పటికీ తమ గోడును ఎవరు వినిపించుకోలేదని ఆమె బోరున పిలిపిస్తున్నారు . ఈ నేపథ్యంలో సదరు మహిళ గోడును అధికారులు గుర్తించి ఆమెకు విడో పింఛన్ లేదా వృద్ధాప్య పింఛన్ అయినా మంజూరు చేసే ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రతి ఫిర్యాదును పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ

## – జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ్ రెడ్డి



**పార్వతీపురం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "“ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 07 ఫిర్యాదులు అందాయి.ప్రతీ సోమవారం ఉదయం 10.00 గం., నుండి మధ్యాహ్నం 01.00 గ., వరకు జరిగే “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదాం,ఎస్సై రమేష్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

### కురుపాం గిరిజన గురుకుల పాఠశాలను

# మోడల్ పాఠశాలగాతీర్చిదిద్దుతాం

## విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు







**పార్వతీపురం, కురుపాం, అక్టోబర్ 6 మేజర్ న్యూస్ :** జిల్లాలోని కురుపాం గిరిజన వసతి గృహంలో బాలికలు పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతూ అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం కురుపాం గురుకుల అశ్రమ పాఠశాలను సందర్శించారు. అనంతరం వైద్య,గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థతకు గల కారణాలు గిరిజన సంక్షేమ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చికిత్స పొందుతున్న బాలికలు ఆరోగ్యంగా ఉన్నానని అన్నారు,ఎందువలన వచ్చింది అనే అంశాలను నిర్ధారించేందుకు ప్రత్యేక వైద్య బృందాలను పంపిస్తా మని చెప్పారు. ఇప్పటికే అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించామని మంత్రికి వివరించిన వైద్యులు, బాలికలు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అక్కడినుంచి పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న వైద్యంపై వైద్యులతో మాట్లాడారు. నీటి కాలుష్యం కారణంగా పచ్చకామెర్లు వ్యాధికి అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. నీటీలో బిలురుబిన్ శాతం ఎక్కువ ఉండటం వలనే ఈ పరిస్థితి ఉండవచ్చని తెలిపారు. ఎక్కడ ఎక్కువగా కేసులు వస్తున్నాయో గుర్తించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వైద్య అధికారులతో పాటు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందని మంత్రి అన్నారు. విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో ఫోన్ లో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్యం, వారికి అందుతున్న వైద్యంపై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన మంత్రి. విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# లుంబూరులో గ్రామ సభ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం, లుంబూరు గ్రామంలో స్థానిక రామ మందిరం దగ్గర సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్ గారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ వచ్చే సంవత్స రానికి ఉపాధి పనుల కోసం సుమారు రూ.ఒక కోటి యాభై లక్షల రూపా యలతో అంచనా ఎస్టిమేషన్స్ వేయడం జరిగింది. రైతులకు మేలు పనులను మాత్రమే ముందుగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రోజా రమణి, మాజీ సర్పంచ్ రౌతు స్వామిబాబు, కొండు చిన్నం నాయుడు, వంగపండు దుర్గా రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రౌతు నారాయణ రావు, సచివాలయం సిబ్బంది మరియు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ కార్యక్రమం అమలుకు పుస్తకాలు సిద్ధం

**– అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యం – మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు**

**– మండలంలో 3880 మంది నిరక్షరాస్యులు గుర్తింపు – ఉల్లాస్ కార్యక్రమానికి వాలంటీర్లు నియామకం**

**గరుగుబిల్లి, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** నిరక్షరాస్యులను అక్షరాస్యు లుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆన్ ఇన్ సొసైటీ) రెండవ విడత కార్యక్రమముకు అవసరమైన పాఠ్య పుస్తకాలు మండల వెలుగు కార్యాలయంలో సిద్ధం చేశారు. ఈనేపథ్యంలో మహి ళా సంఘాల సభ్యులతో పాటు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న వేతనదారుల్లో వున్న నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా మార్చా లనే లక్ష్యంతో ప్రభు త్వం ఉల్లాస్ కార్యక్రమమును వయోజన విద్యా శాఖ మరియు రాష్ట్ర ప్రాథమిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వ ర్యంలో కార్యక్రమమును కొనసాగిం చనున్నారు. మహిళా సంఘాల సభ్యులందరికీ చదవడం రాయడం నేర్పించాల నేదే ఉల్లాస్ కార్యక్రమం యొక్క ఉద్దేశం. వయోజన మహిళ లకు చదవడం, రాయడం, నేర్పించ డమే కాకుండా బడి మానివేసిన వారిని సైతం గుర్తించి వారిని నేరుగా ఓపెన్ టెన్త్ మరియు వారి ఆసక్తి మేరకు ఓపెన్ డిగ్రీ చది వించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఉద్దేశం.




ప్రతి పదిమంది నిరక్షరాస్యు లకు ఒక వాలంటీర్ ను నియమిం చారు. వాలంటీర్ల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దను న్నారు. మహిళలకు చదవడం రాయడంతో పాటు ప్రస్తుతం సైబర్ నేరాలు జరుగుతున్న నేపథ్యంలో బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక లావా దేవీలు తదితర అంశాలను నేర్పించనున్నారు. మండలానికి సంబం ధించి మహిళా సంఘాల సభ్యులు మరియు ఉపాధి హామీ పథకంలో పనులు చేపడుతున్న వేతనదారులలో 3880 మంది నిరక్షరాస్యులను ప్రస్తుతం గుర్తించడం జరిగిందని మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పెదిరెడ్ల అప్పల నాయుడు వెల్లడించారు.

ఈమేరకు వెలుగు సిసి లు చందాన తిరుపతిరావు బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణ రావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారిల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల పరిధిలోని వివోఏలు నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందన్నారు. కార్యక్రమం అమలు చేసే ముందుగా వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరుగు తుందన్నారు. వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం పూర్తయిన అనంతరం నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దను న్నారని ఏపిఎం అప్పలనాయుడు తెలిపారు.

## చిత్తశుద్ధితో సమస్యలను పరిష్కరించాలి



**రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సెల్**

**సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కారం కావాలి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి**

**పార్వతీపురం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా రెవిన్యూ క్లినిక్ ఏర్పాటుచేశామని, అవకాశం మేరకు అర్జీదారుని సమక్షంలోనే అక్కడికక్కడే సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారంతో అర్జీదారులు సంతృప్తి చెందాలని, ఆ దిశగా పరిష్కారం ఉండాలని కలెక్టర్ హితవు పలికారుసోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 100 మంది అర్జీదారుల నుంచి వినతులను జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన రెవిన్యూ క్లినిక్ ద్వారా త్వరతగతిన సమస్యలు పరిష్కారం కావాలని తెలిపారు. వీలైనంత వరకు అర్జీదారు సమక్షంలో సమస్య పరిష్కారం అయితే వారు ఆనందపడతారని అన్నారు. అలాగే మిగిలిన సమస్యలు కూడా పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు మన దగ్గరకు వస్తారని, ఆ నమ్మకాన్ని ప్రతి అధికారి నిలబెట్టుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలన్నీ నిర్దేశిత గడువులోగా పరిష్కారం కావాలని, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం చేయడం వలన అర్జీలు పెండింగ్ ఉండబోవని చెప్పారు. పరిష్కారం అయిన వినతుల పట్ల అర్జీదారులు తమ సంతోషాన్ని వ్యక్తపరచాలని, ఆ దిశగా చర్యలు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ రోజు అందిన వినతుల వివరాలుపార్వతీపురం మండలం కొత్తవలస నుంచి సర్వసిద్ధి శ్రీరామమూర్తి అర్జీని అందిస్తూ బోదకాలుతో నడవలేని పరిస్థితిలో ఉన్న తనకు పింఛనును మంజూరుచేయాలని కోరారు గరుగుబిల్లి మండలం సుంకి పంచాయతీలోని కె.రామినాయుడు వలస నుంచి బంకూరు శ్రీనివాసరావు, ఇతర రైతులు దరఖాస్తును కలెక్టరుకు అందిస్తూ సుమారు 50 ఎకరాల వ్యవసాయ భూములకు గత 20 రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, దాన్ని బాగుచేసి విద్యుత్ సరఫరా ఇప్పించాలని అన్నారు. వీరఘట్టం మండలం సింధూనగరం నుంచి గ్రామ ప్రజలు వినతి పత్రాన్ని అందిస్తూ ఎస్.టి సవర తెగ ఉండే ఆ గ్రామానికి సీసీ రహదారి సౌకర్యం కల్పించాలని తెలిపారు. పార్వతీపురం మండలం కొత్తవలస నుంచి సర్వసిద్ధి లక్ష్మి అర్జీ అందజేస్తూ, గత ఐదేళ్లుగా అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న తనకు ఇంటి స్థలాన్ని మంజూరుచేయాలని కోరారు. జిల్లాలోని గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని, శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని పార్వతీపురం నుంచి గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధులు కలెక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి, జిల్లా నీటియాజమాన్య ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డా.టి.కనకదుర్గ, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా.ఎస్.మన్మథరావు, జిల్లా ఉద్యాన వన శాఖాధికారి టి.సంతోష్ కుమార్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి పి.లక్ష్మణరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై.నాగేశ్వరరావు, జిల్లా విద్యా శాఖాధికారి బి.రాజ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎం.బాల సరస్వతి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్




**బొబ్బిలి, అక్టోబర్ 06: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మున్సి పాలిటీని స్వచ్ఛ ఆంధ్రగా ఎంపికైన విషయం తెలిసిందే. ఈమేరకు సోమవారం సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బొబ్బిలి మున్సిపాలిటీ స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డును మున్సిపల్ చైర్మన్ శరత్ కుమార్, కమిషనర్ రామలక్ష్మి అందుకున్నారు.

## తెంటువలస గ్రామ పంచాయతీకి లభించిన అవార్డుకు ఎంపీడీఓకు ప్రత్యేక ధన్యవాదాలు



**బాడంగి, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** తెంటువలస గ్రామ పంచాయతీకి లభించిన ప్రతిష్టాత్మక అవార్డు సాధనలో కీలకపాత్ర పోషించిన గౌరవనీయులైన మండల అభివృద్ధి అధికారి గారికి తెంటువలస గ్రామ పంచా యతీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని పంచాయతీ ప్రతినిధులు సోమవారం ఎంపీడీవోకు తెలిపారు. గ్రామ పంచాయతీకి జిల్లా బెస్ట్ స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్స్ అవార్డు లభించడానికి ఎంపీడీవో మార్గదర్శకత్వం, సలహాలు, మరియు నిరంతర సహకారం ఎంతో మద్దతు కల్పించాయని వారు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సేవా కార్యక్రమాల అమలులో ఆయన చూపిన నిబద్ధత గ్రామానికి ఈ గౌరవాన్ని తెచ్చిపెట్టిందని పేర్కొన్నారు.

## గరుగుబిల్లి గ్రామైక్య సంఘంకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

**అవార్డు అందజేసిన మంత్రి సంధ్యారాణి, ప్రభుత్వ విప్ జగదీశ్వరి**



**గరుగుబిల్లి, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** వెలుగు ఆధ్వర్యంలో నిర్వ హించిన స్వచ్ఛత కార్యక్రమాల్లో చక్కని ప్రతిభ కనబరిచిన గరుగు బిల్లి గ్రామైక్య సంఘముకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డును సోమవారం రాష్ట్ర గిరిజన సంక్షేమము మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి, కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డిలు స్వచ్ఛ ఆంధ్ర అవా ర్డును ప్రధానం చేశారు. ఈసందర్భం గా మండల వెలుగు ఏపిఎం పెదరెడ్ల అప్పలనాయుడు,గరుగుబిల్లి వివోఏ ఇజ్జురోతు గౌరీలు రాష్ట్ర గిరిజన సంక్షేమము మరియు స్త్రీ శిశు సంక్షే మ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి, కురుపాం నియోజ కవర్గ%శీ% శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకున్నారు. వివిధ కేటగిరీలలో స్వచ్ఛత కార్యక్రమాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన మున్సి పాలిటీలకు కేంద్రం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల తరహాలో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అందజేయడం జరిగింది. మండల వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు,సి సిలు చందాన తిరుపతిరావు బొంగు రామి నాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్ర మోహన్, కోటిపల్లి మరియదాసు, కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారిల ఆధ్వర్యం లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్య క్రమంలో భాగంగా కార్యక్రమం విజయవంతంకు మరియు ప్రజలకు అవగా హన కల్పించేందుకు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించడంతో పాటు కార్యక్రమం యొక్క ఆవశ్యక తను తెలియజేశారు. అదే విధముగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాల్లో మండ మండల వెలుగు కార్యాలయం పనిచేస్తున్న సిబ్బందితోపాటు 25 గ్రామ పంచా యతీల పరిధిలోని వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు చురుగ్గా పాల్గొనడం జరుగుతోంది. ఈనేపథ్యంలో గరుగుబిల్లి గ్రామైక్య సంఘంకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు దక్కింది. గరుగుబిల్లి గ్రామైక్య సంఘం కు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఓఎస్ఆర్‌పై సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం

**శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీవో జి పైడితల్లి**

**పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించాలి : ఎంపీడీవో పైడితల్లి**



**గరుగుబిల్లి, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల అభి వృద్ధిపై నిర్వహిస్తున్న శిక్షణా కార్య క్రమమును సద్వినియోగం చేసు కోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో గ్రామపంచాయతీ సర్పంచులు గ్రామ పంచాయతీ కార్యదర్శుల తోపాటు సచివాలయ ఇంజనీరింగ్ అసి స్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు ఓన్ సోర్సెస్ రెవిన్యూ (ఓ ఎస్ ఆర్) సోమవారం శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు.

ఈశిక్షణా కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఓఆర్ఎస్ పై శిక్షణ కార్యక్రమమును రెండు రోజులపాటు మండల పరిష త్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈమేరకు పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి కోరారు. ఈశిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు బంటు అప్పారావు, తిరుపతి భాస్కరరావు, సూరు శ్రీను వాసరావు, మరిశర్ల భార్గవ్, రంభ శశిభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ఆలోచనతో ఆకలి తీర్చిన
# రమణ సాహూ

**- పుట్టినరోజు సందర్భంగా అన్నదానం**



**నరసన్నపేట, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట లైన్స్ క్లబ్ మిలీనియం ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ రమణ సాహూ పుట్టినరోజు సందర్భంగా సోమవారం సంతలో నిరుపేదలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సంతలోని కార్మికులకు చిన్న వ్యాపారులకు పేదలకు ఆకలి తీర్చే కార్యక్రమం నిర్వహించిన జోన్ చైర్ పర్సన్ రమణ సాహూను పలువురు అభినందించారు. వినూత్న ఆలోచనతో పేదవాళ్ళ ఆకలి తీర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం పలువురుని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు తంగుడు రత్నాజీ, ట్రెజరర్ కాసిన రమేష్, కలివరపు శ్రీధర్ బోయిన బాలకృష్ణ , రామన్న గుప్తా పైడిశెట్టి జయరాం క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనం ప్రారంభించిన
# సర్పంచ్ సునీత

**డుంబ్రిగుడ, అక్టోబర్ 06, మేజర్‌న్యూస్:** మండలంలోని గసభ పంచాయితీ గసభ గ్రామంలో నాలుగు లక్షల నిధులతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని పంచాయితీ సర్పంచ్ సునీత సోమవారం పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించి నూతన పాఠశాల భవనం నిర్మాణం చేశామని చెప్పారు. గ్రామ సౌకర్యం కొరకు త్రాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులకు నిధులు కేటాయించామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, వార్డు సభ్యులు సత్యనారాయణ, సీతమ్మ, కృష్ణ, గోపాల్, రాజ్ కుమార్, పిసా అధ్యక్షులు, కార్యదర్శులు, కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నానికి రేడియంట్ డైమండ్ అనుభవాన్ని తీసుకువస్తున్న జోస్ అలుక్కాస్

**విశాఖపట్నం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** భారతదేశంలో నాణ్యత, ఆవిష్కరణ మరియు ఆధునిక ఆభరణాల విషయంలో విశ్వసనీయత గల జోస్ అలుక్కాస్, అక్టోబర్ 4 నుండి 26 వరకు విశాఖపట్నంలోని అసిల్మెట్టలోని సంపత్ వినాయక ఆలయంలో ప్రపంచ స్థాయి వజ్రాల ప్రదర్శన 'సిగ్నేచర్ జ్యువెల్లరీ షో' ను ఆహ్వానిస్తున్నారు. జోస్ అలుక్కాస్ సిగ్నేచర్ జ్యువెల్లరీ షోలో, ప్రత్యేక సమకాలీన డిజైన్లలో సహజ వజ్రాల అద్భుతమైన సేకరణను ప్రదర్శించబడుతుంది. ఈ ప్రదర్శనలో వజ్ర ఆభరణాలలో సరికొత్త ఆవిష్కరణలు హైలైట్ చేయబడ్డాయి %-% చక్కగా రూపకల్పన చేసిన నెక్లెస్లు, స్టాండ్-అవుట్ చెవిపోగులు, మరియు ప్రత్యేకమైన పెళ్లి బృందాలు. మొట్టమొదటిసారిగా, ప్రత్యేక కళాత్మక నమూనాలు ప్రదర్శన కోసం ఉంచబడ్డాయి మరియు కొలెక్టర్లు మరియు ఆభరణాల ఔత్సాహికుల కోసం అందుబాటులో ఉన్నాయి. వ్యక్తిగతీకరణ సేవలు కూడా అందించబడతాయి, ప్రతి భాగాన్ని వ్యక్తిగత అభిరుచులు మరియు శైలి ప్రాధాన్యతలకు అనుగుణంగా అనుకూలీకరించడానికి అవకాశం కల్పిస్తుంది. మిస్టర్. జాన్ అలుక్కాస్, మేనేజింగ్ డైరెక్టర్, జోస్ అలుక్కాస్ ఇలా అన్నారు, "మా సిగ్నేచర్ డైమండ్ షోను విశాఖపట్నానికి తీసుకురావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ నగరం ఖచ్చితత్వం, క్లాసిక్ శు



ద్ధీకరణ మరియు నైపుణ్యాన్ని విలువైనదిగా భావిస్తుంది. ఈ ప్రత్యేక సేకరణ సంప్రదాయ రూపకల్పనను సమకాలీన శైలితో మిళితం చేస్తూ, ప్రతి ఆభరణాల అభిమానికి ప్రత్యేక అనుభవాన్ని అందిస్తుంది. ఆకర్షణీయమైన ఆఫర్లు మరియు ప్రత్యేక ప్రశంసలతో, ప్రతి సందర్శకునికి చిరస్మరణీయమైన, విలువైన అనుభవాన్ని సృష్టించడానికి మేము ఎదురుచూస్తున్నాము."

## త్రో బాల్ పోటీలలో శ్రీ సత్య సాయి విద్యా విహార్ విద్యార్థులు ప్రతిభ



**పలాస, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** జిల్లాస్థాయి త్రోబాల్ పోటీలలో పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో సోమవారం జరిగిన జిల్లాస్థాయి త్రో బాల్ పోటీ లో శ్రీ సత్యసాయి విద్యా విహార్ విద్యార్థులు అండర్ 17 విభాగంలో ముగ్గురు విద్యార్థులు ఎస్.గౌతమ్,జి దీక్షిత్,పి.కిరణ్మయి ల తో పాటుగా అండర్ 14 విభాగంలో టి.సుజిత,ఎస్ లోహిత్,జి వరుణ్,బి చరిస్మా,ఎ.జయశ్రీ లు స్కూల్ పిఈటిలు కిరణ్,గురునాథ్ ల శిక్షణలో అద్భుతమైన ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా ఎంపిక అయిన విద్యార్థులకు మరియు కోచ్ లకు శ్రీ సత్యసాయి సేవాసంస్థలు రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు,జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు,జోనల్ కన్వీనర్ బైరాగి మాస్టర్,ట్రస్ట్ చైర్మన్ మల్లా.రామేశ్వరరావు,ఉపాధ్యక్షులు తాలాసు శ్రీనివాస్,ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి అభినందనలు తెలిపారు.

## నగరంపల్లి హైస్కూల్ లో జిఎస్టీ 2.0 పై అవగాహన సదస్సు

**పలాస, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సూపర్ జిఎస్టీ 2.0 (వస్తు సేవల పన్ను) పై సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ అనే అంశం పైన వ్యాసరచన,వక్తృత్వ,చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.అనంతరం ఇదే అంశంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలగాన హేమరావు ఆధ్వర్యంలో జరగగా పీఎంసీ చైర్మన్ బి. లక్ష్మీపతి,ఉపాధ్యాయ సిబ్బంది కె.రమణ,టి. ఎర్రన్న,పి.సోమేశ్వరరావు,కొయ్యల శ్రీనివాస రావు,సీహెచ్.ఉమారావు,వై.కాళిదాసు,ఎం. అప్పలస్వామి, ఆర్.ఇంద్ర సేనరావు, ఎన్.గౌరు నాయుడు,జి విశ్వనాథం,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**పోలాకి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** పోలాకి మండలంలోని కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 - 03 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ హోదాలలో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి వారి చిన్న నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేర్చిన నాటి గురువులకు పాద పూజ చేసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. వర్షం పడితే విద్యార్థులు భోజనం చేయడానికి ఇబ్బంది పడుతున్నారని ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, ఉపాధ్యాయులు లక్ష్మణరావు, బాడాన రాజు ద్వారా తెలుసుకున్న పూర్వ విద్యార్థులు పెద్ద మనసుతో రెండు లక్షల రూపాయిల భారీ విరాళంతో తమ ఉదారత చాటుకున్నారు. ఈ మొత్తం తో అన్ని హంగులతో పాఠశాలలో బోజన శాల నిర్మిస్తామని ప్రకటించి బడి రుణం తీర్చుకున్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల చరిత్రలోనే రెండు వందల మందికి పైగా విద్యార్థులు కలిగిన అతి పెద్ద 10వ తరగతి బ్యాచ్ గా రికార్డు సృష్టించిన ఈ 2002 - 03 బ్యాచ్ పాఠశాల అభివృద్ధిలో సైతం పెద్దమనసు తో ముందుకు రావడం హర్షణీయం అని ఉపాధ్యాయులు ప్రశంసించారు. కాసేపు అందరూ తమ వయస్సు,హోదా మరిచి ఆటపాటలతో అలరించడం ఆకట్టుకున్నాయి. పూర్వ విద్యార్థుల ప్రతినిధులు బెండి నాగ రాజు, సనపల అరవింద్, దాసరి పురుషోత్తమ్ , సనపల అప్పల స్వామి బాబు, బుజ్జి అధ్వర్యంలో జరిగిన



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, విద్యా కమిటీ చైర్మన్ చింతాడ గున్నమ్మ, ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణ రావు, బాడాన రాజు, చింతాడ దిలీప్ కుమార్,నాటి గురువులు మల్లేశ్వర రావు, రాజారావు, సోమేశ్వర రావు, సత్యప్రభ, ప్రసాద రావు, రామారావు, సత్యం, గణపతి రావు, అర్జునుడు, మెట్ట రామారావు, వైకుంఠ రావు, గోవింద బాబా, శ్రీనివాస శర్మ, సాలిన రమేష్, నాగభూషణ రావు, జితేంద్ర, శ్రీనివాస్,సత్యనారాయణ, గిరి, రామ్ కుమార్, చంద్రయ్య, ఆనంద్, గోపి, కుర్మారావు, అప్పల నరసింహం, పూర్వ విద్యార్థులు అరవింద్, నాగ రాజు, అప్పలస్వామి బాబు, పురుషోత్తం, పూర్ణ, బుజ్జి, నారాయణ, రామారావు, తిరుపతి, ఆదినారాయణ, భారతి, శ్యామల, గోపమ్మ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో హరిశ్చంద్రపురం విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపిక



**కోటబొమ్మాళి, అక్టోబరు 6, మేజర్‌న్యూస్:** మండలం హరిశ్చంద్రపురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కరాటే విభాగంలో కె. శ్యాముకుమార్ (అండర్ 14), నెట్బాల్ విభాగంలో (అండర్ 19) కేటగిరిలో ఎస్. లక్ష్మణ, కె. పార్థసారధి, అండర్ 17 కేటగిరిలో జి. షణ్ముఖ, ఎం. హరికృష్ణ, అండర్ 14 కేటగిరిలో వి. జగదీష్, కె.రవ Jణ, ఎం. యేగశ్వరరావులు శ్రీకాకుళం జిల్లా జట్టుకి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూక లక్ష్మణరావు సోమవారం తెలిపారు. ఆదివారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం, శ్రీకాకుళం శ్రీచైతన్య స్కూల్ గేమ్స్ పెఢరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే, నెట్బాల్ పోటీలలో ఈ విద్యార్థులు విజయం సాధిం చారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను, ఉపాధ్యాయులు దేవాది నాగరాజును పాఠశాల ప్రదానోపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**– వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఎం.ప్రభావతి**

**శ్రీకాకుళం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** భారతదేశంలో పుట్టిన వాకర్స్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా విస్తరించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుందని ఈ సంస్థలో ప్రతిష్టత్మకమైన మహాత్మా గాంధీ ఫెలోషిప్‌లో వివిధ రంగాల ప్రముఖులు చేరాలని వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి పిలుపునిచ్చారు. వాకర్స్ ఇంటర్నేషనల్ 102 గవర్నర్ కొంక్యాన మురళీధర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ ఫెలోషిప్‌లో చేరిన వివిధ రంగాల ప్రముఖులను నగరంలోని కెమిస్ట్ భవనంలో ఆదివారం రాత్రి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి సమాజం నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ 201 గవర్నర్ గుంటూరి రామరాజు, 302 గవర్నర్ రావెళ్ల మాధవ నాయుడు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు డాక్టర్ పైడి సింధూర, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ హారిక ప్రసాద్, జిల్లా చైర్మన్ నటుకుల మోహన్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ బి.శ్రీనివాస పట్నాయక్, వాకర్స్ పూర్వ గవర్నర్ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, జెసిఐ కార్యదర్శి తమ్మినేని ఉషారాణి, వాకర్స్ 102 కార్యదర్శి సుగంధం సంజీవరావు, కోశాధికారి చదువుల బసవరాజు, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు కొంక్యాన వేణుగోపాల్, నల్లి ఆశా దీపిక, పాండ్రంకి మురళీకృష్ణ, పొట్నూరు నాగేశ్వరరావు, పంచాది నారాయణమూర్తి, సకలాభక్తుల గోవిందరావు, కోరాడ విశ్వనాథం, రవ్వ నారాయణరావు, డాక్టర్ రమేష్‌చంద్ర సాహు తదితరులు పాల్గొన్నారు.



### కొంక్యాన గోవిందరాజులు ట్రస్టు ఆర్.ఓ.ప్లాంట్ వితరణ

కొంక్యాన గోవిందరాజులు ఛారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి అన్నారు. గోవిందరాజులు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొంక్యాన మురళీధర్ ఆధ్వర్యంలో నగరంలోని మదర్ థెరిసా హోమ్‌లో రూ.60వేల విలువైన ఆర్.ఓ.వాటర్ ప్లాంట్‌ను ప్రభావతి ప్రారంభించారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు నివాసం ఉంటున్న మదర్ థెరిసా హోమ్‌లో నిరంతరం ఆహార పదార్థాలు అందజేయడంతో పాటు వాటర్ ప్లాంట్ ను అందించిన ట్రస్ట్ సభ్యులకు ప్రభావతి అభినందించారు. భవిష్యత్తులో ఈ ట్రస్ట్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కొంక్యాన ట్రస్ట్ చైర్మన్, వాకర్స్ ఇంటర్నేషనల్ 102 గవర్నర్ మురళీధర్ నేతృత్వంలో మదర్ థెరిసా హోంలో ఉన్న వృద్ధులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కొంక్యాన శివశంకర్, కొంక్యాన కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తే డిజిటల్ బుక్ లో ఫిర్యాదు నమోదు చేయవచ్చు...

**– నియోజకవర్గ యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య**



**నరసన్నపేట/ జలమూరు అక్టోబర్ 6 మేజర్ న్యూస్ :**జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యకర్తలతో కృష్ణ చైతన్య కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య , ముందుగా శ్రీముఖలింగ మధుకరేశ్వర స్వామి దర్శనం చేసుకుని అనంతరం శ్రీముఖలింగం లో శ్రీముఖలింగం – కరకవలస క్లస్టర్ అలాగే పెద్ద దూగాం లో పెద్ద దూగాం – చిన్న దూగాం గ్రామ కమిటీ సభ్యులు తో సమావేశాన్ని నిర్వహించారు. కార్యకర్తల సంక్షేమానికే డిజిటల్ బుక్ ఏర్పాటు, కూటమి పాలనలో కార్యకర్తలపై జరుగుతున్న దాడులకు రానున్న జగనన్న సంక్షేమ రాజ్యంలో ప్రతి చర్యలు తప్పవని అన్నారు. వైసీపీ కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాలు, నష్టాలపై కార్యకర్త నేరుగా తన చరవాణి ద్వారా ఫోటోలు తో సహా అప్లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని, డిజిటల్ బుక్ లో నమోదైన ప్రతి ఫిర్యాదు పై పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి స్పందిస్తారన్నారు. టిడిపి నాయకులు, అధికారులు, పోలీసులు వైయస్సార్సీపి కార్యకర్తలకు కలిగిస్తున్న ఇబ్బందులపై అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్మోహన్ రెడ్డి చర్యలు ప్రారంభిస్తారని డిజిటల్ బుక్ అందుకే రూపకల్పన చేయడం జరిగిందని కృష్ణ చైతన్య కార్యకర్తలకు వివరించారు. కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తామన్నారు, గతంలో జరిగిన పొరపాటు జరగకుండా కార్యకర్తల అనుకూల పాలన కొనసాగుతుందని, సంక్షేమము అభివృద్ధి జగనన్నకే సాధ్యమని, రాబోయే జగనన్న పాలనకు రాష్ట్ర అభివృద్ధికి మనమందరము కలిసి పని చేద్దామని చైతన్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బగ్గు రామకృష్ణ , జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్ , నియోజకవర్గ ఆర్టిఐ అధ్యక్షులు చింతాడ వెంకటరమణ , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గురుగుబెల్లి వెంకట రమణ, నియోజకవర్గ వాలంటరీ విభాగం అధ్యక్షులు కరణం గణపతి రావు , మండల బూత్ కమిటీ అధ్యక్షులు పైడి విటల్ రావు , మండల యూత్ అధ్యక్షులు జుత్తు నేతాజీ , మండల ఉపాధ్యక్షులు బసవ వెంకటరమణ , పాగోటి రాజప్ప నాయుడు, సర్పంచులు తర్ర మాధవి భాస్కరరావు , ఎంపీటీసీలు వెలమల అసిరి నాయుడు, మెండ కృష్ణారావు, పొన్నాడ విజయ్ కుమార్ , వాన నగేష్, తర్ర జీవరత్నం, సిపాన మోహన్ పొన్నాన ముసలి నాయుడు ముకళ్ళ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

**అరకులోయ, అక్టోబర్ 6, మేజర్ న్యూస్:** అఖిల భారత ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అరకు తాలూకా యూనిట్ నూతన కార్యవర్గం ఎట్టకేలకు ఏర్పాటు అయింది.అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా సంఘ అధ్యక్షుడు అప్పారావు ఎన్నికలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ గిరిజన ఉద్యోగుల సంఘం భవనంలో ఈనెల 5వ తేదీ ఆదివారం అరకు తాలుకా యూనిట్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో ఏడు నామినేషన్లు మాత్రమే ఎన్నికల అధికారుల చేతికి అందడంతో ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగులు సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సుమారు రెండేళ్ల తర్వాత నూతన కార్యవర్గం ఏర్పాటు కావడంతో పలు ప్రభుత్వ శాఖల నాల్గవ తరగతి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.అఖిల భారత నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అరకు తాలూకా యూనిట్ అధ్యక్షుడుగా కె.బాబురావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి.గంగమ్మ,కె.సొన్ను,ప్రధాన కార్యదర్శిగా టి.కార్తీక్, సంయుక్త కార్యదర్శులుగా రంజిత్,కె.సింహాద్రి, కోశాధికారిగా కె.పండులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా అల్లూరి జిల్లా నాయకులు జి.శ్రీనివాసరావు, వెంకటరమణ వ్యవహరించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కె.బాబురావు, ప్రధాన కార్యదర్శి టి.కార్తీక్, కోశాధికారి కె.పండు విలేకరులతో సోమవారం మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.కొద్ది రోజుల తర్వాత నూతన కార్యవర్గాన్ని సమావేశపరిచి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కార్యచరణ పథకాన్ని రూపొందిస్తామని వారు చెప్పారు.సమస్యల పరిష్కారానికి పూర్వపు కార్యవర్గ సభ్యులు సహకరించాలని కోరారు.



# బాధితులకు సియం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**కొత్తూరు, అక్టోబర్ 06, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీ యన్ యన్ కాలనీ కి చెందిన పతివాడ లక్ష్మీకాంతం కు 2.40 లక్షలు,పత్రి ఉమా మహేశ్వర రావు కు 1.50 లక్షలు రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే గోవిందరావు బాదితులకు అందజేశారు. లక్ష్మీ కాంతం బాత్ రూమ్ లో పడిపోగా తలకు తీవ్ర గాయంతో బాధ పడుతుండగా హైదరాబాద్, బెంగళూరు లో చికిత్స పొందారు. అదేవిధంగా పత్రి ఉమామహేశ్వరరావు యాక్సిడెంట్ జరగ్గా చికిత్స కోసం నానా ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రతిపాదనలు పంపించారు. వీరిద్దరికీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ,ముగితి కృష్ణా రావు, కర్లెమ్మ సర్పంచ్ యల్ భగవాన్ దాసు, ఎద్దు శ్రీనివాసరావు , చోడవరపు రాము తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడికి జీవిత ఖైదు విధించిన చోడవరం ADJ కోర్టు

**అనంతగిరి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** చోడవరంలోని 9వ ADJ కోర్టులో ఆనంతగిరి పోలీస్ స్టేషన్ లోని SC 264/17, Cr.No 12/17 U/s 302 IPC లో తీర్పు వెలువడింది. నిందితుడు పేరు : కాంట సూరి బాబు s/o లేట్ గంగులు, వయస్సు 41 సంవత్సరాలు, ST/వాల్మీకి, ట్రాక్టర్ & ఆటో డ్రైవర్, కాశీపట్నం గ్రామం మరియు పంచాయతీ, అనంతగిరి మండలం. 235(ll) CrPC సెక్షన్ ప్రకారం జీవిత ఖైదు మరియు 10,000 రూపాయల జరిమానా, జరిమానా చెల్లించకపోతే మరో రెండు నెలలు సాధారణ జైలు శిక్ష.

### కేసు యొక్క సంక్షిప్త వాస్తవాలు:

మృతుల పేరు కొర్లపు లక్ష్మి, వయస్సు-42 సంవత్సరాలు, కాశీపట్నం గ్రామం అనంతగిరి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా. ఫిర్యాదుదారుడు 02-04-2017న రాత్రి 20.00 గంటలకు అనంతగిరి (మండలం) కాశీపట్నం (గ్రామం) లోని కొట్టారి సింహాచ్లమ ఇంటికి వచ్చానని, అప్పారావుతో ఉన్న అతని బంధువు మరణించిన కొర్లపు లక్ష్మి అక్కడికి వచ్చి తన భర్త అదే రోజు ఉదయం 7.30 గంటలకు హైదరాబాద్ వెళ్ళాడని అతనికి తెలియజేశాడని, ఆమె గ్రామస్థుడు కాంట సూరిబాబు ఆమె ఇంటికి వచ్చి తన కోరిక తీర్చుకోవడానికి వేధిస్తున్నాడని, చాలా కాలంగా అతను అదే విధంగా వేధిస్తున్నాడని, ఇంతలో కాంట సూరిబాబు కత్తితో వారి వద్దకు వచ్చి ఆమె కడుపుపై పొడిచాడని, ఆమె కింద పడిపోవడంతో సూరిబాబు కత్తితో పారిపోయాడని, మహేష్ మరియు మరికొందరిని రాము ఆటోలో ఎస్.కోటలోని ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యలో ఆమె గాయాలతో మరణించింద ని, మృతదేహాన్ని ఆమె ఇంటికి తరలించారని, మృతదేహాన్ని ఆమె ఇంటి ముందు ఉంచారని ఫిర్యాదు చేశారు. మొదటి FIR 03.04.2017 జతీ.చీశీ 12/2017 ఖ/o 302 IPC ఆఫ్ ఆనంతగిరి PSలో కేసు నమోదు చేయబడింది. తరువాత కేసును U/s 302 IPC మరియు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, S.సింహాద్రి నాయుడు దర్యాప్తు చేసారు. ఈ కేసులో చార్జిషీట్‌ను ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జు.వెంకునాయుడు ఛార్జ్ షీట్ ద్వారా దాఖలు చేశారు, ఛార్జిషీట్‌లో 24మంది సాక్షులను చూపిస్తూ, విచారణ 25-11-24 (to) 28-11-24 నుండి సాక్షుల పరీక్ష 19-12-24 (to) 25-09-25 నుండి వాదనలు కాల్ సార్. 24-09-24 నుండి 25-4-25 వరకు 9వ ADJ కోర్టు చోడవరంలో విచారణ జరిగింది. ఈ కేసులో 9వ ADJ M.హరి నారాయణ నిందితుడిని దోషిగా నిర్ధారించి తీర్పు ప్రకటించారని పై కేసులో ముఖ్యంగా కేసు యొక్క ట్రయల్ సమయంలో సాక్షులందరినీ సకాలంలో కోర్టుకు ప్రవేశ పెట్టుటకు చాలా బాగా సహకరించిన ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్ .హిమగిరి ని, ఆనంతగిరి SI డి. శ్రీనివాస్ రావు ని, మరియు కోర్టు మానిటరింగ్ G సూరి మరియు CMS B. రవి కుమార్ సిబ్బందిని అల్లూరు జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ అభినందించినారు.

## హక్కుల సాధనకు కార్మిక వర్గం ఐక్యం కావాలి



**అరకులోయ, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఐక్యం కావాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్.నరసింగరావు పిలుపునిచ్చారు.అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు రెండో మహాసభలను పురస్కరించుకుని స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియం ఎదుట సోమవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అన్ని శాఖల కార్మికులు ఒక తాటిపైకి వచ్చిన నాడే హక్కుల సాధన సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఐక్యమత్యమే మహాబలం అన్న చందాన కార్మిక లోకం సంఘటితమై పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు. హక్కులను సాధించుకోవడం కోసం నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. కార్మికులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలు పరిష్కరించాలని పదేపదే గొంతెత్తి గగ్గోలు పెడుతున్న పాలకులు, అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు.కార్మికులకు కార్మిక చట్ట ప్రకారంగా వేతనాలు చెల్లించాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని,గిరిజన ప్రాంతంలో శతశాతం ఉద్యోగ రిజర్వేషన్ జీవో నెంబర్3ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వ యంత్రాంగం స్పందించడం లేదని ఆయన ఆరోపించారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో అతిపెద్ద కార్మిక సంఘంగా ఉన్న సిఐటియు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అల్లూరి జిల్లాలో కార్మిక ఉద్యమానికి సిఐటియు రెండో మహాసభలు ఒక మైలురాయిగా,వేదికగా నిలవాలన్న ఉద్దేశంతో అరకు లోయలో ప్రతిష్టాత్మక సిఐటియు రెండో మహాసభలను నిర్వహిస్తున్నట్టు కామ్రేడ్ సిహెచ్.నరసింగరావు తెలిపారు.అంతకుముందు సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా,అరకు లోయ మండల కమిటీలు పెద్ద ఎత్తున ప్రదర్శనలు చేపట్టాయి. స్థానిక ఐఓసీ పెట్రోల్ బంకు వద్ద ప్రారంభమైన ప్రదర్శన ప్రధాన రహదారి మీదుగా గిరిజన సంస్కృతి మ్యూజియం వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో అనంతగిరి జెడ్పిటిసి దీసరి. గంగరాజు,సిఐటియు సీనియర్ నాయకులు వి. ఉమామహేశ్వరరావు, హెచ్.బి.పోతురాజు,భగత్ రామ్,బాలకృష్ణ,రాజు,అల్లూరి జిల్లా అంగన్వాడి అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు దురియా.నాగమ్మ,టోకూరు పంచాయతీ సర్పంచ్, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు,ఆశా కార్యకర్తలు,గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు,గిరిజన సంస్కృతి మ్యూజియం, పద్మాపురం,కొత్తవలస ఉద్యానవన కేంద్రాల కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్థిక క్రమ శిక్షణరాహిత్యాన్ని సిప్ తో అధికమించండి

### -ఎస్బీఐ ఎంఎఫ్ అవగాహన సదస్సులో వక్తలు

**విశాఖపట్నం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ఆర్థిక అలసత్వాన్ని, క్రమశిక్షణారహిత్యాన్ని అధిగమిస్తూ ఆర్థిక క్రమశిక్షణతో శక్తిమంతమైన ఎస్ ఐ పీ (క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి ప్రణాళిక) తో ముందుకు సాగాల్సిందిగా ఆర్థిక రంగానికి చెందిన పలువురు నిపుణులు వ్యాఖ్యానించారు. ఎస్బిఐ మ్యూచువల్ ఫండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెట్టుబడుల అవగాహన సదస్సు లో వారు మాట్లాడుతూ స్థిరత్వం, క్రమశిక్షణతో ఎస్ఐపి చేయాలన్నారు. వాయిదాలు వేయడం, అత్యవసర నిధి లేకపోవడం, ఆవేశపూరిత ఖర్చులు, బడ్జెటింగ్ లేకపోవడం , అప్పుల ఊబి, స్వల్పకాలిక ఆలోచన, ద్రవ్యోల్బణాన్ని పట్టించుకోకపోవడం, పన్నుల చికాకు, ఒకే సంపద శ్రేణిపై అధికంగా ఆధారపడటం, లక్ష్యం లేని ప్రణాళిక %-% లక్ష్యం లేని పెట్టుబడి అనేవి ఆర్థిక క్రమశిక్షనారాహిత్యాన్ని పెంచుతాయని చెప్పారు.స్పష్టమైన లక్ష్యాలు లేకుండా పెట్టుబడి పెట్టబడమన్నది దిక్సూచీ లేకుండా సముద్రంలో ప్రయాణం చేయడంలాంటిదని పెట్టుబడులకు దిశ, దశ కోసం స్వల్ప, మధ్యకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలు నిర్వచించుకోండి అని సూచించారు.

SBI MUTUAL FUND
A PARTNER FOR LIFE

## ఊడికలపాడులో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**కోటబొమ్మాళి, అక్టోబరు 6, మేజర్‌న్యూస్:** సోమవారం మండలం లోగల ఊడికలపాడు శ్రీరామక్షేత్రంలో భగవద్గీత ప్రచారకర్త సనపల కరుణ కుమార్ గ్రామస్థులతో కలిసి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శమని అన్నారు. కుటుంబ పోషణ కోసం వేటగాడుగా ఉన్న వాల్మీకి దొంగగా మారి దారి దోపిడాలు చేశారని, ఆ తర్వాత నారద మహాముని దివ్యోపదేశంతో కొన్ని సంవత్సరాలుగా ధ్యానంలో ఉన్నారన్నారు. ఆ తర్వాత రామాయణ కావ్యాన్ని రచించారని ఆయన తెలిపారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించింది వాల్మీకి మహర్షియని ఆయన గుర్తుచేశారు. వాల్మీకి మహర్షి జీవితం మానవులకు ఆదర్శప్రాయమని, ఆయన జీవితాన్ని ముందు తరాలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమంతు వెంకటరావు, మెండ తిరుపతిరావు, సనపల రవణమ్మ, కె. సత్యన్నారాయణ, హనుమంతు మాధవరావు, సనపల విష్ణుమూర్తి, నేతింటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## గౌరమ్మ సిరిసంపదలతో చూడమ్మా



**కోటబొమ్మాళి, అక్టోబరు 6, మేజర్‌న్యూస్:** సోమవారం గౌరీ పౌర్ణమి లేదా జ్యేష్ఠగౌరీ వ్రతం సందర్భంగా మండలంలో ఊరూరా పార్వతీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు పూజించారు. ఈ గౌరీ పండుగ జ్యేష్ఠ మాసంలో వస్తుంది కాబట్టి వివాహమైన స్త్రీలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో, భర్త, కుటుంబ శ్రేయస్సు కోసం పూజలు చేస్తారు. దీనికి సంబంధించిన పౌరాణిక కథనం ప్రకారం, పార్వతీదేవి తన పుట్టింటికి వచ్చి, భక్తులకు ఆశీర్వాదాలు అందించి, ఆనందాన్ని, సమృద్ధిని కలిగిస్తుంది. ఈ పూజ పౌర్ణమి రోజున పవిత్ర కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యకలాపాలు నిర్వహించడం శుభప్రదంగా భావిస్తారు. ఈ సమయంలో చంద్రుడు పూర్తిగా ప్రకాశిస్తూ ఉంటాడు, ఇది సకారాత్మక శక్తిని సూచిస్తుంది.

## ఇస్త్రీ ప్రాజెక్ట్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వీధి విక్రేతలకు ఉద్యమ్ వ్యాపార్



**విశాఖపట్నం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ఉద్యమ్ వ్యాపార్ ఒక ముఖ్యమైన కీలకమైన మైలురాయిని దాటిందని, ది ఇస్త్రీ ప్రాజెక్ట్ ద్వారా, భారతదేశంలో ఉన్న ఇస్త్రీ విక్రేతలు సెప్టెంబర్ 2025 నాటికి రూ. 100 కోట్ల ఆదాయాన్ని సముపార్జించేలా ఉద్యమ్ వ్యాపార్ చేసిందని, ఉద్యమ్ లెర్నింగ్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు కృష్ణన్ రంగనాథన్ తెలిపారు. ఉద్యమ్ ఇస్త్రీ ప్రాజెక్టులో భాగంగా వినియోగదారుల అవసరాల కోసం వీధుల్లో ఇస్త్రీ చేసే వారికి సబ్సిడీ ధరలకు బొగ్గు మరియు ఎల్పీజీ ఆధారిత ఇస్త్రీ పెట్టెలను అందిస్తోందన్నారు. ఈ ఇస్త్రీ ప్రాజెక్ట్ కు సహాయపడటం ద్వారా పురాతన ఇస్త్రీ పరిశ్రమను మార్చేందుకు నడుం బిగించింది. దీనివల్ల, ఇస్త్రీ విక్రేతలు ఇంధన ఖర్చులను దాదాపు సగానికి తగ్గించుకోగలుగుతారన్నారు.

## విజయవంతానికి వారపు సంతలో విస్తృత ప్రచారం



**పెదబయలు, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు లో ఈనెల 12వ తేదీన జరుగు స్వర్గీయ కామ్రేడ్ డాక్టర్ ఏలియా సస్మరణ సభను విజయవంతం చేయాలని పెద బయలుమండల కేంద్రంలో సోమవారం మైకుతో జోరు గా ప్రచారం నిర్వహించారు అలాగే మెయిన్ రోడ్ షాపులలో గోడపత్రికల అంటింపు కార్యక్రమం చేపట్టారు డిఎల్ఓ నాయకులు మాట్లాడుతూ ఓ పి జి ఆర్, డిఎల్ఓ, పార్టీల వ్యవస్థాపకుడు స్వర్గీయ కామ్రేడ్ డాక్టర్ చండా ఏలియా సస్మరణ సభ విజయవంతానికి ఆదివాసి ప్రజానికం తరలిరావాలని వారు పిలుపునిచ్చారు గ్రామాలలో మైకుతో ప్రచారంతోపాటు గోడ పత్రికలు అంటింపు కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తా

### : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఊర్మిళ

**చింతపల్లి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** అందరి సహకారంతో చింతపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కిల్లో ఊర్మిళ అన్నారు. సోమవారం ఆమె మాట్లా డుతూ వ్యవసాయ పరంగా అనుభవం ఉన్న తాను తన భర్త తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు ప్రోత్సాహంతో రాజకీయరంగంలో అడుగు పెట్టి గతంలో కొత్తపాలెం పంచాయతీ సర్పంచ్ గా సేవలు అందించడం జరిగిందన్నారు. ఆ అనుభవంతో నేడు కూటమి ప్రభుత్వం కల్పించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అవకాశాన్ని అందరి సహకారంతో సద్వినియోగం చేసుకుంటా నన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు ల ఆశీస్సులతో జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ల ప్రోత్సాహం స్థానిక నాయ కత్వం యొక్క సహకారంతో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను అన్ని విధాల అభివృద్ధి పరుస్తానన్నారు.



## డి ఎం అండ్ హెచ్ ఓ ఆకస్మిక పర్యటన

**చింతపల్లి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** చింతపల్లి మండలం లోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి విశ్వేశ్వర నాయుడు ఆకస్మికం గా సందర్శించారు. ఈ మేరకు మండ లం లోని లోతుగెడ్డ, తాజంగి, లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లోని, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం రిఫరల్ సర్వీసెస్ లతో పాటు అంబులెన్స్ నిర్వహణ గురించి సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి లక్ష్మణ్, ఫార్మసీ ఆఫీసర్ ఎస్ సంజీవరాజు, పి హెచ్ సి ల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టాటా మెమోరియల్ హాస్పిటల్ లో మల్టీస్పెషాలిటీ బ్లాక్

విశాఖపట్నం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: నవీ ముంబైలోని టాటా మెమోరియల్ హాస్పిటల్ ACTREC ప్రాంగణంలో 2.4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడనున్న Go11 అంతస్తుల NSE మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ బ్లాక్ మరియు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌కు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా (NSE) తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) కార్యక్రమంలో భాగంగా టాటా మెమోరియల్ సెంటర్ (TMC)తో భాగస్వామ్యం చేసుకొని, నవీ ముంబైలో మల్టీస్పెషాలిటీ బ్లాక్ మరియు 60 పడకల బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ (BMT) సెంటర్‌తో కూడిన అద్భుతమైన G o11 అంతస్తుల క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించింది. దేశంలోనే అతిపెద్దదిగా, అలాగే దక్షిణాసియా ప్రాంతంలో అతిపెద్ద సదుపాయంగా నిలిచే ఈ ఆధునిక హాస్పిటల్, సంవత్సరానికి సుమారు 1.3 లక్షల అవుట్‌పేషెంట్ రోగులకు చికిత్స అందించడంతో పాటు, 600కుపైగా ప్రాణాలను రక్షించే బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విధానాలను నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. 2.4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడానికి సుమారు ?380 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. లార్సెన్ & టూబ్రో (L&T) EPC మోడ్‌లో నిర్మాణ బాధ్యతలు చేపట్టగా, ఈ హాస్పిటల్ జూలై 2027 నాటికి కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. దేశంలో ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా ఒక కీలక ముందడుగుగా, నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా (NSE) తన CSR చొరవలో భాగంగా, (NSE) ఫౌండేషన్ ద్వారా అమలు చేయబడుతున్న ప్రాజెక్ట్ కింద, భారత ప్రభుత్వ అణుశక్తి విభాగం (DAE) ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్తి గ్రాంట్-ఇన్-ఎయిడ్ సంస్థ టాటా మెమోరియల్ సెంటర్ (TMC) స్థాపించిన అడ్వాన్స్‌డ్ సెంటర్ ఫర్ ట్రీట్‌మెంట్, రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్ క్యాన్సర్ (ACTREC) తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా నవీ ముంబైలోని (ACTREC) క్యాంపస్‌లో Go11 అంతస్తుల మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ బ్లాక్ మరియు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను అభివృద్ధి చేయనుంది. (NSE) బ్లాక్‌తో పాటు మరో మూడు భవనాలు క్యాన్సర్ చికిత్స కోసం ప్రణాళికలో ఉండగా, ఈ కొత్త సదుపాయం మొత్తం (ACTREC) క్యాంపస్‌కు అవుట్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్ (OPD) యూనిట్‌గా కూడా పనిచేయనుంది.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం

అచ్యుతాపురం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్చుతాపురం నందు 6-10 25 తేదీన నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయునీ ఎం. పద్మవతి అధ్వర్యంలో జిఎస్టిబి2.0 పై అవగాహన పాఠశాల స్థాయి వ్యాచరచన డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు



ఈ కార్యక్రమంకు మండల అభివృద్ధి అధికారి మరియు మండల విద్యాధికారులు పరిశీలించడం జరిగింది తదుపరి మధ్యాహ్నం అదే పాఠశాలలో జరిగిన మండల స్థాయి పోటీలకు మండలంలో ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల నుండి 35 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంను పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ సీహెచ్ తాతరావు పరిశీలించారు మండల స్థాయి విజేతలుగా కె. శ్వేత చరిష్మ,డ్రాయింగ్ పోటీలో విజేత నిలిచారుబి,ఆర్. చరిష్మ వ్యాసరచన పోటీలో విజేతగా నిలిచారు వీరు జిల్లా స్థాయిలో పాల్గొనటానికి అర్హత సాధించారు

# నీటి కష్టాలను తీర్చిన సర్పంచ్ సీతయ్య

అనంతగిరి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: అనంతగిరి మండలం, కొత్తూరు పంచాయతీ చిడివలస గ్రామంలో. గత మూడు రోజులుగా మోటర్ మరియు ప్యానల్ బోర్డ్ మరమ్మతులకు గురి కావడం తో, త్రాగు నీరు కోసం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ సీతయ్య గ్రామానికి వెళ్ళి,దగ్గరుండి మరమ్మతులు చేయించారు. మరమ్మతులు చేయించి,నీరు రావడంతో. ప్రజలంతా సర్పంచ్ సీతయ్యకు జేజేలు పలుకుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మువ్వల కృష్ణ,చందు మరియు రాజు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఈ నెల 9వ తేదీన జగన్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన

### : పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

పరవాడ, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: ఈనెల 9వ తేదీన నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శనకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలని మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం పెందుర్తి మండలం రాంపురం కార్యాలయంలో సబ్బవరం మండలం మరియు 88వ వార్డు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు మరియు ఉత్తరాంధ్ర జోన్ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన తెలపడం కోసం ఈ నెల 9న అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శనకు వస్తున్న వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి కి లంకెలపాలెం కూడలిలో ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గండి రవికుమార్,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోటన రాము,మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సురేష్ రాజ్,మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు,88వ వార్డు అధ్యక్షులు గండ్రెడ్డి మహాలక్ష్మి నాయుడు,నారపిన్ని అప్పలరాజు, కోన సంజీవ్,మొల్లి చిన్నారావు,భోసెట్టి వెంకటరావు,వంగలపూడి గణేష్,ఐడి బాబు, మళ్ళ సూక అప్పారావు, చట్టీ తాతారావు,దొడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.



# పగలు మౌనం పాటిస్తున్న లారీలు మిషన్లు రాత్రులు నిద్ర లెగిసి కంపెనీలకు అక్రమంగా మట్టి తరలిస్తున్న మాఫియా

- దుప్పుతూరు పంచాయతీలో పగలు మౌనం పాటిస్తున్న లారీలు మిషన్లు రాత్రులు నిద్ర లెగిసి కంపెనీలకు అక్రమంగా మట్టి తరలిస్తున్న మాఫియా
- దుప్పు టూరు పంచాయతీలో గల కుమార్ పురం వద్ద
- గత నాలుగు రోజులండి బ్రాండేసుకెళ్లే రోడ్డు పక్కనే మట్టి తరలిస్తున్న అంటే అన్నట్టుగా అధికారులు
- భయ ప్రాంతాలకు గురవుతున్న గ్రామస్తులు మా భూముల్లో మట్టి ఏ రాత్రి సమయంలో తీసుకెళ్లి పోతున్న రని భయంతో ప్రజలు

అచ్చుతాపురం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: మండలంలో అచ్చుతాపురం మండల పరిధిలో మండలానికి కోస్తా దూరంలో ఉన్న దుప్పుతూరు రెవెన్యూలో కుమార్ పురం వద్ద అక్రమంగా మట్టి తరలిస్తున్న అధికారులు ఎవరు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు ఇప్పటివరకు ఏ ప్రభుత్వంలో కూడా ఇంత దౌర్జన్యంగా మట్టి తోలకాలు లేదని వాపోతున్నారు.



గ్రామస్తులు మాట్లాడుతూ మా ఊరు నుండి అక్రమంగా మట్టితోలకాలు చేస్తున్నారని మా ఊరి నుండి పట్టుకెళ్ళి పెప్సీ కంపెనీ పక్కన ఉన్న నూతనంగా ఏర్పాటు చేస్తున్న చైనా కంపెనీకి తరలిస్తున్నారని ఒక్కొక్కలోడు సుమారుగా 20 వేలు రూపాయలకి అమ్ముతున్నట్లుగా గ్రామస్తులు స్థానిక విలేకరులకు సమాచారం ఇచ్చారు ఇప్పటివరకు గ్రామ విఆర్ఓ కు సమాచారం అందజేసిన పట్టించుకోలేదని అంటున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ప్రకృతిని కాపాడాలని పలువురు మేధావులు కోరుతున్నారు రెవెన్యూలో కుమార్ పురం వద్ద అక్రమంగా మట్టి తరలిస్తున్న అధికారులు ఎవరు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు ఇప్పటివరకు ఏ ప్రభుత్వంలో కూడా ఇంత దౌర్జన్యంగా మట్టి తోలకాలు లేదని వాపోతున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ మా ఊరు నుండి అక్రమంగా మట్టితోలకాలు చేస్తున్నారని మా ఊరి నుండి పట్టుకెళ్ళి పెప్సీ కంపెనీ పక్కన ఉన్న నూతనంగా ఏర్పాటు చేస్తున్న చైనా కంపెనీకి తరలిస్తున్నారని ఒక్కొక్కలోడు సుమారుగా 20 వేలు రూపాయలకి అమ్ముతున్నట్లుగా గ్రామస్తులు స్థానిక విలేకరులకు సమాచారం ఇచ్చారు ఇప్పటివరకు గ్రామ విఆర్ఓ కు సమాచారం అందజేసిన పట్టించుకోలేదని అంటున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ప్రకృతిని కాపాడాలని పలువురు మేధావులు కోరుతున్నారు.



# వివేకానంద నగర్ లో అదనపు అక్రమ నిర్మాణం

ఆరిలోవ, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 10 వ వార్డు వివేకానంద నగర్ లో మణికంఠ సత్యనారాయణ అనే బిల్డర్ ఎటువంటి ప్లాను లేకుండా అదనపు అంతస్తు వేసి 50 లక్షలు పైగా ఒక్కొక్క ప్లాటు అమ్ముతూ ప్లాట్ కొనుక్కునే వారిని మోసగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ బిల్డర్ సత్యనారాయణ నిర్మాణం చేపట్టే ప్లాట్ లకు ఎటువంటి ప్లాన్లు లేకుండా గతంలో టౌన్ ప్లానింగ్ ఏసీపి కి భారీ మొత్తంలో సొమ్ములు అందజేసినట్లు సమాచారం. అదనపు అంతస్తు లక్షల్లో అమ్మేస్తున్నాడు. ఇదివరకు ఇదే అదనపు అంతస్తుకు టౌన్ ప్లానింగ్ అధికారులు రంధ్రాలు పెట్టిన లెక్కచేయకుండా వాటిని దర్జాగా మూసివేసి , క్రింద గ్రౌండ్ ఫ్లోర్ కూడా పూర్తిగా ప్లాట్ కింద తయారు చేశారు. గత ఏసిపి తిరుపతిరావు ఉన్న సమయంలో లక్షల్లో ఆయనకు సొమ్ములు ముట్ట చెప్పానని నాకు ఎటువంటి భయం లేదని నా భవనాన్ని ఏ అధికారి ఏమి చేయలేరని గ్రామస్తులతో వాగ్దానానికి దిగినట్లు సమాచారం. ఇలా ప్రతి ఒక్కరు అదనపు అంతస్తులు నిర్మించుకుపోతే అక్కడ నివసిస్తున్న ప్రజలకు మంచినీటి సమస్య ఎక్కువగా ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు వాపోయారు. ఇటువంటివి జీవీఎంసీ కమిషనర్ దృష్టి సారించి పై అదనపు అంతస్తుని పూర్తిగా తొలగించి మణికంఠ సత్యనారాయణ పై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని కోరారు. ఇటువంటి అక్రమ ప్లాట్లు కొని ప్రజలు మోసపోవద్దని పలువురు సూచించారు



## క్షేత్రస్థాయిలో విస్తృతంగా పంట నమోదు కార్యక్రమం



**దేవరాపల్లి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ క్షేత్ర స్థాయిలో పంట నమోదు ప్రక్రియ ఏ విధముగా జరుగుతుందని సోమవారం పరిశీలించారు. స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకురాలు రామాంజలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుకు ఎన్ని సర్వే నెంబర్లు ఉన్న అన్ని సర్వే నెంబర్లని ఆన్లైన్ లో ఏ పంట వేశారు అన్నది చూసి పంట నమోదు చేయాలని సూచించారు. రైతుకు పంట నమోదు వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పంట నమోదుకు ఈనెల 25 తో ముగుస్తుందన్నారు. ఇప్పటి వరకు 5000 ఎకరాలు పంట నమోదు జరిగింది. గత సంవత్సరం ప్రకారం 11,800 మంది రైతులుకు పంట నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం 12, 700 రైతులు ఉంటారని, వారందరూ పంట నమోదు చేసుకోవాలని కోరారు.

## నేడు మండల వైసీపీ సమావేశం

**మునగపాక, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల వైసీపీ సమావేశం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక బొడ్డెడ క్యాంప్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు తెలిపారు, ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డెడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు పాల్గొంటారని అన్నారు, 9వ తేదీ గురువారం నర్సీపట్నం మాకవరపాలెం దగ్గర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనపై ఈ సమావేశానికి మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, అనుబంధం విభాగ నాయకులు హాజరు అవ్వాలని మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు తెలిపారు

## ఎస్ జి ఎఫ్ క్రీడలలో

## కైట్స్ విద్యా విహార స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**అచ్యుతాపురం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ఎస్ జి ఎఫ్ క్రీడలలో కైట్స్ విద్యా విహార్ స్కూల్ విద్యార్థుల **డి శరణ్య** (9వ తరగతి) – జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీ అక్టోబర్ 10 నుండి 14 వ వరకు రాంచీ లో జరగనుంది. **వి సందీప్** (9వ తరగతి) – రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీ అక్టోబర్ 24న విజయవాడ లో జరుగుతుంది. **కె. సాహితి** (అండర్–14 విభాగం) – విశాఖపట్నంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ( ఎస్ జి ఎఫ్) స్కేటింగ్ పోటీల్లో స్టేట్ మీట్ కు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో బ్రోన్జ్ మెడల్ కూడా గెలుచుకున్నారు. క్రీడలలో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులను కైట్స్ విద్యా విహార్ పాఠశాల కరెస్పాండెంట్ రెడ్డి గణేష్ అభినందించారు. ఈ సందర్భంగా టీచర్లు మరియు విద్యార్థులు కూడా వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## ఎస్సీ కాలనీ అనుకొని ఉన్న చెత్తను త్వరలోనే తరలిస్తాం

### డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి



**రావికమతం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ ఆనుకొని ఉన్న చెత్తను తక్షణం తరలించడం సాధ్యపడదని ఎండిఓ సీతారామస్వామి తెలిపారు. డిపిఓ సందీప్ ఆదేశాల మేరకు ఇక్కడ ఉన్న తాత్కాలిక డంపింగ్ యార్డ్ ను ఆయన సోమవారం పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీ మధ్యన ఉన్న ప్రభుత్వ స్థలంలో చెత్తను తప్పనిసరి పరిస్థితిలో గత్యంతరం లేక పోస్తున్నామని తెలిపారు.. దీనివలన దోమలు స్వైర విహార చేయకుండా దుర్వాసన రాకుండా తీసుకునే చర్యలలో భాగంగా ప్రతిరోజు బ్లీచింగ్ జల్లుతామని, ఫాగింగ్ కూడ చేస్తామని తెలిపారు. పంచాయతీకి శాశ్వత డంపింగ్ యార్డ్ స్థలం సమకూరేవరకు కష్టాలు తప్పవన్నారు.

## గౌరీ పరమేశ్వరుని ఆలయంలో మొక్కలు నాటే కార్యక్రమం

### ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం



**గాజువాక, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి గవరవీధిలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం( జగన్). అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు. గౌరీ సేవా సంఘం వారు ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసి ముఖ్య అతిదులుతో మొక్కలు నాటించడం జరిగింది. అనంతరం జగన్ మాట్లాడుతూ గౌరీ సేవా సంఘం ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరుపుతారని ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన కమిటీ కి ధన్యవాదములు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సూరిశెట్టి పెంటరావు, మల్ల రాము, కనకసత్యం, బొడ్డేటి దేవుడు,పి భాస్కరరావు, కే రాజు, వై కె తాతబాబు గౌరీ సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గుదలపై రైతులకు మేలు

### – మండల టిడిపి అధ్యక్షుడు విజయ్



**మునగపాక, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జీఎస్టీ పై సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు వ్యవసాయానికి సంబంధించిన రైతులకు ఉపయోగపడే పరికరాలు మీద 12% ఉన్న 5% కు తగ్గించడం జరిగినది కనుక రైతులందరూ ఉపయో గించు కో వలసినదిగా కోరుకుంటున్నామని మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ కోరారు ఈ సమావే సం లో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి నూక నర్సింగరావు,జిల్లా రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్ల వరహా నర్సింగరావు, యూనిట్ ఇంచార్జ్ పొలమరశెట్టి మహేష్ తోటాడ గ్రామ శాఖ అధ్యక్షులు దాడి గంగాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు ఉలింగల గోవిందా మళ్ల అప్పలరాజు ఆడారి అబ్బాయి నాయుడు దొడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు పరిష్కారం చూపని పిజిఆర్ఎస్ వేదిక

### – ప్రజాస్వామ్య పరిరక్షణ జిల్లా అధ్యక్షులు కె.వి. రమణ

**దేవరాపల్లి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ దరఖాస్తులకు సరైన పరిష్కారం చూపకుండానే ఆ దరఖాస్తులను ముగిస్తున్నారని దీని వల్ల ప్రజలకు ఉపయోగమేమిటని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులతో కృష్ణ నాయుడుపేట బ్రిడ్జిని పరిశీలించిన అనంతరం రమణ విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలు దృశ్య గత సోమవారం పి.జి.ఆర్.ఎస్.లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో గంగవంశం సంతోష్ పేరున కృష్ణా రాయుడుపేట కాలువ పై ఉన్న బ్రిడ్జి డామేజ్ అయ్యి, ఆర్టీసీ బస్సులు అక్కడే ఆగిపోతున్నాయన్నారు. దేవరాపల్లి నుండి వైజాగ్ వయా కొత్తవలస మీదుగా వెళ్లే ప్రయాణికులు, రోజువారి పనులపై విశాఖపట్టణం వెళ్లేవారు అవస్థలు పడుతున్నారన్నారు. బస్సులు కాలువ వద్ద ఆగిపోవడం వలన అక్కడి నుండి ఆనందపురం వయా కొత్తవలస మీదుగా వైజాగ్ వెళ్లేవారు ఆనందపురం నుండి బ్రిడ్జి వరకు ఆటో ఖర్చులు ఒక్కొక్కరికి 60 రూపాయలు అవుతున్నాయని ఈ ఖర్చులు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పెను భారంగా ఉన్నాయన్నారు. దీని వలన విద్యార్థులు, రోజువారి ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఈ బ్రిడ్జి మీదుగా ఆర్టీసీ బస్సులు రాకపోకలు ఆగి సుమారు మూడు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు.ఈ విషయాన్ని పి. జి .ఆర్



.ఎస్ ఫిర్యాదు చేయగా,దీనికి సమాధానంగా కోటపాడు ఆర్ అండ్ బి ఏ. ఈ ఇది గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించినదని దీనికి టెండర్ కూడా పిలిచారని చెప్పారన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోతే ఎవరు టెండర్లు వేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వమే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి, ప్రజలు ఇబ్బందిని తొలగించాలని, లేనిచో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాలువ వద్ద దీక్షలు చేస్తామని కె.వి.రమణ హెచ్చరించారు. వరదవరెడ్డి లలితా నాయుడు ,కోరుపోలు శ్రీను, గంగవంశం సంతోషం, చక్కాకుల రమణ, ప్రయాణికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### – విగ్రహాలు కాల్చివేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నా వారిని వదిలి పెట్టొద్దని డిమాండ్



**దేవరాపల్లి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేవరాపల్లి అంబేద్కర్ యూత్ సంఘం, మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కాటపల్లి అప్పారావు స్థానిక విలేకరులతో సోమవారం మాట్లాడారు. జీడీ నెల్లూరు నియోజకవర్గం, వెదరుకుప్పం మండలం, దేవళం పేటలో గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాంను కాల్చడం అమానుషమైన చర్యగా పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే అంబేద్కర్ విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. దీనికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మళ్ళీ ఇటువంటి దుస్స సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జీఎస్టి 2.0 పై బ్యూటీపార్లర్ లో ప్రచారం



**రావికమతం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 లో మహిళలకు ఉపయోగపడే బ్యూటీ పార్లర్ లో ఉపయోగించే వస్తువులపై కూడా జీఎస్టీ తగ్గించారని ఎండిఓ మహేష్ తెలిపారు. సోమవారం స్థానిక కావ్య శ్రీ, తన్వి బ్యూటీ పార్లర్ యజమానులకు జిఎస్టి 2.0 పై అవగాహన కల్పించారు. మహిళలు ఉపయోగించే సబ్బు మొదలు సౌందర్యానికి ఉపయోగపడే అన్ని రకాల వస్తువులపై జిఎస్టి తగ్గించారని తెలిపారు. వినియోగదారులకు ఈ విషయమై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్, డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తోటాడలో ఎయిడ్స్ పై అవగాహన



**మునగపాక, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో" "మీకు తెలుసా" అనే కార్యక్రమాన్ని తేది 12ఆగష్టు 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరుకు నిర్వహించడం జరుగుచున్నది దానిలో భాగంగా బుధవారం6-10-2025 తేదీన లింక్ వర్కర్ యం సరస్వతి తోటాడ గ్రామం లో విధ్యార్ధులతో ర్యాలీ మరియు మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్, టి బి, సుఖ వ్యాధులు,2017 యాక్ట్ మరియు 1097 హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కార్యక్రమం,ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాలు కే రామలక్ష్మి గారు మాట్లాడుతూ మాదక ద్రావ్యాల వాడకం వలన కలిగే నష్టాలు గురించి వివరించారు .హెచ్ ఐ వి వ్యాప్తి నివారణ చర్యలు గురించి ఉపాధ్యాయులు విద్యార్థుల నినాదాలు చేసారు. పాఠశాల సిబ్బంది ఎం గిరికుమారి,కే అరుణాకుమారి,ఆర్ దేవకీ లింక్ వర్కర్ యం సరస్వతి , పాల్గొనడం జరిగింది.

# గైపూరి రాజుకి 10 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసిన ఎం వి ఆర్



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ఎం.వి.ఆర్ అభిమాని గైపూరి రాజు చేతికి గాయం అయ్యి హాస్పిటల్లో ఉంటే రాజును పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ఎం వి ఆర్. దుర్గమ్మ మాల విరమణలో భాగంగా గైపూరి ఎడమచేతికి గాయం కావడం తో తన వ్యక్తిగత అభిమాని, అనకాపల్లి జిల్లా వైసీపీ బూత్ వింగ్ అధ్యక్షులు గైపూరి రాజు చేతికి తగిలిన గాయాం తాలుక వార్త విన్న వెంటనే, ఎం వి ఆర్ మనస్సు ఎంతో చలించి, రాజును పరామర్శించేందుకు సోమవారం పట్టణంలోని సత్యదేవ్ హాస్పిటల్ కు హుటాహుటాన వెళ్లి రాజు యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎం వి ఆర్ తన అభిమాని రాజు తో మాట్లాడుతూ మీకు గాని మీ కుటుంబానికి గాని ఎటువంటి అవసరంవచ్చినను తక్షణమే తనను సంప్రదించవలసిందిగా సూచించారు. అనంతరం, రాజు యొక్క ఆరోగ్య పరిస్థితిలను హాస్పిటల్ లోని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు గైపూరి రాజు ఎం వి ఆర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

# సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్ పై మండల గ్రామలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:**సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్ పై విస్తృతంగా మండల, గ్రామలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం అనకాపల్లి పట్టాణం స్థానిక ఎస్ ఆర్ శంకరణ్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ, పరిశ్రమల శాఖ మరియు పౌర సరఫరాల శాఖ ల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ తగ్గింపు అనే నినాదంతో సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్ ను కలెక్టర్ విజయ క్రిష్ణన్, స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ,మరియు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి తో స్టాల్స్ ప్రదర్శనను సందర్శించారు. ఈ ప్రదర్శన లో ఏటి కొప్పాక బొమ్మలు, పాయకరావుపేట పట్టు చీరలు, బంగారయ్యపేట మదుపర్కాలు, ఎమ్మిగనూరు దుపట్లు మరియు టవల్స్, జిల్లా మహిళా సమాఖ్య గ్రూప్స్ వారి యొక్క ఉత్పత్తులను ప్రదర్శించి ప్రజలకు జీఎస్టీ తగ్గింపులు పై అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రసాద్, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి యం యశ్వంత్, జి ఎస్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

# చిన్నపాటి ఘర్షణతో వ్యక్తిపై కత్తితో దాడి



**అనందపురం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శొంఠ్యాం పంచాయతీ యాతపేటకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తుల మధ్య గొడవ కత్తితో దాడి చేసే అంతవరకు తీసుకువచ్చింది ఈ నెల 4వ తారీకు జరిగిన దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమంలో చిన్నపాటి వివాదం జరిగింది దీనిని మనసులో ఉంచుకొని ఆదివారం సాయంత్రం చుక్క జగదీష్( 23) చుక్క అప్పలరాజు(26) చుక్క కార్తీక్( 27) వీరి మధ్య ఘరానా చోటుచేసుకుని కత్తులతో గొడవ పడుతున్నారు వీరిని అదుపు చేయడానికి వచ్చిన చుక్క అప్పలనాయుడు( 64)పై కత్తితో దాడి చేయగా మెడపై భుజంపై బలంగా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు చేశారు ఈ సంఘటనపై ఆనందపురం సిఐ వాసినాయుడు ఆధ్వర్యంలో జి.సంతోష్ ఎస్సై కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# అంబుజా గంగవరం సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ అనుమతులు రద్దు చేయాలి

### - 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి, నిర్వాసిత నాయకులు వెంకట రమణా రెడ్డి



**పెదగంట్యాడ, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ఇప్పటికే కాలుష్య కోరల్లో చిక్కుకొని పెద గంట్యాడ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పెడుతుంటే అలాంటి చోట అత్యంత కాలుష్య కారక పరిశ్రమ అయిన సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయడం తగదు అంటూ 75 వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి, నిర్వాసిత నాయకులు పులి వెంకటరమణారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. పెద గంట్యాడ మండలములోని గ్రామాలకు 130 మీటర్ల దూరములో యూనిట్ ఏర్పాటుకు సిద్దమవడం దారుణం అని 75వ వార్డు ప్రజా ప్రతినిధిగా దీనిని నేను తీవ్రముగా వ్యతిరేకిస్తున్నానన్నారు. నా వార్డు ప్రజలతో పాటు గాజువాక, విశాఖ వెస్ట్ నియోజకవర్గాల్లోని చాలా వార్డులకు చెందిన ప్రజలు ఇబ్బంది పడతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కావున దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సోమవారం స్పందన కార్యక్రమములో విశాఖ కలెక్టర్ కి 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి, నిర్వాసిత నాయకులు వెంకట రమణా రెడ్డి వినతి పత్రం అందచేశారు.

# రాజపుత్ర సమాజ్ సర్వే సభ్య సమావేశం



**అచ్చుతాపురం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** రాజపుత్ర సమాజ్ అనకాపల్లి సర్వసభ్య సమావేశం 5/ఆదివారం సాయంత్రం అచ్యుతాపురం ఎస్ఎస్ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో రాజపుత్ర సమాజ్ అనకాపల్లి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడిగా దంతులూరు దిలీప్ కుమార్ కార్యదర్శిగా రాంబిల్లి కిషోర్ రాజు కోశాధికారిగా మంతెన లీలావతి ఉపాధ్యక్షులుగా చేకూరి శ్రీనివాసరాజు పెన్నమరాజు వాసు బి ఎస్ ఆర్ ఏ వర్మ పి నరసింహరాజు గార్లను మరియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఎన్నుకున్న తర్వాత దిలీప్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఏర్పడినందున అనకాపల్లి జిల్లాలో ఉన్నటువంటి క్షత్రియులు అందరూ అనకాపల్లి రాజపుత్ర సమాజ్ అభ్యున్నతికి క్షత్రీయుల సంక్షేమము కోసం పాటుపడాలని అందుకు అందరూ కలిసి పనిచేద్దామని చెప్పడం జరిగింది. ఈ సమావేశానికి అనకాపల్లి జిల్లాలో ఉన్నటువంటి వివిధ ప్రాంతాల నుండి క్షత్రియ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై మహాజనసభను విజయవంతం చేయడం జరిగింది.

# స్వచ్ఛ ఆంధ్రలో మండలానికి రెండు అవార్డులు



**రావికమతం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమంలో భాగంగా మండలానికి రెండు అవార్డులు దక్కాయి.. మండలంలో మేడివాడ మోడల్ అంగన్వాడి కేంద్రం, కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నారని రాష్ట్రస్థాయి కమిటీ గుర్తించింది. ఈ కార్యక్రమం పై ఈటెల మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన పిమ్మట స్వర్ణాంధ్ర నిబంధనలకు , లక్ష్యాలకు ఈ రెండు కార్యాలయాలు చేరువు లో ఉన్నాయని గుర్తించి అవార్డులకు సిఫార్సు చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ విజయ కృష్ణ చేతుల మీదుగా రెండు ప్రభుత్వ కార్యాలయాల ప్రతిదులు అందుకున్నారు. దీనిలో ఎంపీడీవో మహేష్, డిప్యూటీ ఎండిఓ స్వామి కూడా పాల్గొన్నారు.

## అనువుకాని ప్రాంతములో ఏర్పాటుకు ప్రయత్నిస్తున్న అంబుజా గంగవరం సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ప్రజాభిప్రాయ సేకరణ ఆపాలి

**– 75 వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి వెంకట రమణా రెడ్డి**



**పెదగంట్యాడ, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** నివాస ప్రాంతాలకు అతి చేరువలో, మంచినీటి వనరులు లేని చోట ఏర్పాటుకు ప్రయత్నిస్తున్న అంబుజా గంగవరం సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు కు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం అసలు అవసరమే లేదని , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనువుకాని చోట నిర్మిస్తున్న ఈ ఫ్యాక్టరీ ఏర్పాటును అంగీకరించకూడదు అని 75 వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ వారు మీకు సమర్పించిన ఫ్యాక్టరీ ముసాయిదా మరియు ఈ ఎల్ ఏ రిపోర్టులను పరిశీలించి తక్షణమే ఫ్యాక్టరీ పెట్టుకున్న అప్లికేషన్ ను తిరస్కరించాలని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు వినతి పత్రం అందచేశారు. ఏ విధముగా చూసిన అక్కడ సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు కరెక్ట్ కాదు అని ప్రభుత్వం కూడా దీనిపై పునరాలోచన చేసి ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని, లేకపోతే అక్కడి ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని లక్ష్మీబాయి హెచ్చరించారు.

## తగరపువలస లో మొట్ట మొదటి అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణం...

**ఘనంగా అరుణాచలేశ్వర హరిహర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం**



**భీమునిపట్నం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** చిట్టివలస లో స్వర్గీయ గురుస్వామి ఆకెళ్ళ నరసింహస్వామి కుమారులు ఫణిరామ్, రవి కుమార్, గణేష్ శర్మలు నిర్మించిన అరుణాచలేశ్వర హరహరా ఆయప్పస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన సోమవారం ఎంతో వైభవంగా జరిగింది. యోగేశ్వర శర్మ, రవికుమార్ శర్మల ఆధ్వర్యంలో ప్రతిష్ట ఉత్సవం గత మూడు రోజులు ఘనంగా నిర్వహించారు. తగరపువలస ప్రాంతములో మొట్ట మొదటి ఆయప్ప ఆలయంగా ఈ ఆలయంను నిర్మించారు. ఆకెళ్ళ నరసింహాశర్మ భీమిలి ప్రాంతంలో గురుస్వామి గా మంచి పేరుప్రతిష్టలు పొందారు. ఆయన మృతి చెందడంతో ఆయన ఎప్పటికైనా తగరపువలసలో ఆయప్ప ఆలయం నిర్మించాలని ఆశయాన్ని ఆయన కుమారులు నెరవేర్చారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన స్థానికులు అయ్యప్ప భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థకు నాలుగు అర్జీలు

**భీమునిపట్నం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం జోన్-1 జివిఎంసి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంనకు నాలుగు అర్జీలు వచ్చినట్లు భీమిలి జోనల్ కమీషనర్ అయ్యప్ప నాయుడు తెలిపారు. వీటిలో ఇంజనీరింగ్ విభాగానికి -04 వచ్చాయని వాటిని తదుపరి విచారణకు సంబంధిత శాఖ అధికారులకు పంపడం జరిగిందనీ



## కొవ్వాడ ల్యాండ్ పూలింగ్ లో రైతులందరికీ న్యాయం చేస్తాం

**- పద్మనాభం మండల తహశీల్దార్ కాకర ఆనందరావు**



**పద్మనాభం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కొవ్వాడ పంచాయతీలో సోమవారం స్థానికంగా ఉన్న రామాలయం వద్ద పద్మనాభం మండల తహశీల్దార్ కాకర ఆనందరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కొవ్వాడ పంచాయతీలో జరిగిన రీ సర్వేలో 237 సర్వే నెంబర్ లో చాలా అవకతవకలు జరిగాయని స్థానిక ప్రజలు తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో సెంటి భూమి కూడా లేని వాళ్ళు మా భూములను ఆక్రమించి, బినామీల పేరు మీద భూములు రాయించుకొని, ప్రభుత్వం నుండి లబ్ధి పొందాలని చూస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై గ్రామంలో ఉన్న ప్రజలు తమకు న్యాయం చేయాలని తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ గతంలో కొవ్వాడ పంచాయతీలో ల్యాండ్ పూలింగ్ కోసం గ్రామసభ నిర్వహించడం జరిగిందని, ఎవరైతే రైతులకు నష్టం జరిగిందని చెబుతున్నారో వాళ్ల కోసం మరలా రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు. అభ్యంతరాలు ఉన్న రైతులు ఎవరైతే ఉన్నారో అందరూ కూడా మరొకసారి స్థానిక వీఆర్వో కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యంతరాలు ఉన్న రైతుల సమక్షంలోనే వారి భూములను రీ సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ల్యాండ్ పూలింగ్ లో దళారులను, మధ్యవర్తులు నమ్మవద్దని, బినామీలుకి ఎటువంటి అవకాశం ఇవ్వటం జరగదని రైతులకు తహశీల్దార్ తెలిపారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రి సర్వే డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, స్థానిక వీఆర్వో, సర్వేయర్, వీఆర్ఏ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెటర్ బోర జగదీష్ కుటుంబాన్ని పరామర్శించిన సిరమ్మ సోల్జర్స్...



**భీమునిపట్నం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** భీమిలీకి చెందిన జ్యూట్ మిల్ నాయకుడు బోర రామారావు కుమారుడు బోర జగదీష్ ప్రమాదవసాత్తు మృతి చెందిన విషయం తెలిసి చిన్న శ్రీను కుమార్తె సిరమ్మ, సిరమ్మ సోల్జర్స్ జీవీఎంసీ 2వ వార్డు రాజలింగం పేట లో ఉన్న వాళ్ళ ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించి భరోసా ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ చిన్న శ్రీను పుట్టినరోజు సందర్భంగా సిరమ్మ సోల్జర్స్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో కప్ గెలిచిన బోర జగదీష్ అనే యువకుడు ఎక్సిడెంట్ లో మరణించిన సంగతి తెలిసిచాలా బాధాకరంగా ఉందని,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఎటువంటి ఇబ్బంది ఉన్నా తాము ముందుంటామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒకటవ వ వార్డు అధ్యక్షుడు చిల్లా.భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జీరు. వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి, నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు డబ్బీరు. ప్రశాంతి, చిప్పాడ. వెంకటేష్,తేడ్లపు. అప్పలరాజు, మునకల. ఆదినారాయణ,చిల్లా. సూరిబాబు, కొండపు. సూరిబాబు, సిరమ్మ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయి పర్యటన చేసి నిర్ణిత సమయంలో అర్జీలను పరిష్కరించాలి

**– పి జిఆర్.ఎస్.కు 188 అర్జీలు**

**: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 06, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్ణిత సమయంలో అర్జీలను పరిష్కరించాల జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు లు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, పి జి ఆర్ ఎస్ లొ ఇచ్చిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు 1100 కాల్ చేసి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 188 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎటిబి, ఏపిఐఐసి ప్రత్యేక ఉప కలెక్టర్లు రమామని, అనిత, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, గృహనిర్మాణ, డ్వామా, మెప్మా పధక సంచాలకులు, శచిదేవి, శ్రీనివాస్, పూర్ణిమ దేవి, కె సరోజినీ,, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 10 వ వార్డు లో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ



**ఆరిలోవ, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10 వ వార్డు ఎస్. ఐ. జి నగర్ రామాలయం సమీపంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు, 69 బూత్ కన్వీనర్ బీజపు పైడి రాజు, 68 పడాల శేఖర్ ఈ కార్యక్రమంలో ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకటలక్ష్మి బోండా శ్రీనివాసు గోవిందు గణపతి హరిబాబు ముద్దాడ కృష్ణ రాహుపు బిటి నాయుడు రవికుమార్ సంతోష్ జాషువా మహిళా కార్యకర్తలు జయశ్రీ దేవి మడకం కుమారి రామయ్యమ్మ సత్యవతి శారద పద్మ వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి విస్తృత స్థాయి సమావేశం



**పద్మనాభం, అక్టోబర్ 06, మేజర్‌న్యూస్:** పద్మనాభంలో సోమవారం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోరాడ రమణ మాట్లాడుతూ అందరూ కూడా పార్టీని పటిష్టం చేయడం కష్టపడి పని చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన వారందరికీ కూడా గుర్తింపు వచ్చేలా చూస్తామని తెలిపారు. ముఖ్యంగా మండలంలో నిర్మిస్తున్న నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోసం అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామాలలో ఉన్న జనసేన,బిజెపి పార్టీలతో కలిసి పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పార్టీకి కష్ట కాలంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకి, నాయకులకి గుర్తింపు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు, రాష్ట్ర కాపు డైరెక్టర్ కురిమిన లీలావతి, ఏఎంసీ డైరెక్టర్ ఓళ్ల నందిని, పిఎసిఎస్ చైర్మన్ లు జుత్తాడ గణేష్, బర్నాల శ్రీనివాస్,మండల తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల వెంకట సత్యనారాయణ, పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జి కె రామరాజు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు సుంకర పైడినాయుడు, కంటుబోతు ఎర్రి నాయుడు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్పాన్సర్ కేటగిరీ లో ఎంటెక్ రెగ్యులర్ కోర్సులకు అడ్మిషన్స్

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏయూ ఇంజనీరింగ్ ఎంటెక్ చదివేందుకు స్పాన్సర్ కోటగిరి రెగ్యులర్ కోర్సులకు అడ్మిషన్స్ కల్పించనున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య డి.ఎ. నాయుడు తెలిపారు. ఈనెల అడ్మిషన్ కార్యాలయం వెబ్ సైట్ నుంచి స్పాన్సర్ షిప్ దరఖస్తులను అభ్యర్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని ఆచార్య నాయుడు సూచించారు. అభ్యర్థులు పూరించిన దరఖాస్తులను ఈనెల 15 వ తేదీ లోగా అడ్మిషన్స్ కారా ్యలయంకు అందజేయాలన్నారు. దరఖాస్తుతోపాటు ప్రాసింగ్ ఫీజు రెండువేల రూపాయలు చెల్లించాలన్నారు. కెమికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్, జియో ఇంజనీరింగ్, మెరైన్ ఇంజనీరింగ్, మెటలర్జీ కోర్సు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ తదితర సీట్లు ఉన్నాయన్నారు.

## పీఎంపాలెం లో అనుమానస్పద మృత దేహం



**మధురవాడ, అక్టోబర్ 06, మేజర్‌న్యూస్:** పీఎంపాలెం రామాలయం వద్ద సోమవారం తెల్లవారుజామున కాలువలో అనుమానస్పద మృతదేహం స్థానికులు గుర్తించారు. అనుమానస్పద మృతదేహన్ని మువ్వల శివ ప్రసాద్ వయసు 54 గా పీఎంపాలెం పోలీసులు గుర్తించారు. మువ్వల శివ భార్య మువ్వల పద్మజ తెలిపిన వివరాలు పీఎంపాలెం పోలీసులు వెల్లడించారు. వివరాలలోకి వెళ్తే మువ్వల శివ ప్రసాద్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుండే వాడని ఆదివారం ఉదయం10.00 గంటలకు మువ్వల పద్మజ భర్త మువ్వల శివ తన స్వగ్రామం బాలగూడబ, పార్వతీపురంకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లినట్లు తెలిపారన్నారు. సోమవారం ఉదయం 06.30 గంటలకు, రామాలయం సమీపంలోని కల్వర్టు కింద ఒక వ్యక్తి చనిపోయినట్లు ఆమెకు సమాచారం అందిందని ఆమె సంఘటనా స్థలానికి చేరుకుని మరణించిన వ్యక్తిని తన భర్తగా గుర్తించిందని అన్నారు. తన భర్త మరణంపై తనకు అనుమానం ఉందని ఆమె పీఎంపాలెం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత

**- కలెక్టరేట్ లో 248, జీవీఎంసీ లో 81 ఫిర్యాదులు**

**- అర్జీలు వచ్చిన 24 గంటల్లో విచారణ,పరిష్కరించాలి**



**విశాఖ సిటీ, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు విచారణ, చర్యలు తీసుకోవాలని క్రింది స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరింధ్ర ప్రసాద్ అదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రజల నుండి 248 వినతులు వచ్చినట్లు తెలిపారు. అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం చూపుతున్నామన్నారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి పునరావృతం కాని విధంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పిర్యాదుదారుడుకి సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు తిసుకోవాలని ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

**పిజీఆర్ఎస్ ఫిర్యాదులపై అధికారులతో కలెక్టర్ సమీక్షా**

పి జి ఆర్ ఎస్ లో వచ్చిన పిటిషన్ లు రీ – ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుని దరఖాస్తుకు ఎండార్స్మెంట్ సక్రమంగా ఇవ్వాలని, ఎండార్స్మెంట్ సక్రమంగా ఇవ్వక పోవడం వల్లె దరఖాస్తులు రీ – ఓపెన్ అవుతున్నాయన్నారు. టౌన్ ప్లానింగ్ లో ఎక్కువగా రీ – ఓపెన్ అవుతున్నాయని, ఇకపై జోనల్ కార్యాలయాలకు వచ్చి పరిశీలన చేస్తానని కలెక్టర్ తెలిపారు. అర్జీలను పరిష్కారం చేయడంలో అలసత్వం ఉండకూడదని, కొంతమంది అధికారులు ఆన్లైన్ లో వచ్చిన అర్జీలను చూడడం లేదన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.

**జీవీఎంసీ లో 81 వినతులు**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 81 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన అదనపు కమిషనరు ఎస్.ఎస్.వర్మ తో కలసి జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జివిఎంసి అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 81 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 09, 3వ జోన్ కు 14, 4వ జోన్ కు 10, 5వ జోన్ కు 13, 6వ జోనుకు 12, 7వ జోనుకు 01, 8వ జోన్ కు 09, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్.. అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 06, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 46, ఇంజినీరింగు విభాగమునకు 12, మొక్కల విభాగమునకు 02, యుసిడి విభాగమునకు 06 కలిపి మొత్తంగా 81 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

# పంచాయతీల అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి

**- ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా అందరూ నిర్మాణాలు పూర్తి చేయాలి**

**- పద్మనాభ మండల ఎంపీడీవో కె రూపేష్**

**పద్మనాభం, అక్టోబర్ 6, మేజర్‌న్యూస్:** పద్మనాభ మండలం కృష్ణాపురం పంచాయతీలో ఎంపీడీవో కె రూపేష్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ సహకరించాలని కోరారు. గ్రామంలో ఉన్న పొలాలకు వెళ్లాలంటే రైతులందరూ కూడా వెళ్లే మార్గాన పైడితల్లి అమ్మవారి గుడి దగ్గర నుండి మూడు తోవల వరకు స్థానికంగా ఉన్న గృహాల నుండి వస్తున్న మురుకు నీరు రోడ్డుపైకి వస్తుందని, ఆ మురుకు నీరుని దాటుకుంటూ రోజుకు సుమారు 500 మంది రైతులు పొలాలకు వెళుతున్నారని, ఆ మురుకు నీరు గుండా వెళ్లడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని గ్రామసభకు హాజరైన రైతులు, స్థానికంగా ఉన్న ప్రజలు ఎంపీడీవో దృష్టికి తీసుకొని వెళ్లారు. స్థానికంగా ఉన్న గృహాల నుండి మురుగునీరు వెళ్లేందుకు అనుకూలంగా కాలువలు నిర్మించాలని ఎంపీడీవోను స్థానికంగా ఉన్న ప్రజలు కోరారు. తక్షణమే స్పందించిన ఎంపీడీవో రైతులు ఇబ్బంది పడుతున్నామని చెప్పిన ఆ మార్గాన్ని పరిశీలించారు. ఎంపీడీవో రైతులతో మాట్లాడుతూ మురుకు నీరు వెళ్లేందుకు కాలువ నిర్మించాలంటే, చాలా దూరం నిర్మించాల్సి వస్తుందని కావున రైతులు, ప్రజలందరూ సహకరిస్తే చాలా పెద్ద ఇంకుడు గొయ్యిని నిర్మిస్తామని తెలిపారు. కాలువ నిర్మాణానికి స్థానికంగా ఉన్న ప్రజలు కొంతమంది ఆమోదం తెలుపుతున్నారని, మరి కొంతమంది ఆమోదించటం లేదని కావున ప్రజలందరూ అర్థం చేసుకొని ఇంకుడు గొయ్యి నిర్మాణానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా సూపర్ జిఎస్టి–సూపర్ సేవింగ్ గురించి ప్రజలందరిలో కూడా అవగాహన కల్పించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో ప్రభుత్వ కాలనీలో పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ కూడా నిర్మాణాలు చేపట్టాలని, లేని పక్షంలో ఆ పట్టాలు రద్దుచేసి మరొక లబ్ధిదారునికి ఇవ్వటం జరుగుతుందని ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయిలు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామం మొదలు నుంచి చివరి వరకు సిసి రోడ్డు మొత్తం త్రవ్వేసి మరలా అలానే వదిలేసారని ప్రజలు ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎంపీడీవో స్పందిస్తూ నిధులు సరిపోకపోవడం వలన, పనులు మధ్యంతరంగా ఆగి ఉన్నాయని, ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్లి, త్వరత గతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.





**గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ వివరణ:**

ఇంటింటికి కుళాయిలు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం వారు జలజీవన్ మిషన్ పథకం ద్వారా కృష్ణాపురం పంచాయతీకి 6 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని గ్రామీణ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ హరీష్ తెలిపారు. ఇలా కేటాయించిన 6 లక్షల రూపాయలు నిధులు కేవలం సిసి రోడ్డును త్రవ్వడం కోసం, కుళాయిలు వేయటం కోసం మాత్రమే సరిపోయాయని తెలిపారు. పగలగొట్టిన సిసి రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించమని పై స్థాయి అధికారులకు కోరడం జరిగిందని అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.